


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 71 పేజీలు: 8+16 వెల: 8.00








హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం ప్రయాగ్‌రాజ్‌లోని బడే హనుమాన్ ఆలయంలో అభిషేకం చేస్తున్న దృశ్యం

# నిర్ణయానికి గడువు 3 నెలలు

>> కుండా నెలల తరబడి తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఏప్రిల్ 8న స్పష్టంచేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పులో కీలకమైన అంశాలను పొందుపరిచింది. 415 పేజీలున్న తీర్పు ప్రతిని శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఆ తీర్పులో జస్టిస్ జేపీ పార్దివాలా, జస్టిస్ ఆర్‌జె మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం కీలక సూచనలు చేసింది. పరిశీలన కోసం గవర్నర్లు పంపిన బిల్లులపై 3 నెలల్లోపే రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఒక వేళ మూడు నెలల వ్యవధి దాటి ఏదైనా ఆలస్యం జరిగితే అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రాలకు తెలపాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. రాష్ట్రాలు సైతం గవర్నర్లు, రాష్ట్రపతికి సహకరించాలని, బిల్లులపై వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సూచించింది. రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆమోదించకుండా నిలిపి ఉంచితే వారి చర్యలపై న్యాయసమీక్షకు అవకాశం ఉందని ధర్మాసనం తెలిపింది. బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్లు తీసుకోవాల్సిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని ధర్మాసనం స్పష్టంచేసింది. మంత్రి మండలి సిఫార్సు లేకుండా బిల్లును గవర్నర్ ఆమోదించకుండా నిలిపేస్తే ఆ బిల్లును 3 నెలల్లోగా శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులకు ఆమోదం తెలపడానికి గవర్నర్లకు నిర్దిష్ట కాలపరిమితి లేదని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే స్పష్టమైన కాలపరిమితి లేదని రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడానికి కూడా వీలు లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పు ప్రతిని అన్ని రాష్ట్రాల హైకోర్టులకు, ప్రధాన కార్యదర్శులకు పంపించాలని సుప్రీం కోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. సుప్రీం ఇచ్చిన ఈ తీర్పుపై నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న 10 చట్టాలను నోటిఫై చేసి గెజిట్ నొటిఫికేషన్ జారీ చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను తమిళనాడు ప్రభుత్వం గవర్నర్ ఆర్‌ఎన్ రవికి పంపించింది. అయితే వాటిపై ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని ప్రభుత్వం ఆరోపణలు గుప్పించింది. అనంతరం ఇదే విషయంపై 2023లో సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలుచేసింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని సుప్రీంకు తమిళనాడు నివేదించింది. తిరిగి వచ్చిన బిల్లులను రెండోసారి ఆమోదించినా ఆయన తీరు మారలేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం ఇటీవల సంచనలన తీర్పు ఇచ్చింది.

# పెండింగ్ 10 బిల్లులు చట్టాలుగా..

>> కోర్టు తీర్పు మేరకు తమిళనాడు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈనెల 11న ఆ రాష్ట్ర గెజిట్‌లో పది చట్టాలను అధికారికంగా నోటిఫై చేసింది. ఈ చట్టాలను గతంలో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. అయితే గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదం తెలుపకపోవడంతో ప్రత్యేక సమావేశంలో వాటిని తిరిగి ఆమోదించారు. ఆ తర్వాత రాష్ట్రపతికి పంపారు. కాగా, భారత రాజ్యాంగం ప్రకారం సాధారణంగా ఒక బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తర్వాత గవర్నర్‌కు పంపుతారు. గవర్నర్ ఆమోదిస్తే ఆ బిల్లు చట్టంగా మారుతుంది. అలాగే గవర్నర్ తన సమ్మతిని నిలిపివేయవచ్చు. పునఃపరిశీలన కోసం బిల్లును ప్రభుత్వానికి తిరిగి పంపవచ్చు. లేదా రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయవచ్చు. అయితే తిరిగి వచ్చిన బిల్లును మార్పులతో లేదా మార్పులు లేకుండా మళ్లీ శాసనసభ ఆమోదించినట్లయితే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాలి. దానిని మళ్లీ రిజర్వ్ చేయలేరు. హైకోర్టు లేదా కేంద్రం పరిధిలోని అంశాలను ప్రభావితం చేసే బిల్లు మాత్రం తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లాలి.

మరోవైపు తమిళనాడు ప్రభుత్వం పంపిన పలు బిల్లులను గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదించలేదు. అలాగే అసెంబ్లీ తిరిగి ఆమోదించిన ఈ బిల్లులను తప్పుగా రాష్ట్రపతికి పంపడం న్యాయపరమైన సవాలుకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అసెంబ్లీ తిరిగి ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతికి పంపిన గవర్నర్ చర్య రాజ్యాంగ విరుద్ధం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను ఉల్లంఘించినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తిరిగి ఆమోదించిన బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన 2023 నవంబర్ 18నుంచి ఆ బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కాగా, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమిళనాడు విశ్వవిద్యాలయాల చట్టాలు రెండవ సవరణ, 2022, తమిళనాడు ఫిషరీస్ యూనివర్శిటీ సవరణచట్టం 2020, గతంలో తమిళనాడు డాక్టర్ జే జయలలిత ఫిషరీస్ యూనివర్సిటీగా ఉన్న పేరు మార్పు, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించే అధికారాన్ని గవర్నర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయింపు వంటి చట్టాలను గవర్నర్, రాష్ట్రపతి అనుమతి లేకుండానే ప్రభుత్వ గెజిట్‌లో నోటిఫై చేశారు. ఈ సందర్భంగా డీఎంకే అంటే చరిత్రను సృష్టించడం అని సీఎం ఎంకే స్టాలిన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

>> జరుపు కోవడం దేశ వ్యాప్తంగా ఆ నవాయితీగా వస్తోంది. గడచిన దశాబ్దంన్నర కాలంగా ఈ వేడుకలు మరింత అట్టహాసంగా సాగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా అనేకచోట్ల శ్రీరాముడు, సీతా దేవి, లక్ష్మణ, భరత, శతృఘ్న సమేత హనుమంతుడి విగ్రహాలకు పూజలు చేయడం, వీరి చిత్ర పటాలతో భారీగా కిలోమీటర్ల దూరం వరకు ఊరేగింపులు నిర్వహించడం చేస్తుంటారు. హైదరాబాద్ వరకు వస్తే గౌలిగూడ వద్ద గల రాం మందిర్ నుంచి సికింద్రాబాద్ తాడ్‌బండ్ వద్ద వున్న హనుమాన్ దేవాలయం వరకు వేల సంఖ్య లో భక్తులతో ర్యాలీ నిర్వహించడం చాలా ఏళ్లుకు జరుగుతోంది. గౌలి గూడ రాం మందిర్‌తో పాటు పాతబస్తీలోని పురాతన కర్మన్‌ఘాట్ దేవాలయం నుంచి వేరు వే రుగా ర్యాలీలు బయలుదేరాయి. ఈ ర్యాలీలు కోఠి వద్ద కలిసి, ఆ తరువాత ఒకే ర్యాలీగా మారి కాచిగూడ ఎక్స్ రోడ్, నారాయణ గూడ, వెఎంసిఐ చౌరస్తా, చిక్కడప ల్లి ఎక్స్‌రోడ్, అశోక్‌నగర్, గాంధీనగర్, వైస్‌రాయ్ హోటల్ వెనుక భాగాన గల రహదారి. బన్సీలాల్‌పేట్, కవాడిగూడ, బైబుల్ హౌస్, రాంగోపాల్ పేట్ పాత పోలీసు స్టేషన్, ప్యారడైజ్, బోయిన్‌పల్లి ఎక్స్ రోడ్ మీదుగా తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఊరేగింపుగా సాగాయి. ఇదే సమయంలో ఆయా ప్రాంతాల నుంచి వ చ్చిన చిన్నపాటి ర్యాలీలు కూడా ప్రధాన ఊరేగిం పులో కలిశాయి. రాత్రి ఎనిమిది గంటల సమయంలో తాడ్‌బండ్‌లో గల హను మాన్ దేవాలయం వద్దకు ప్రధాన ఊరే గింపు రావడంతో వేడుకలు ముగిశాయి. కాగా హనుమాన్ జయంతి సందర్భంగా ఎక్కడా శాంతి భద్రతల సమస్యలకు తావులేకుండా వుండేందుకు ఎనిమిది వేల మంది పోలీసులను రంగంలో దించారు. బందోబస్తు ఏర్పాట్లను కొత్వాల్ ఆనంద్, శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ సహా ఇతర అధికారులు స్వయంగా పర్యవేక్షించారు. ఈ మార్గాలలో సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. ఈ ఉత్సవాల కోసం పోలీసు అధికారులు వారం రోజులుగా క్షేత్రస్థాయిలో పరిస్థితులను ముందుగానే అంచనావేసి, దానికి అనుగుణంగా ఏర్పాట్లుచేశారు. ఇదేసమయంలో ఉగ్రవాదులు, అసాంఘీక శక్తుల కుట్రలు సాగకుండా వుండేందుకు పేలుడు పదార్థాలను గుర్తిం చేందుకు సుశిక్షితమైన జాగిలాలను రంగంలో దించారు. ఈ జాగిలాలు మూడు రోజులుగా ఊరేగింపులు సాగే మార్గాలలో నిత్యం తనిఖీలు చేయడం గమనార్హం. జంట నగరాలతో పాటు శివార్లలోనూ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దీంతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోనూ ఈ వేడుకలు సాఫీగా సాగాయి. మొత్తం మీద హనుమాన్ జయ ంతి ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# అత్యధిక ద్రవ్యోల్బణం నుంచి అత్యల్ప స్థాయికి..

## ప్రజల ప్రభుత్వం ప్రగతి ఇది: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్. ఏప్రిల్12:** తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలలోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం 'ప్రజల ప్రభుత్వ' విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్‌లో పేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. అవేంటంటే...

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది.

కేవలం రూ.500 ఎల్‌పిజి సిలిండర్: గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది.

రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ కవరేజ్: ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం.

రేషన్‌కార్డుదారులకు చక్కటి బియ్యం పంపిణీ: ఇప్పటికే ఉన్న రేషనన సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు.

సిఎం రేవంత్‌రెడ్డి ఈ ట్వీట్ చివరలో 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం...!! అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## వారం - వర్జ్యం

**తేది : 13-04-2025, ఆదివారం**
**శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,**
**చైత్రమాసం, ఉత్తరాయణం,**
**వసంత ఋతువు, శుక్లపక్షం,**
పౌర్ణమి తె.5.52, పాడ్యమి పూర్తి
చిత్త రా.9.10
వర్జ్యం రా.3.29 - తె.5.17
దు.సా.4.39-5.29
శుభసమయం : ఉ.6.40-7.10
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వస్తు సేకరణ.

**వృషభం:** రియల్ ఎస్టేట్ రంగంలో ప్రోత్సాహం లభిస్తుంది. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆత్మీయులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**కర్కాటకం:** విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త అవసరం. ఋణ బాధలు ఎదురై చికాకులు పెడతాయి.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. జీవితాశయం నెరవేరుతుంది వాహనయోగం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వస్తులాభం.

**తుల :** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలకు హాజరు అవుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతాం

**వృశ్చికం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. క్రయ విక్రయాలలో నిదానం అవసరం.

**ధనుస్సు:** నూతన విషయాలపై దృష్టి సారిస్తారు. కుటుంబంలో శుకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మకరం:** తండ్రి నుండి ఆస్తిలాభం పొందుతారు. దైవదర్శనాలు, ఇంటా బయటా అనుకూలం.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**మీనం :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆధ్యాత్మిక చింతన. వృత్తివ్యాపారాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం హైదరాబాద్‌లో భూభారతిపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొంగులేటి

# మూడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా భూ భారతి

>> సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్‌ఏ కార్యదర్శి మకరంద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ధరణిలో ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్ ఉండేది. మొత్తం 33 మాడ్యూళ్లు (ఆప్షన్స్) ఉండేవి. ఏ మాడ్యూల్ ఏ సమస్యకు ఎంచుకోవాలో రైతులకు అర్థమయ్యేది కాదు. ఇప్పుడు దాన్ని సులభతరం చేసి ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌లో కేవలం ఆరు మాడ్యూళ్ళకు కుదిస్తుంది. గతంలో మాన్యువల్‌గా పహాణీలో 32 కాలమ్‌లు ఉండేవి. వాటిని ధరణిలో ఒకే కాలమ్‌కు గత ప్రభుత్వం కుదించింది. ఇప్పుడు దాన్ని 11 కాలమ్‌లు చేస్తున్నారు. ధరణిలో భూ యజమానికి తన భూమి రికార్డుల వివరాలన్నీ కనిపించేవి కాదు. కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా అప్పటి ప్రభుత్వ లాకర్లలో బంధించింది. ఇప్పుడు భూభారతి ఎవరైనా ఎక్కడి నుంచైనా తమ భూమి వివరాలు చూసుకునేలా డిస్‌ప్లే చేస్తుంది. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఎవరైనా భూ భారతి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు. ఆ భూముల్ని పరిరక్షించేందుకు ఈ చట్టం ప్రాధాన్యమిస్తుంది. భూభారతిలో దరఖాస్తు చేసుకున్న భూ యజమానులకు దరఖాస్తు పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా వారి మొబైల్ నెంబర్‌కు అప్ డేట్ సమాచారం చేరవేస్తుంది.

అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు.

అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ 400 ఎకరాలను ప్రభుత్వం కాపాడింది

>> వెళ్లాయన్నారు. సచివాలయం నిర్మించినప్పుడు 207 పెద్ద చెట్లు తొలగించారు. ఒక్క చెట్టును తిరిగి వేరే దగ్గర నాటే ప్రయత్నం చేయలేదన్నారు. కాళేశ్వరం కోసం 8వేల ఎకరాల అడవులను తొలగించడం వాస్తవం కాదా అన్నారు. మరి అప్పుడు పర్యావరణ పరిరక్షణ గుర్తు రాలేదా అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 2016 నుంచి 2019 వరకు 12.12 లక్షల చెట్లు తొలగించినట్లు సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, మా ఆలోచనలు అడుగులు ప్రజల కోసమే అన్నారు. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మీ అనుభవంతో రాష్ట్రాభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వండి. మేం మనస్ఫూర్తిగా స్వీకరిస్తాం కానీ దురుద్దేశం తో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా దుష్ప్రచారం చేయొద్దని బిఆర్‌ఎస్, బిజెపి నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు అంతేకాకుండా సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెసియు భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాదుకు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు.

కాగా సిఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలుగా రేవంత్‌రెడ్డి సిఎంగా ఉంటారన్నారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని కితాబిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులేనని అన్నారు. రాష్ట్ర వ్యావహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షనిర్వహించారంటూ వచ్చిన వార్తలను శ్రీధర్‌బాబు ఖండించారు. ఆమె ఎలాంటి సమీక్ష నిర్వహించలేదని అన్నారు. మమ్మల్ని కలవడానికే మీనాక్షి నటరాజన్ సచివాలయానికి వచ్చారు. అక్కడికి ఎవరైనా రావోచ్చునని బిఆర్‌ఎస్, బిజెపి నాయకులు సైతం వస్తారన్నారు.

# బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల అనుమతి మంజూరు!

>> వరంగల్ సీపీ ఆదేశాల మేరకు కాజీపేట రూరల్ ఏసీపీ ఉత్తర్వులు జారీ చేశారు. బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఒడితల సతీశ్ కుమార్‌లు పోలీసుల నుంచి అనుమతి పత్రాలను అందుకున్నారు. ఇటీవల రజతోత్సవ సభ అనుమతుల కోసం బీఆర్‌ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. శనివారం పోలీసులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో, హైకోర్టులో వేసిన కేసును బీఆర్‌ఎస్ పార్టీ ఉపసంహరించుకోనుంది.

# ఐఎస్ఐ ఆదేశాలతోనే ముంబయి దాడులు

>> గజ ఉగ్రవాదులతో సంబంధాలు వున్నాయని, వారితో తాను గతంలో తరచూ భేటీ అయ్యే వాడినని రాణా చెప్పాడని తెలి సింది. ముంబాయి మారణకాండ సమయంలో భారత్‌లో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది సాజిబ్ మీర్ తమకు చాలా సహకరించాడని రాణా వెల్లడించాడని సమాచారం. ముంబాయిలోని చాబాద్ హౌజ్‌పై దాడికి ఇతను కుట్ర పన్నడం గమనార్హం. లష్కర్ ఏ తోయిబా కాకుండా హర్కత్ ఉల్ జిహాద్, అల్ ఇస్లామి (హుజి) సహా మరో నాలుగు అగ్ర ఉగ్రవాద సంస్థలతో తాను సంబంధాలు కలిగి వున్నానని రాణా ఎన్ఐఎ విచారణలో చెప్పినట్లు సమాచారం. ముంబాయి మారణకాండలో పాల్గొన్న ప ది మంది ఉగ్రవాదుల్లో తొమ్మిది మంది చనిపోగా వారికి పాక్‌లో అత్యున్నత పౌర పురస్కారం నిషాన్ ఏ హైదర్ ఇవ్వాలని తాను పాక్‌ను కోరినమాట నిజమేనని అ తను ఎన్ఐఎ విచారణలో చెప్పినట్లు తెలిసింది. ఈ దారుణం తరువాత తాను భారత్‌పై విద్వేషం చిమ్మిన మాట నిజమేనని అతను అంగీకరించాడని తెలిసింది. కాగా రాణాను మరో 16 రోజుల పాటు ఎన్ఐఎ అధికారులు విచారించనున్నారు. దీని తరువాత అతన్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించి, రోజు వారి విచారణ చేయనున్నారు. కసబ్ తరహాలో రాణాకు కూడా ఉరిశిక్ష పడే వీలుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

# ఉగ్ర'ముప్పు!

>> తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం.

2008 నవంబర్ 26న 10 మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని మారణహోమం సృష్టించారు. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో గన్స్‌తో, బాంబులతో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు ఈ మారణహోమం కొనసాగింది. ఈ ఉగ్రదాడుల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రవాదులతో పోరాడుతూ అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరులయ్యారు. కాగా రాణా పాకిస్థాన్ మూలాలున్న కెనడా జాతీయుడు. డేవిడ్ హెడ్లీతోపాటు 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారిగా ఉన్నాడు. ఉగ్రవాదులతో పోరాడుతూ జమ్మూలోని అఖ్నూర్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వద్ద, భారత్‌లోకి చొరబడే ప్రయత్నం చేసిన ఉగ్రవాదులను భద్రత దళాలు సమర్థవంతంగా అడ్డుకున్నాయి. అయితే ఉగ్రవాదులను నిరోధించే క్రమంలో ఇండియన్ ఆర్మీకి చెందిన జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ) సుబేదార్ కుల్దీప్ సింగ్ అమరుడైనట్లు అధికారులు తెలిపారు. "దేశంలోకి చొరబడాలనే ఉగ్రవాదుల ప్రయత్నాన్ని సుబేదార్ కుల్దీప్ సింగ్, అతని బృందం భగ్నం చేసింది. ఈ ప్రయత్నంలో కుల్దీప్ సింగ్ అమరులయ్యారు. ఈ దుఃఖ సమయంలో మేము వారి కుటుంబానికి సంఘీభావం తెలియజేస్తున్నాం." అని జమ్మూకు చెందిన వైట్ నైట్ కార్ప్స్, 15వకార్ప్స్ ట్వీట్ చేసింది.

# మూడు రోజులు వర్షాలు

>> ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. అలాగే రాగల మూడు రోజుల్లో మధ్యాహ్నం సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని కూడా వివరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం శనివారం బలహీనపడిందని తెలిపింది. ఈ ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని అంచనావేసింది. గత 3 రోజులుగా రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు పడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన వానలు రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. పొలాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరిచేల కంకులు రాలిపోగా, కోసిన పంట వర్షానికి తడిసి పనికిరాకుండా పోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలులతో మామిడి కాయలు రాలిపోయి సరైన గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు వాపోయారు.

# రామయ్య కన్నుమూత

>> ఇంటి పేరునే వనజీవిగా మార్చుకుని ఎంతోమంది ప్రకృతి ప్రేమికులకు ప్రేరణగా నిలిచిన రామయ్యకు 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ వనమిత్ర అవార్డుతో గౌవరవించింది. 'యూనివర్సల్ గ్లోబల్ పీస్' అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి 'వనసేవా' అవార్డును సైతం సొంతం చేసుకున్నారు పద్మశ్రీ వనజీవి రామయ్య.

**పద్మశ్రీ రామయ్య కుటుంబ నేపథ్యం...**

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వనజీవి రామయ్య జూలై 1వ తేదీ 1937లో లాలయ్య పుల్లమ్మ దంపతులకు జన్మించారు. అసలు పేరు దరిపల్లి రామయ్య కాగా మొక్కలు నాటడమే జీవిత ఆశయంగా మలుచుకుని కోట్ల మొక్కలు నాటడంతో ఆయన ఇంటిపేరు 'వనజీవి'గా



శనివారం రామయ్య భౌతిక కాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

మారిపోయింది. పుట్టి పెరిగింది ముత్తగూడెం గ్రామం కాగా తన భూములు రెడ్డిపల్లిలో ఉండగా అక్కడే స్థిరపడ్డారు. రామయ్య ముత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదువుకున్నారు. రామయ్యకు 15 ఏళ్లకే కొణిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జానమ్మతో వివాహం జరిపించారు పెద్దలు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు ఒక్క కుమార్తె. కొద్దికాలం క్రితం రెండో కుమారుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఒకవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే 45 ఏళ్లుగా మొక్కల పెంపకాన్నే తన జీవిత ఆశయంగా పెట్టుకుని తన జీవితాన్ని ప్రకృతికి అంకితం చేశాడు రామయ్య.

**ఖాళీ స్థలం కనిపిస్తే మొక్క నాటాల్సిందే...**

అడవులు, రోడ్ల పక్కన ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ స్థలాలు, దేవాలయాలు. ఇలా ఒకటేమిటి ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా అక్కడ మొక్కలు నాటడం రామయ్యకు పరిపాటిగా మారింది. వృత్తిరీత్యా కుండలు చేస్తూ.. పాలు అమ్ముతూ మొక్కల పెంపకాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని అవిశ్రాంతంగా కృషి చేశాడు. రామయ్య ఏదైనా శుభకార్యానికి వెళ్లినా మొక్కలనే బహుమతిగా ఇచ్చి పెంచాలని సూచించేవాడు. ఎక్కడ ప్రభుత్వ కార్యక్రమాలు జరిగినా "వృక్షోరక్షతి రక్షి తః" అని రాసివున్న ప్లకార్డులను మెడకు తగిలించుకుని వెళ్లి ప్రచారం చేసేవాడు వనజీవి రామయ్య.

**మనుమరాళ్లకు సైతం మొక్కల పేర్లే..**

పద్మశ్రీ రామయ్యకు మొక్కలపై ఉన్న మక్కువతో మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా చెట్ల పేర్లే పెట్టుకున్నాడు. నలుగురు మనుమరాళ్లు ఉండగా వారికి చందనపుష్ప, హరిత లావణ్య, కబంధపుష్ప, వనశ్రీ అనే పేర్లు పెట్టుకున్నాడు.

**రామయ్య జీవితం పాఠ్యాంశాల్లో సైతం...**

వనజీవి దరిపల్లి రామయ్య చేసిన సామాజిక సేవను గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. అక్కడి తెలుగు విద్యార్థుల కోసం రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా రూపొందించినట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో రామయ్య జీవితం వనజీవిగా ఆయన కృషిని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టారు.

**ప్రధాని మోదీ,సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు సంతాపం...**

పర్యావరణ పేమికులువనజీవి రామయ్య మృతి తీవ్ర పట్ల ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వృక్ష,రక్షతి...రక్షతః అన్ననినాదం వనజీవి సొంతం చేసుకున్నారని మోదీ పేర్కొన్నారు. తన దేహాన్ని కూడా పర్యావరణ పరిరక్షణ కు వినియోగించిన సామాజిక కార్యకర్తని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి లు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజ్ రవిచంద్ర నివాళులర్పించారు. రామయ్య భౌతికాయన్ని సందర్శించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహిళ ఆర్థికంగా ఎదగాలి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha Digital
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 71 పేజీలు: 8+16 వెల: 8.00

చంద్రుడిపై వ్యర్థాల తొలగింపునకు ఐడియా ఇవ్వండి: నాసా
బెంగాల్ అల్లర్లలో ముగ్గురు మృతి
5


శనివారం హైదరాబాద్‌లో ఘనంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర

### హైదరాబాద్‌లో ఘనంగా హనుమాన్
# శోభాయాత్ర
### పోలీసు పహారాలో ప్రశాంతంగా హనుమాన్ జయంతి

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా శనివారం జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలు భారీ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా ముగిశాయి. జంట నగరాలలో ప్రతీ ఏడాది శోభాయమానంగా, వేలాది మంది భక్తులతో ఈ ఉత్సవాలు అట్టహాసంగా జరగడం ఆనవాయితీగా వుండగా ఈ ఏడాది కూడా ఇలాగే కోలా హలంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎక్కడా అపశ్రుతి చోటుచేసుకోకుండా వుండేందుకు క్షేత్రస్థాయిలో ఎనిమిది వేల మంది పోలీసులను బందోబస్తులో నియమించ గా ఆకాశమార్గం ద్వారా కూడా పరిస్థితులను పర్యవేక్షించారు. హనుమాన్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ప్రతీయేటా చైత్ర మాసం పౌర్ణమి నాడు హనుమాన్ జయంతి వేడుకలు >>2

### గవర్నర్లు పంపిన బిల్లులపై నిర్ణయానికి గడువు
# 3 నెలలు



### రాష్ట్రపతికి సుప్రీం ధర్మాసనం డెడ్‌లైన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** రాష్ట్రపతి పరిశీలన కోసం గవర్నర్లు పంపే బిల్లులను ఉద్దేశించి సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. గవర్నర్లు పంపిన బిల్లులపై రాష్ట్రపతి 3నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. బిల్లుల గడువును నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఈ తరహా తీర్పునివ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10బిల్లులను ఆరాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఆమోదించ >>2

### గవర్నర్ వద్ద పెండింగ్
# 10 బిల్లులు చట్టాలుగా..



### నోటిఫై చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన స్టాలిన్ సర్కార్

**దేశ చరిత్రలో తమిళనాడు ప్రభుత్వం సంచలన కార్యాచరణ**

**చెన్నై,ఏప్రిల్, 12:** తమిళనాడు ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకున్నది. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేసింది. ఒక రాష్ట్రం ఇలా చేయడం దేశ చరిత్రలో ఇదేతొలిసారి కావడం విశేషం. సుప్రీం >>2

# మూడు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా భూ భారతి



### ప్రతి మండలంలో అవగాహన సదస్సులు
### నిరుపేదలు.. అర్హులకే ఇళ్లు కేటాయించాలి
### ఇందిరమ్మ కమిటీలతోనే లబ్ధిదారుల ఎంపిక
### ముఖ్యమంత్రి రేవంత్ సమీక్షల్లో కీలక నిర్ణయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్. ఏప్రిల్12:** భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని ఈనెల 14న (సోమవారం) ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని >>2

# పద్మశ్రీ 'వనజీవి' రామయ్య కన్నుమూత

**గుండెపోటుతో మృతి**



**ప్రధాని మోడీ, సిఎంలు రేవంత్, చంద్రబాబు, మాజీ సిఎంలు జగన్, కెసిఆర్‌ల సంతాపం**


**కోటికి పైగా మొక్కలు నాటి, దేశానికే ఆదర్శం**

**పద్మశ్రీ పురస్కారం అందుకున్న రామయ్య**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షకులు. మొక్కలు నాటటానికి మించి మరో ప్రత్యామ్నాయం ఈజగతిలో లేదని చాటి చెప్పిన ప్రకృతి ప్రేమికుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి అనంత రామయ్య(85) అస్తమించారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుఝామున గుండె పోటుతో కన్నుమూశారు.తన కుటుంబ సభ్యులు హుటాహుటిన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లగా,అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు.కోటికి పైగా మొక్కలు నాటి,జీవకోటికి ప్రాణ వాయువుగా నిలిచి తన >>2

### బిఆర్‌ఎస్ రజతోత్సవ సభకు పోలీసుల
# అనుమతి మంజూరు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్12:** బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ఎట్టకేలకు పోలీసుల అనుమతి లభించింది. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రజతోత్సవ సభకు శనివారం నాడు వరంగల్ జిల్లా పోలీసులు అనుమతినిచ్చారు. >>2



### మూడు రోజులు
# వర్షాలు
### ఈదురుగాలులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్. ఏప్రిల్12:** రాష్ట్రంలో రాగల మూడు రోజులు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో >>2



# ఉగ్ర'ముప్పు!
### నిఘావర్గాల హెచ్చరికలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** భారత్‌లో ఉగ్రదాడులు జరగవచ్చని నిఘా సంస్థలు హెచ్చరికలు చేశాయి. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులకు దిగవచ్చని హెచ్చరించాయి. ఇప్పటికే రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో ఉగ్రవాదులు దాడులు చేసే అవకాశం ఉందని వెల్లడించాయి. నదీమార్గాల ద్వారా తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. 26/11 ముంబయి దాడుల్లో కీలక కుట్రదారు అయిన తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు >>2

### ఆ 400 ఎకరాలను ప్రభుత్వం
# కాపాడింది


గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి శ్రీధర్‌బాబు

### కంచె గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది
### ఆర్‌బిఐ, సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్‌లు సేకరించాం
### ఐదేళ్ల పాటు రేవంత్‌రెడ్డి సిఎంగా ఉంటారు: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:** ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. శనివారం మంత్రి శ్రీధర్‌బాబు గాంధీభవన్లో మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.5200కోట్ల భూమిని రూ.30,000 కోట్ల భూమిగా చూపించారంటూ కెటిఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. పదేళ్లపాటు మంత్రిగా పని చేసిన వ్యక్తి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఆర్‌బిఐ, సెబీ తదితర సంబంధిత అధీకృత సంస్థల నిబంధనలకు అనుగుణంగానే బాండ్స్ ద్వారా రూ.10వేల కోట్లు సేకరించామన్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ నుంచి మేం లోన్ తీసుకోలేదు. అది కేవలం మర్చంట్ బ్యాంక్‌గా మాత్రమే వ్యవహరించిందన్నారు. రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ ఆరోపణలు చేస్తున్న మంత్రి కెటిఆర్ ఎందుకు ఆధారాలు చూపించడం లేదన్నారు. 37 సంస్థలు టిజిఐఐసి బాండ్లు కొనుగోలు చేశాయి. బాండ్‌లు అన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయన్నారు. ఒక ట్రాన్స్పరెంట్ కంపెనీ మధ్యవర్తిత్వం చేసింని, ఆ సంస్థకి సెబీ పర్మిషన్స్ ఉన్నాయన్నారు. బాండ్స్ ద్వారా సేకరించిన మొత్తం నుంచే రూ.2100కోట్లు రుణమాఫీ కోసం కేటాయించాం. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ చేయడం తప్పా అంటూ ప్రశ్నించారు. రైతులకు మంచి చేస్తే కూడా ఓర్వలేరా అన్నారు. మేం 9.3శాతానికి తీసుకుంటే, మీరు 10.9 శాతం ఇంట్రస్ట్‌కి అప్పులు తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారన్నారు. బిఆర్‌ఎస్ హయాంలో ఇష్టారీతిగా ప్రభుత్వ భూములను పప్పు బెల్లాళ్ళ నచ్చిన వారికి అప్పనంగా కట్టబెట్టారు. 150 నుంచి 200 ఎకరాలు విక్రయించారని అన్నారు. బిఆర్‌ఎస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేశారు. అప్పుడు గుర్తుకు రాలేదా పర్యావరణ పరిరక్షణ అన్నారు. జంట జలాశయాలకు నష్టం చేసేలా జీవో 111ను ఎత్తేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఒక శాఖ నుంచి మరో శాఖకు భూ బదలాయింపుకు ప్రభుత్వం కేవలం ఒక జిఓ మాత్రమే విడుదల చేస్తుంది. పట్టా పాస్ పుస్తకం ఇవ్వదు. మంత్రిగా పనిచేసిన కెటిఆర్ కు ఈ విషయం కూడా తెలియదా అన్నారు. 800 ఎకరాల్లో నాలెడ్జ్ పార్కు, ఫైనాన్షియల్ పార్కు ఏర్పాటు చేయడం ద్వారా రూ. లక్ష కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు. లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ప్రజల కోసం పని చేసే మా ప్రభుత్వంపై బిఆర్‌ఎస్‌కు అంత ఈర్ష్య ఎందుకో అర్థం కావడం లేదు. వారి ప్రతి ఆలోచనలో విషం కనిపిస్తుందని, రాష్ట్రం అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నారన్నారు. హరితహారం పేరిట రూ.10,000 కోట్లు ఖర్చు పెట్టారు. మరి రాష్ట్రంలో పచ్చదనం ఎందుకు పెరగలేదు. అసలు ఎన్ని చెట్లు బతికి ఉన్నాయో లెక్క లేదు. అంటే ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి >>2

### ఐఎస్ఐ ఆదేశాలతోనే
# ముంబయి దాడులు
### ఎన్ఐఎ విచారణలో కుండబద్దలు కొట్టిన రాణా



**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపిన 2008 ముంబాయి మారణకాండ పాక్ గూఢాచార సంస్థ ఐఎస్ఐ ఆదేశాలమేరకే జరిగిందని ఈ దారుణానికి సూత్రధారిగా వున్న పాక్...కెనెడియన్ తహవూర్ రాణా ఎన్ఐఎ విచారణలో వెల్లడించాడు. అప్పటి దారుణం ఐఎస్ఐ ఆదేశాల మేరకు జరగగా తాను సూత్రధారిగా వున్నానని, లష్కర్ ఏ తోయిబా తన ఉగ్రవాదులను రంగంలో దించి దాడులకు ఉసిగొల్పిందని రాణా చెప్పాడు. మూడు రోజుల క్రితం రాణాను అమెరికాలోని లాస్ ఎంజిల్స్ నుంచి ఎన్ఐఎ అధికారులు ప్రత్యేక విమానంలో భారత్‌కు తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు విచారించేందుకు రాణాను ఎన్ఐఎ అధికారులు 18 రోజులు కస్టడీలోకి తీసుకోవడం విదితమే. రాణా కస్టడీ శుక్రవారం మొదలు కాగా శనివారం రెండవ రోజు. రెండు రోజుల కస్టడీ విచారణలో రాణా మొదట మౌనంగా వున్నా, ఆ తరువాత ఎన్ఐఎ అధికారుల వరుస ప్రశ్నలకు సూటిగా సమాధానాలు చెప్పినట్లు తెలిసింది. తనకు పాక్ ఆర్మీ అంటే ప్రేమ వుందని, తాను పాక్ మిలటరీలో వైద్యుడిగా పనిచేసి, ఐఎస్ఐతో సన్నిహిత సంబంధాలు కలిగి వున్నానని, దీని తరువాత ఐఎస్ఐ అండదండలతో భారత్‌లో దాడులకు పాల్పడే లష్కర్ ఏ తోయిబా సహా పలు ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి వున్నానని రాణా చెప్పాడని సమాచారం. తన సొంత ఊరు పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో చిచావత్ని అనే గ్రామమని, తన తల్లిదండ్రులకు ముగ్గురు సంతానం కాగా అందరు కొడుకులేనని, తాను మూడవ కొడుకునని రాణా చెప్పాడని తెలిసింది. తన సోదరుల్లో పెద్దవాడు పాక్ మిలటరీలో వైద్యుడుగా వుండగా రెండవ వాడు జర్నలిస్టుగా వున్నాడని, పాక్‌లోని క్యాడెట్ కాలేజిలో చదువుకునే రోజుల్లో హెడ్లీతో పరిచయం ఏర్పడి ఉగ్రవాదిగా మారేందుకు దోహదం చేసిందని అతను వెల్లడించాదని సమాచారం. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో లష్కర్ ఏ తోయిబా నిర్వహించే ఉగ్రవాద శిబిరాలను తాను మిలటరీ దుస్తుల్లో వెళ్లి సందర్శించేవాడినని, తన ఆదేశాలతో అనేక మంది యువకులు ఉగ్రవాదులుగా మారారని అతను చెప్పాడని సమాచారం. తనకు పాక్‌లోని అనేక మంది >>2

**ముగ్గురు మావోయిస్టులు మృతి**

**మృతుల్లో మట్వాడ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతి**



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో మట్వాడ ఎల్‌వోఎస్ కమాండర్ ఏరియా కమిటీ మెంబర్ పూనెం అనిల్ మృతిచెందారు. మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.
ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 12 బోర్ రైఫిల్ యొక్క ముక్కలు, సింగిల్ షాట్ రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బీజాపూర్ జిల్లా ఎస్పీ డా.జితేందర్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ...
ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు బీజాపూర్ డీఆర్‌జీ, దంతెవాడ ఎస్టీఎఫ్, కోబ్రా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టినట్లు ఆయన తెలిపారు.
ఈ ఎన్‌కౌంటర్‌లో అంబేలి పేలుడు సూత్రదారి పూనెం అనిల్ మృతిచెందాడని తెలిపారు. ఇతనిపై రూ.5లక్షల రివార్డు ఉందన్నారు. 2025 సంవత్సరంలో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటి వరకు జిల్లాలో 86 మంది హార్డ్‌కోర్ మావోయిస్టులు మృతిచెందారని, వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో 173 మందిని అరెస్టు చేశామని, మరో 179 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటన ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. పగలంతా ఎండ మండిపోతుంటే సాయంత్రం అయ్యేసరికి వాన దంచి కొడుతోంది. అటుఏపీలోనూ ఇటు తెలంగాణలోనూ ఇదే పరిస్థితి. ఎండ-వానతోపాటు ఈదురు గాలులు బీభత్సం సృష్టిస్తున్నాయి. వానకు తోడు గాలిదుమారానికి చేతికొచ్చిన పంట నేలపాలవుతోంది. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోనూ రబీ (యాసంగి) పంటలు ముఖ్యంగా ముందుగా వేసిన వరి చేలు కోతకు వస్తుండగా, మామిడి తోటలు కాపు మీద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానలతో సాగైన పంటల్లో ముఖ్యంగా వరిచేలు,కోసిన వడ్లు, కోతలు మీద న్న ధాన్యం నీటి పాలవుతోంది. కోతకువచ్చిన మామిడి రాలిపోతుండగా,ఈదురు గాలులకు చెట్లు కూలిపోతున్నాయి.బంగాళాఖాతంలో అల్పపీడనం బలహీనపడుతోంది. వచ్చే మూడు రోజుల్లో రెండు రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు ఉంటాయంటోంది వాతావరణ విభాగం. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ,చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశమున్నట్లు వాతావరణ విభాగంఅధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం మరో రెండు రోజులపాటు మోస్తరు వానలు ఉంటాయంటున్నారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ, ఏపీవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి.మరోవైపు రాష్ట్రంలో వాతావరణంలో భిన్నమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎండ, వాన,వలిలుక్కట్టుగా కలగలిసిన వాతావరణం కనిపిస్తున్నది. రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో గాలిలో తేమ శాతంపెరిగి అక్కడక్కడ క్యుమిలో నిబంస్‌మేఘాలు ఏర్పడుతున్నాయి. మేఘాలు చల్లబడి గాలిదుమారంతో వర్షాలుకురుస్తున్నాయి.దీంతో చేతికందివచ్చిన పంటలునీటిపాలవుతుండటంతో రైతాంగం కన్నీటి పర్యాంతమవుతోంది.

# అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగం

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మండు వేసవిలో అకాల వర్షాలు అన్నదాతలను కుదేలు చేశాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన వడగండ్ల వానలకు పంటలు దెబ్బతిన్నాయి. ఈదురు గాలులకు మామిడి కాయలు నేలరాలాయి. వరి, మక్క పంటలకు తీవ్ర నష్టంవాటిల్లింది. సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్, జనగామ, కామారెడ్డి జిల్లాల రైతులు నష్టపోయారు. చెడగొట్టు వానకు చేతికొచ్చిన వరి పంట నేలకొరగడంతో తీవ్రంగా నష్టపోయారు. నల్లగొండ జిల్లాలో అకాల వర్షం అన్నదాతను అతలాకుతలం చేసింది. ఉమ్మడి జిల్లాలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం తీవ్ర నష్టం కలిగించింది. కొనుగోళ్ల కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలుచోట్ల వరదకు కొట్టుకుపోయింది. వారం రోజుల్లో కోతకు వచ్చిన వరిపొలాలు వర్షానికి నేలవాలాయి. చేతికి అందివచ్చిన ధాన్యం తడవడం, కొట్టుకుపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. సిద్ధిపేట జిల్లాలో ఈదురుగాలులతో వడగండ్ల వర్షంకురిసింది. జిల్లాలోని 9,149ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 6,321 ఎకరాల వరి పంట, 33ఎకరాల మొక్కజొన్న,1,141 ఎకరాల మామిడి,1,654 ఎకరాల కూరగాయ పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోనూ వడగండ్ల వర్షం కురిసింది. సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట, మునిపల్లి, పుల్కల్, సదాశివపేట, నారాయణఖేడ్ తదితర మండలాల్లో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈదురుగాలులు, వర్షాల కారణంగా వరి పంట దెబ్బతిన్నది. ఆరబెట్టుకున్న వడ్లు తడిసిపోయాయి. జనగామ జిల్లాలో పంటలు నేలవాలాయి. కామారెడ్డి జిల్లాలె వరి నీటి పాలైంది. కరీంనగర్ జిల్లాలో ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షానికి మొక్కజొన్న, మామిడి రైతులు నష్టపోయారు. మాదాపూర్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది.

మామిడికాయలు నేలరాలిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు మండలాల్లో వర్షానికి ధాన్యం పొలాల్లోనే రాలిపోయింది. మొక్కజొన్న నేలవాలింది. పలు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. జిల్లా కేంద్రం జనగామ మార్కెట్‌లో 600బస్తాల ధాన్యం తడిసిపోగా, పలు మండలాల్లో కోతకు సిద్ధంగా ఉన్నపంట దెబ్బతింది. సిద్దిపేట్ జిల్లాలో పొలాల్లోనే గింజలు రాలి, వరి మొక్కకు పిలకలే మిగిలాయి. మొక్కజొన్న, మిర్చి,టమాట, కూరగాయ పంటలు పడిపోయాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మార్కెట్‌లో వేలం వేసిన ధాన్యం కుప్పలు తడిసిపోయాయి.



కొల్లాపూర్‌లో ఈదురుగాలులకు మామడి కాయలు రాలిపోయాయి. నిర్మల్ జిల్లాలో ఈదురుగాలులతో పాటు, రాళ్ల వర్షం కురియడంతో కోతకు వచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికే కోసి కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్న నీటి పాలైంది. ఉమ్మడి పాలమూరు అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గతవారం రోజులుగా వానలు కురుస్తుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. విక్రయాల కోసం ఉంచిన వరి ధాన్యం పలుచోట్ల వర్షానికి కొట్టుకుపోవడంతో

రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. దేవరకద్ర మార్కెట్‌యార్డుకు తెచ్చిన వరిధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. అధికారులు టార్పాలిన్ కవర్లను ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ నష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మిడ్జిల్ మండలంలో ఆరబోసిన మక్కలు తడిసిపోయాయి. జడ్చర్లలో కాల నీలు అన్ని జలమయం అయ్యాయి. మహబూబ్‌నగర్‌జిల్లాలో వడగండ్లు కురవడంతో వరిపంట నేలపాలైంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాల్లో కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. అక్కడక్కడ మామిడికాయలు గాలివానకు రాలిపోగా, అరటితోటలు నేలకొరిగాయి. కోతకువచ్చిన వరి, మొక్కజొన్నతో పాటు కర్బూజ, దోస, చీనీ, కళింగర వంటి పంటలు దెబ్బతిన్నాయి. ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.2.15 కోట్లకు పైగానష్టం వాటిల్లింది. విజయవాడ చుట్టు పక్కల ప్రాంతాల్లో మామిడి, అరటిపంటలు దెబ్బతిన్నాయి. అనంతపురం జిల్లాలో గాలివానకు రూ.2.15 కోట్లకుపైగా విలువైన పంటలు దెబ్బతిన్నాయి. తాడిపత్రి, యల్లనూరు, గార్లదిన్నె తదితర మండలాల్లో 60.77 హెక్టార్లల్లో రూ.1.24 కోట్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో అరటి, కర్బూజ, చీనీ, కళింగర పంటలున్నాయి. శెట్టూరు, నార్పల, గార్లదిన్నె, అనంతపురం రూరల్ మండలాల్లో రైతులకు సంబంధించి 114 హెక్టార్లల్లో రూ.91.84 లక్షల విలువైన మొక్కజొన్న, వరి పంటనష్టం జరిగింది. జిల్లాలోని 30 మండలాల్లో వర్షం కురిసింది. విజయవాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. అకాల వర్షం నగరాన్ని ముద్ద చేస్తే గ్రామీణప్రాంతాల్లో పంటలకు నష్టం చేకూర్చింది. విజయవాడ రూరల్ మండలంలో నష్టం ఎక్కువగా జరిగింది. అసలే పూత ఆలస్యం కావడంతో మామిడి రైతులు

ఆందోళనలో ఉన్నారు. ఇప్పుడిప్పుడే కాయలు దశకు తోటలు చేరుకున్నాయి. గాలివానకు రూరల్ మండలంలో 50 ఎకరాల్లో తోటలకు నష్టంవాటిల్లినట్టు ఉద్యానవన శాఖ అధికారులు నిర్ధారించారు. పదిశాతం మామిడికాయలు గాలివానకు రాలిపోయాయి. జిల్లాలో అక్కడక్కడ గెలలు ఉన్న అరటి చెట్లు నేలపై పడటంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. రూరల్ మండలంలో ఆరబెట్టిన 1000 మెట్రిక్‌టన్నుల ధాన్యం తడిసి ముద్దయింది. జి.కొండూరు మండలంలో మిర్చిరైతులకుస్వల్ప నష్టం వాటిల్లింది. కొన్ని చోట్ల మిర్చి కల్లాల్లో తడిసిపోయింది. కాగా ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించనున్నట్లు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 23,364 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వెల్లడించింది. గడిచిన నెలలో కురిసిన వర్షాలకు 8,408ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ నెల 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు కురిసిన వర్షాలకు మరో 18,956 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేశారు. మార్చి 21 నుంచి 23 వరకు వడగండ్ల వానలతో రాష్ట్ర వ్యాప్తంగా 11వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. దాదాపు 13 జిల్లాల్లోని 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో 6,670 ఎకరాల్లో వరి, 4,100 ఎకరాల్లో మొక్కజొన్న, 309 ఎకరాల్లో మామిడి ఉన్నాయి. ఫీల్డ్ లెవల్ సర్వేలో 8,406 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు నిర్ధారించారు. గతంలో కూడా రాష్ట్రంలో అకాల వర్షాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందజేసింది. గత సంవత్సరం అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఎకరాకు రూ. 10,000 చొప్పున పరిహారం అందించింది. ఈ చర్య ద్వారా వేలాది మంది రైతులకు ఆర్థికంగా కొంత ఊరట లభించింది. ఈసారి కూడా అదే తరహాలో నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందజేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే వర్షాలు, వడగళ్ల వాన కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ.20,000 పరిహారం చెల్లించాలనే డిమాండ్ ఉంది. ●

తమిళనాడు

# అన్నీ మంచి శకునములే!

**ఎ.వి.వి ప్రసాద్**

రొట్టె విరిగి నేతిలో పడడమంటే ఏమిటో తమిళ ముఖ్యమంత్రి స్టాలిన్‌ను చూస్తే అర్థమవుతుంది. డీలిమిటేషన్ ఉదంతంతో ఆయన నాయకత్వానికి పెరిగిన బలం సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పుతో మరింత అధికమైనట్లే కనిపిస్తోంది. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి విధానాలకు వ్యతిరేకంగా అత్యున్నత న్యాయస్థానం గతవారం ఇచ్చిన తీర్పు అందరి కంటె ఎక్కువగా స్టాలిన్‌కు ప్రయోజనం చేకూర్చ వచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. 2021 మే నెలలో స్టాలిన్ ముఖ్యమంత్రి అయితే, తరువాత నాలుగు నెలలకు రవి గవర్నర్‌గా నియమితులయ్యారు. కొద్దిరోజులు వారిద్దరి మధ్య సంబంధాలు సజావుగానే సాగినా, తరువాత అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లులు ఆయన అనుమతి కోసం పంపించేసరికి వివాదాలు మొదలయ్యాయి. అవి పెరిగి, పెరిగి తొమ్మిది బిల్లులు పెండింగులోకి చేరాయి.వాటికి ముందు అన్నాడిఎంకె హయాం నాటి ఒక బిల్లుతో కలిపి పెండింగులో ఉన్న బిల్లుల సంఖ్య 10కి పెరిగింది. ఆ బిల్లులకు గవర్నర్ ఆమోదం రాకపోవడంతో రాజ్‌భవన్, ముఖ్యమంత్రి మధ్య సంబంధాలు మరింతగా క్షీణించాయి. చివరికి స్టాలిన్ ఆ బిల్లుల కోసం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడం,సుదీర్ఘ విచారణల తర్వాత గతవారం తీర్పునివ్వడం జరిగాయి. అనూహ్యమైన కాలయాపన జరగడంతో దానిని గవర్నర్ బాధ్యతారాహిత్యంగా భావిస్తూ, ఆ బిల్లులన్నిటికి ఆమోదం లభింపచేస్తూ సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఇకపై గవర్నర్లు బిల్లుల ఆమోదం విషయంలో ఎలా వ్యవహరించాలో నిర్దేశించింది కూడా. అక్కడే స్టాలిన్ రొట్టె విరిగి నేతిలో పడినట్లయింది.సుప్రీంతీర్పు అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది గనుక అందుకు బాధ్యుడైన స్టాలిన్ ఇమేజ్ అనేకరెట్లు పెరిగిపోయింది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్, కేరళ రాష్ట్రాలకు కూడా తక్షణ ప్రయోజనం కనిపించడంతో ఆ సిఎంలు కూడా సానుకూలంగా స్పందించారు. తమిళనాడుకే గాక అన్ని రాష్ట్రాలకు కూడా ప్రయోజనం కలగడంతో సిఎం లలో స్టాలిన్‌కు ఒక ప్రత్యేకత ఏర్పడింది. పెండింగులో ఉన్న పది బిల్లులకు మోక్షం లభించడంతో అతి కీలకమైన విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్

నియామక సమస్యకు కూడా పరిష్కారం లభించింది. ముఖ్యమైన అణ్ణా విశ్వవిద్యాలయం, భారతియార్, భారతి దాసన్ వంటి తొమ్మిది వర్సిటీల విసి పోస్టులు చాలాకాలం నుంచి పెండింగులో ఉండిపోయాయి. నాయకత్వం లేకపోవడంతో వాటి పాలన కూడా అస్తవ్యస్తంగా మారింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వమే ఇక నేరుగా విసిల నియామకం చేపట్టవచ్చు. ఇలా అతి ముఖ్యమైన పదిబిల్లులకు మోక్షం లభించడంతో అది వచ్చే ఎన్నికల్లో స్టాలిన్‌కు ప్రధాన ఆయుధంగా ఉపయోగపడే అవకాశాలున్నాయి. యేడాది లోగా అసెంబ్లీకి ఎన్నికలు జరుగనుండడంతో, ఈ ఆయుధాన్ని ఉపయోగించుకొంటూ స్టాలిన్ తాజా వ్యూహరచన చేయవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.



స్టాలిన్

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా 'అసమ్మతి సిఎం'లు, బిజెపి వ్యతిరేకపార్టీల మద్దతు కూడగడుతున్న స్టాలిన్ సుప్రీం తాజా తీర్పును ఇతర అన్ని రాష్ట్రాల మద్దతును కూడగట్టడానికి కూడా ఇక ఉపయోగించవచ్చని భావిస్తున్నారు. ఇదే అదనుగా మరో కొత్తస్వరం కూడా వినిపిస్తోంది. ఎన్డీయే ప్రభుత్వం వివక్ష ధోరణిని ప్రదర్శిస్తున్నందువల్ల తమిళనాడుకు స్వయంప్రతిపత్తి లేదా ప్రత్యేక రాష్ట్రహోదా కల్పించాలనేడిమాండ్ తలెత్తుతోంది. నిజానికి ఇది పాత డిమాండే అయినా కొత్తగా వినిపిస్తోంది. ఆర్టికల్ 370ని రద్దుచేసి జమ్మూ కాశ్మీర్‌ను రెండుగా విభజించి స్వయంప్రతిపత్తి హోదా ఎలాకల్పించారో, తమిళ నాడుకు కూడా అటువంటి స్వయంప్రతిపత్తినే కల్పించాలని డిఎంకె నేతలు మళ్లీ డిమాండ్ చేస్తున్నారు. ద్రవిడ ఉద్యమ సారధి పెరియార్ ప్రత్యేక తమిళ దేశం కోసం కృషి చేశారనీ,

మొత్తం అన్ని రాష్ట్రాలకు తమిళనాడు ఇప్పుడు మార్గదర్శకంగా ఉన్నందున స్వయంప్రతిపత్తి ఇవ్వాలని కోరుతున్నామనీ డిఎంకె నేతలుపేర్కొంటున్నారు. ఇటువంటి డిమాండ్ చేస్తున్నవారందరికి సీనియర్ నేత ఎ.రాజా నాయకత్వం వహిస్తున్నారు. అదే నినాదంతో వారు ఎన్నికలకు వెళ్లే అవకాశం కూడా లేకపోలేదు.అటు డీలిమిటేషన్ వ్యవహారం, ఇటు గవర్నర్ వ్యవహారంవచ్చే ఎన్నికల్లో డిఎంకె ప్రధాన ఆయుధాలుగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. సుప్రీం తీర్పుతమకు ఎక్కువ ఓట్లు సాధించగల ఆయుధంగా ఉపయోగపడుతుందని కూడావారు భావిస్తున్నారు. బిజెపితో అన్నాడిఎంకె పొత్తు దాదాపు కుదిరినట్లే. గవర్నర్ వ్యవస్థకు వ్యతిరేకంగా మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చాలాకాలం నుంచి పోరాడు తున్నాయి. సుప్రీంతీర్పుతో వాటికి కూడా మరింత బలం చేకూరినట్లయింది గనుక, ఆబలం తమిళ నాడు వల్ల వాటికి సమకూరింది గనుక దాదాపు ఏడెని మిది రాష్ట్రాలు స్టాలిన్ నాయకత్వాన్ని బలపరచవచ్చునీ, ఈ కారణంగా ఆయన జాతీయ రాజకీయాల్లో కూడా చక్రం తిప్పే అవకాశాలుంటాయనీ అంటున్నారు. బిజెపి వ్యతిరేకనేతలలో కేజ్రీవాల్ బలహీనపడడం, మమతా బెనర్జీ అటు, ఇటుగా ఊగిసలాడడంతో స్టాలిన్ చూపు జాతీయ రాజకీయాలవైపు పడుతోందని కూడా తెలుస్తోంది. కుమారుడు ఉదయనిధికి రాష్ట్ర పగ్గాలు అప్పగించి, తాను జాతీయ రాజకీయాల్లో రాణించాలని స్టాలిన్ వాంఛిస్తున్నట్లుగా ఆయన సన్నిహితులే చెబుతున్నారు. దక్షిణాదికి కేంద్ర పదవుల్లో కీలక భాగం రావాలనీ, ప్రధాని, ఉప ప్రధాని పోస్టులలో ఒకటి దక్షిణాదికే ఇవ్వాలని చేస్తున్న డిమాండ్లను బట్టి చూస్తే స్టాలిన్ భవిష్యత్తు వ్యూహమేమిటో తేలికగానే విశదమవుతుంది. ఏది ఏమైనా, సుప్రీం తీర్పునకు ముందు, తర్వాత స్టాలిన్ కు అన్నీ మంచి శకునాలే కనిపిస్తున్నాయనిపిస్తుంది. 'స్టాలిన్ వ్యాప్తి' ని ఎదుర్కొనడానికి బిజెపి ఇక ఎటువంటి వ్యూహ రచన చేస్తుందో చూడాలి. ●

ఇథియోపియా

# అంతంలేని అంతర్గత పోరు!

**గన్ని మోహన్**

తూర్పు ఆఫ్రికా దేశం ఇథియోపియా అంతర్గత సంక్షోభంతో అట్టుడికిపోతోంది. తిరుగుబాటు దళాలతో నిత్యం ప్రభుత్వ ఆధ్వర్యంలోని సైనిక దళాలు పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయినా కూడా ఇప్పటికీ ఎక్కడో ఒకప్రాంతంలో తిరుగుబాటు జరగడం, అమాయక ప్రజలను పొట్టనపెట్టుకోవడం జరుగుతోంది. తిరుగుబాటు దళాల్లో అత్యంత ప్రముఖంగా ఉన్నఫానో గ్రూపు, అమ్హారా ప్రాంతంలోని ప్రభుత్వ దళాలకు మధ్య పోరు మరింతగా జరుగుతోంది. నిజానికి ఎరిత్రియా,డిజిబౌటి,సోమాలియా, కెన్యా, దక్షిణసూడాన్, సూడాన్‌లతో సరిహద్దులు కలిగి ఉన్న ఈ దేశంలో మహాఅయితే 13.50 కోట్లమంది జనాభా. భారత్‌లోని పెద్దరాష్ట్రంలోని ఒక పెద్ద జిల్లా అంతకూడా ఉండదు. అయితే విస్తీర్ణం, వైశాల్యంపరంగా ఆఫ్రికా ఖండంలోనే ఎక్కువ భాగం ఉండటంతో ఈ దేశంలో అంతర్గత ముసలం కూడా అదేస్థాయిలోపెరిగింది. పైగా పొరుగుననే ఉన్న దేశాల్లో నిరంతరం సాయుధ పోరాటాలే కొనసాగుతున్న వైనం ఈ దేశానికి కూడా వ్యాపించింది. వాస్తవవానికి ఇథియోపియాలో అతిపెద్ద గ్రూపుగా ఉన్న అమ్హారప్రాంత దళంజాతీయ రాజకీయాలపై ఆధిపత్యం చెలాయించింది. తిరుగుబాటుదారుల్లో చాలా మంది మళ్లీ అధికారంలోకి రావాలన్న బలమైన కోరికతో తమకు వ్యతిరేక గ్రూపులతో నిత్యం పోరాటాలు చేస్తున్నారు. 2016లోనే జరిగిన ప్రభుత్వ వ్యతి రేక నిరసనల సమయంలో ఫానో ఆవిర్భావం జరిగింది. ఇక అప్పటి నుంచి కూడా అతిపెద్ద గ్రూపుగా ఉన్న అమ్హారా గ్రూపు పోరాటం మరింత ఉధృతం చేసింది. రానురాను శాంతి ఒప్పందాలను చేసుకుని ఇథియోపియాలో ప్రజా స్వామ్యయుత పాలనను కొనసాగించాలని భా వించినా ఇప్పటికీ తిరుగుబాట్ల మధ్యనే దేశప్రజ లు కొట్టుమిట్టాడుతున్నారు. 22 మిలియన్ల జనాభా ఉన్న పర్వతప్రాంతం అమ్హారాలో 80 శాతానికిపైగా ఇప్పుడు తిరుగుబాటు తెగ ఫానో నియంత్రణలోకి వచ్చింది. అమ్హారాస్ డిప్యూటీ హెడ్ మాత్రం ఖండిస్తూ మొత్తం 4174 ఉప జిల్లాల్లో 2225ప్రాంతాలను ఫానోనుంచి విముక్తి చేసామని చెప్పుకొచ్చారు. ఏదిఏలా ఉన్నా ఫానో అమ్హారా ప్రాంతంలో


దాడులు ముమ్మరం చేయడంతో ప్రభుత్వదళాలు వాటిని కఠినంగా అణిచివేసాయి. హిట్ అండ్ రన్ పద్ధతిలో గెరిల్లా పోరాటాలు ఇథియోపియాలో సర్వసాధారణం అయిపోయా యి. ప్రధాన రోడ్లపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తిరుగుబాటు దళాలను ప్రభుత్వ నియంత్రిత ఏజెన్సీలు కట్టుదిట్టం చేస్తున్నా ఎప్పటికప్పుడు అశాంతినే ఈ గ్రూపులు రాజేస్తున్నాయి. ఒక్క ఏడాదికాలంలోనే ఫానో, ప్రభుత్వదళాల మధ్య 270సార్లు దాడులు జరిగాయి. అత్యంత కీలకమైన అమ్హారా ప్రాంతంలో వైద్యులు, ఆరోగ్య సంస్థలే టార్గెట్‌గా దజనుకుపైగా దాడులుకూడా జరిగాయి. అత్యంత కీలకమైన ఈ ప్రాంతంలో 3600 వరకూ ఉన్న స్కూళ్లు మూసి వేసారు.



అబ్బి అహ్మద్

ప్రభుత్వసంస్థలు, గోదాములను దోచు కున్నారు. పిల్లలు పాఠశాల విద్యకు దూరం అయ్యారు. గతఏడాది 2.3 మిలియన్ల మందికి ఆహార సాయం అవసరమైంది. ఆకలి దప్పులు తట్టుకోలేని నిరుపేద కుటుంబాలు వలసలుపోయాయి. ఇప్పటికీ ఆహారకొరత ఆ దేశాన్ని పట్టిపీడిస్తోంది. ఐక్యరాజ్యసమితి మానవతా సాయం విభాగంతో పాటు, అంతర్జాతీయ శాంతి పరిరక్షక దళాల నుంచికూడా సాయం అందించేందుకు ముందుకువచ్చాయి. అయినా కూడా ఈ అంతర్గత సంక్షోభం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాల నుంచి తిరుగుబాటు గ్రూపులు రాజకీయ ఆధిపత్యం కోసం చేస్తున్న పోరాటం కావడంతో ప్రజలు ఇప్పుడు విషమ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కాల్పులమోతకు ఈదేశంలో ప్రజలు అలవాటు పడిపోయారు. ఆహారం కోసం ప్రజలకు వలసలు తప్పనిసరి అయ్యాయి. ఇరుగు పొరుగు దేశాల్లో కూడా జీవనోపాధి కష్టమే అవుతోంది. అక్కడ కూడా ఇలాంటి పోరాటాలే ఉండటంతో ఇథియోపియా ఒకవిధంగా చెప్పాలంటే తిరుగు బాట్ల చట్రంలో నలుగుతోంది. ఇప్పుడు ఫానో తిరుగుబాటును అణిచివేసేందుకు ఇథియోపియా సైన్యం కఠినకార్యాచరణ అమలు చేయడంతో విమర్శలు కూడా అదే స్థాయిలో వెల్లువెత్తాయి. డ్రోన్‌దాడులు చేయడం ప్రారంభించింది. టెక్నాల జీసాయంతో ఫానో సానుభూతిపరులను గుర్తించి అంతంచేయడం, లేదా వారిని అదృశ్యంచేయడం వంటి చర్యలకు పాల్పడిందన్న విమర్శలు పెరిగి పోయాయి. ఇథియోపియా సైనికులు, అనుబంధ మిలీషి యాలు దాడులు ఒక్క ఏడాదిలోనే అమ్హారా ప్రాంతంలో 13సార్లు మూకుమ్మడి దాడులుచేసాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్‌రైట్స్ వాచ్ వంటి సంస్థలు వీటిని తీవ్రంగా ఖండిస్తున్నా తిరుగుబాటు అణిచివేయాలంటే కఠినకార్యాచరణ కొంత అవసరం అవుతుందని చెపుతూ వస్తోంది. అణిచివేత పేరుతో సైన్యం అమ్హారా ప్రాంతీయ రాజధాని మెరావిలో ఇంటింటికీ వెళ్లి అమాయక పౌరులను బయటికి లాక్కొచ్చి మరీ కాల్చివేసాయని ఈసంస్థలు చెప్పాయి. తిరుగుబాటు అణిచివేత ఒక్కటేలక్ష్యంగా ప్రధాని అబ్బి అహ్మద్ ముందుకు వెళ్లినా అంతర్గత పోరును అంతం చేయాలంటే శాంతిచర్చలు అవసరమని కూడా భావించి ఫానోగ్రూపులతో చర్చలు జరి పారు. అయితే ఎలాంటి పురోగతి లేకపోగా పరి స్థితి మరింత అదుపుతప్పింది. అమ్హారా ప్రాంతంలో ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్న యువతను ఫానో తన మిలిటరీ కింద నియామకాలు చేపడుతుండటంతో ప్రభుత్వ సైన్యానికి కఠిన అణచివేత అనివార్యమైంది. ఇపుడు తూర్పు ఆఫ్రికా దేశంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ అంతర్గతపోరును అంతం చేయాలంటే కొంతకాలం పాటు సైనికపాలన అవసరమని దేశప్రజలే చెపుతున్నారు. అయితే చర్చలు సంప్రదింపులు దశ ముగి సిందని,ఇక అణిచివేత ఒక్కటే మార్గమని చెపుతున్న ప్రధాని అబ్బిఅహ్మద్ ఎంతమేర సఫలీకృతం అవుతారన్నది సందేహమే. ●

# ట్రంప్ పన్నులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు



డాక్టర్ కత్తి పద్మారావు

డొనాల్డ్ ట్రంప్ అధికారానికి వచ్చిన తర్వాత ఆయన దుందుడుకు చర్యలకు అమెరికా అంతర్గతంగాను, అమెరికా బయట దేశాలు అతలాకుతలం అవుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రపంచానికి అమెరికా మరింత వేగంగా దూరమైపోతోంది. ఆర్థిక, విదేశాంగ విధానాలూ, సైనిక వ్యూహంలో మార్పులువస్తున్నాయి. ట్రంప్ నేడుప్రపంచ దేశాలన్నింటిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటున్నారు. పనామా కాల్వను, గ్రీన్లాండ్ను స్వాధీనం చేసుకుంటామన్నారు.కెనడా, మెక్సికోలు తమ దేశంలో కలసిపోవాలనీ, గాజా నుంచి పాలస్తీనీయులు వెళ్లిపోవాలనీ వ్యాఖ్యానించారు. అమెరికా నుంచి వలసదారులను వెళ్లగొడతామంటూ గగ్గోలు రేపారు. ఇజ్రాయేల్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నందుకు ఏకంగా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనే ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు ట్రంప్! ఉక్రెయిన్‌కు సాయంచేస్తూపోతే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందనడం, ఇంతవరకు చేసిన సాయానికి ప్రతిగా ఆ దేశంలోని అరుదైన ఖనిజవనరులను తమకివ్వాలని ఆయన డిమాండ్ చేయడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది. అన్ని దేశాల మీద సుంకాలు విధిస్తున్న విధానానికి ప్రపంచ దేశాలు అన్నికూడా విస్తుపోతున్నాయి. 2420-25న బుధవారం నాడు ప్రపంచ దేశాలు అన్నికూడా విస్తుపోయేటట్లు వాషింగ్టన్లో ఈ ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌బాంబుపేల్చారు. అనుకున్నట్లుగా విదేశీ ఉత్పత్తులపై భారీగా సుంకాలు వడ్డించారు. భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం టారిఫ్ వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. వియత్నాం ఉత్పత్తులపై 46 శాతం, చైనాపై 34శాతం, యూరోపియన్ యూనియన్ (ఈయూ)పై 20శాతం, స్విట్జర్లాండ్పై 31, తైవాన్పై 32, జపాన్పై 24, యూకేపై 10 శాతం సుంకాలను ఖరారు చేశారు. అన్నిదేశాల నుంచి దిగుమతి అయ్యే ఆటోమొబైల్స్ పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తేల్చిచెప్పారు. ఏప్రిల్ 2వ తేదీని విముక్తి దినంగా ప్రకటించిన ట్రంప్ బుధవారం వాషింగ్టన్‌లో మీడియాతో మాట్లాడారు నిజానికి అమెరికా తెల్ల భవనంపైకి ఎంతో మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడినట్టుగా కనిపించినా దాని అంతర్గతంగా అది అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను కొల్లగొడుతూనే వస్తుంది. ఈ విషయంగా ఆయన పన్నులు ప్రకటించకముందే ప్రపంచ దేశాల ఆర్థిక శాస్త్రవేత్తలంతా అనేకరూపాల్లో ఈ విషయాలను వెల్లడిస్తూనేవచ్చారు.వారు ఈవిధానాల వల్ల అమెరికా కూడా ఒంటరైపోతుందని, అమెరికాలోని ప్రజలు కూడా సంక్షోభానికి గురి అవుతారని ఒకవారంగా అనేక విశ్లేషణలు ఇలా వెలువడుతూనే వచ్చాయి. ట్రంప్ ఈసారి 1.4 లక్షల కోట్లడాలర్ల విలువైన సుంకాలను పెంచేందుకు రంగం సిద్ధం చేస్తుండటం ఇండియానే కాదు, మొత్తం ప్రపంచ ఆర్థిక రంగాన్నే తీవ్రంగా ప్రభావితం చేయనుంది! విదేశాల నుంచి అమెరికా చేసుకున్న మొత్తం దిగుమతుల విలువ నిరుడు 6.6శాతం మేర పెరిగి 4.1 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. అదే సమయంలో ఆ దేశ వస్తుసేవల ఎగుమతులేమో 3.2 లక్షల కోట్లడాలర్లకే పరిమితమయ్యాయి. చైనా, వియత్నాం, మెక్సికో, తైవాన్,జపాన్, కెనడా,దక్షిణకొరియా, ఇండియా, థాయిలాండ్ తదితరాలతో పాటు యూరోపియన్ యూనియన్ దేశాలతోనూ అమెరికాకు భారీ వాణిజ్యలోటు ఉంది. దాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై ప్రతీకార సుంకాల ద్వారా వేల కోట్ల డాలర్ల అదనపు ఆదాయాన్ని రాబట్టాలని భావిస్తున్నారు. తన ఎన్నికల వాగ్దానమైన పన్నుల కోతలను అమలు చేయడానికి ఈ నిధులను వినియోగించుకోవాలన్నది ఆయన ఆలోచనగా చెబుతున్నారు. కానీ, ఆక్రమంలో ఆయన అమెరికాను ఏకాకిని చేస్తున్నారు. ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలను ఎదుర్కోవడానికి చైనా,జపాన్, దక్షిణ కొరియా ఏకతాటిపైకి వస్తున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఈయూ దేశాలు సైతం ప్రతి స్పందించడానికి సంసిద్ధమవుతున్నాయి. ఏతావాతా అగ్రరాజ్య పరపతిని పణంగా పెట్టి మరీ ట్రంప్





ఆడుతున్న సుంకాల చదరంగం ఎలాంటి పర్యవసానాలకు దారితీస్తుందో చూడాలి! దగ్గర దగ్గర ప్రపంచంలో ఉన్న ఏ ఆర్థిక మేధావి కూడా అమెరికాకు అనుకూలంగా ఒక్కవాక్యం కూడా రాయడం లేదు అనేది స్పష్టమైన అంశం. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారతవిదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జయశంకర్ హాజరయ్యాడు. అనేక విషయాలను ఆయన గమనించారు. అమెరికా అధ్యక్షుడు జె.డి.వాన్సనూ భేటీ అయ్యారు. ఇంకా అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ సంస్థల డైరెక్టర్ తులసీగాబర్ట్, ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి, జాతీయ భద్రతా సలహాదారు మైకేల్ వాల్ట్ తదితర ముఖ్యులతో సమావేశమయ్యారు. వీరందరు కలిశాక ట్రంప్ మనస్సులో ఉన్న విషయాలను జయశంకర్ కొంత అవగాహన చేసుకున్నాడు. దానిలో ముఖ్యమైనది అమెరికాకు పూర్వవైభవం తేవాలంటే ఇతరదేశాలకు, దిగుమతులకు ఎక్కువ సుంకాలు పెంచాలని అభిప్రాయపడుతున్నట్టు మన విదేశాంగమంత్రి గమనించారు.నిజానికిఅమెరికాతో వాణిజ్యం సాగిస్తున్న పది ప్రధాన దేశాల్లో ఇండియా ఒకటి.అంతేకాక ఇప్పుడుఅమెరికా అధ్యక్షునిపై అక్కడ వాణిజ్యసంస్థల భాగస్వామ్యం ఒత్తిడి కూడా బలంగానే ఉంది. భాగస్వామ్య దేశాల చట్టవ్యతిరేక వాణిజ్య పద్ధతులపై యుఎస్టిఆర్ ఇటీవల సమీక్షచేపట్టిన సంగతి తెలిసిందే. భారత వినియోగదారులకు అవసరమైన ఔషధాలను తక్కువ ధరలకు పొందేందుకు వీలుగా ఆరోగ్యసంరక్షణ రంగంలో వాణిజ్యాన్నిపెట్టుబడులను ప్రోత్సహించేలా ఔషధతయారీ ఉత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాలను తగ్గించాలని అమెరికాలోని అతి పెద్ద వాణిజ్య సంప్రదింపులసంస్థ యుఎస్ఐస్పిసి కోరింది. ప్రపంచ సరఫరా గొలుసును బలోపేతం చేసే ఔషధ తయారీకి రెండవస్థానంలోకి అనుమతించే నిబంధనలను చేర్చడానికి అవసరమైన వాణిజ్య ఒప్పందాన్ని కూడా కోరింది. పేటెంట్ పొందిన మందులు, స్టెంట్లు, మోకాలి ఇంప్లాంట్స్ వంటి వైద్య పరికరాలపై జాతీయ ప్రాముఖ్య మెడిసిన్స్ జాబితా కింద ధరల నియంత్రణను, భారత్లో మెడిసిన్ తయారీ ఉత్పత్తుల పెట్టుబడులను నిరోధించే వాణిజ్య విధానాలను, నకిలీ మెడిసిన్ ముప్పును కూడా యుఎస్పిసి ప్రస్తావించింది. అమెరికన్ కంపెనీల లాభదాయకతను ప్రతికూలంగా ప్రభావితం చేసే సిన్ /డిమెరిట్ వస్తువుల వర్గీకరణ కింద ఆల్కహాల్ లేని పానీయాలపై 28 శాతం జిఎస్టిని తగ్గించాలని యుఎస్ సిసి కోరింది. వివిధ దేశాల్లో అమెరికా తయారీ మోటార్సైకిల్స్ దిగుమతి సుంకాలు అసమానతను హార్లే దేవిడ్సన్ కంపెనీ ప్రస్తావించింది. మోటార్సైకిల్సపై యూరోపియన్ యూనియన్లో 68 శాతం సుంకం చెల్లిస్తుండగా, బ్రెజిల్లో 18శాతం, థాయిలాండ్లో 60శాతం ఉండగా, భారత్లో ఈ సుంకం రేటు100 శాతంగా ఉందని స్పష్టంచేసింది.అమెరికా నిజానికి ప్రపంచ దేశాలకు ఎన్నో సాంకేతిక అంశాలను, సాంస్కృతిక విస్మృత అంశాలను నేర్పిందనే వాదన కూడా ఉంది. ట్రంప్ పాలనలోని అమెరికా ఫస్ట్ విధానం అమెరికా ప్రయోజనాలనే అన్నింటికంటే ముందు ఉంచడానికి ప్రయత్నిస్తుంది. 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల తీర్పును రద్దు చేయడానికి లేదా కళంకం లేని న్యాయ వ్యవస్థపై దాడి చేయడానికి అమెరికా అధ్యక్షుడు చేసినప్రయత్నం ప్రజాస్వామ్యంలోని ముఖ్యమైన వ్యవస్థలను దుర్బలం చేసింది. ఈక్రమంలో మనంఆలోచించినట్లయితే ఆయన పెంచే పన్నుల వల్ల ప్రపంచ వాణిజ్య వ్యవస్థే అల్లకల్లోలం అవుతుందని అనక తప్పదు. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ సృష్టించిన సుంకాల పెంపువివాదం ప్రపంచ విపణిలో అమెరికా ఆధిపత్యాన్ని పెంచేందుకేనన్నది సుస్పష్టం. పర్యవసానంగా వివిధ దేశాల మార్కెట్లలో అమెరికా కంపెనీలు ప్రవేశిస్తాయి. తద్వారా అమెరికా కంపెనీల లాభాలు పెరుగుతాయి. ట్రంప్ దుందుడుకు విధానాల వల్ల అమెరికా ఆర్థికవ్యవస్థే అతలాకుతలమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మార్చి10న అమెరికా స్టాక్ మార్కెట్ భారీగా పతనమైంది. నాలుగు లక్షల కోట్ల డాలర్ల మేర సంపద విలువ ఆవిరైంది.దీనికితోడు ఉద్యోగుల తొలగింపు, పొదుపు పేరుతో ప్రభుత్వ వ్యయానికి విధిస్తున్న పరిమితులు మార్కెట్ను కుంగదీస్తున్నాయి. భారతదేశం ఇలాంటి ఒడిదు దుకులను ఎన్నింటినో ఎదుర్కొంది. ఎంతో మంది ప్రపంచ నియంతలను చూసింది. ఈనాడు భారత దేశం చేయాల్సిన పని దేశీయ సంపదను పెంచుకోవడం చైనా, జర్మనీ, జపాన్, ఫ్రాన్స్, కెనడా వంటి దేశాలతో సంబంధాలను మరింతగా మెరుగుపరచుకోవాలి. ●

చంద్రుడిపై మానవ వ్యర్థాల తొలగింపునకు ఐడియా ఇవ్వండి..

# రూ.25 కోట్ల ప్రైజ్‌మనీ పట్టుకెళ్లండి: నాసా



**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** చంద్రుడిపై దాగి ఉన్న పలు విషయాలను తెలుసుకునేందుకు చాలా దేశాలు యేళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాయి. దాదాపు 50 యేళ్లుగా అమెరికా అంతరిక్ష సంస్థ నాసా (ఎన్ఎఎస్ఎ) జాబిల్లిపై తమ వ్యోమగాములను పంపుతోంది. దీంతో అక్కడ మానవ వ్యర్థాలు కుప్పగా పెరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే నాసా ఓ ఆఫర్ ప్రకటించింది. వాటిని తొలగించేలా లేదా రీసైక్లింగ్ చేసేలా వినూత్న పరిష్కారం చెబితే మూడు మిలియన్ డాలర్ల (దాదాపు 25 కోట్లు) నజరానా అందిస్తామని తెలిపింది. నాసా 1969 నుంచి 1972 మధ్య కాలంలో అపోలో మిషన్ ద్వారా వ్యోమగాములను చంద్రుడిపై పరిశోధనల కోసం పంపించింది. ఆరుసార్లు విజయవంతంగా మిషన్ల ల్యాండింగ్స్ జరిగాయి. వ్యోమగాములు పరిశోధన కోసం జాబిల్లి నుంచి కొంత నమూనా తీసుకువచ్చాయి. అయితే లూనార్ మాడ్యూల్‌లో నిల్వ ఉంచే పరిమితిని దృష్టిలో ఉంచుకున్న వ్యోమగాములు అనవసరమైన వస్తువులను బయటకు విసిరేసి వచ్చారని నాసా తాజాగా తెలిపింది. వీటిలో మానవ వ్యర్థాలే అధిక మొత్తంలో ఉన్నట్లు వెల్లడించింది. వీటిని చిన్నచిన్న బ్యాగుల్లో ఉంచి జాబిల్లిపై పడేసి వచ్చారని తెలిసింది. ఇలా మొత్తం 96 సంచుల వ్యర్థాలు చంద్రుడిపై ఉన్నాయి. వాటిని అక్కడి నుంచి తొలగించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకున్న నాసా ఈ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. లూనార్ సైకిల్ ఛాలెంజ్ పేరిట దీన్ని ప్రారంభించింది. వ్యర్థాలను నీరు, శక్తి, ఎరువుగా మార్చేందుకు ఉపాయాలు ఇవ్వాలంటూ ఆహ్వానంపలికింది. ఈ ఛాలెంజ్‌లో గెలిచిన వారికి 3మిలియన్ డాలర్లు అందజేస్తామని ప్రకటించింది. చంద్రుడిపైనే కాక అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు తాము ఉపయోగించిన వస్తువులను రీసైక్లింగ్ ద్వారా మళ్లీ వినియోగిస్తుంటారు. అక్కడ ఉండే మానవ సంబంధిత వ్యర్థాలను నిర్మూలించాలన్నా, తిరిగి భూమిపైకి తీసుకురావాలన్నా సవాళ్లతో కూడుకున్న అంశం. ఈ కోణంలోనూ ఆలోచించిన నాసా తాజాగా ప్రకటన చేసింది. భవిష్యత్తులో చందమామపైకి మానవులను తీసుకెళ్లడం, అక్కడ వారి జీవన విధానాన్ని పెరుగుపరచడంలో ఇప్పుడు ఇచ్చే ఐడియా ఎంతో కీలకమవ్వనున్నట్లు తెలుస్తోంది.

## బిజెపి తమిళనాడు చీఫ్‌గా నైనార్ నాగేంద్రన్



**చెన్నై, ఏప్రిల్ 12:** బిజెపి తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్‌ఛుగ్‌లు ఈ మేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నికల వెనక కేంద్రమంత్రి అమిత్‌షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే యేడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి, అన్నాడిఎంకెలు జట్టు కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడి ఎంకెలో ఉన్న ఆయన తర్వాత బిజెపిలో చేరారు. 2020 జూలై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసా గుతున్నారు. జయలలిత, పన్నీరు సెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభు త్వ పాలన, ప్రజలతో మమేకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు ఉండటంతో అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు విశ్లేషకుల అంచనా. అన్నాడిఎంకె, బిజెపిలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

## చైనాను అతలాకుతలం చేసిన దుమ్ముతుపాను

### 693 విమానసర్వీసులు రద్దు

**బీజింగ్, ఏప్రిల్ 12:**చైనాలో బలమైన గాలులతో పాటు ఇసుక తుఫాను బీభత్సం సృష్టిస్తోంది. దేశ ప్రజలంతా భయంతో విలవిల్లాడిపోతుండగా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. ఎక్కడ ఉన్న వాళ్లంతా అక్కడే ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దంటూ ప్రజలకు సూచనలు జారీ చేసింది. అలాగే వందలాది విమాన సర్వీసులను, రైళ్ల రాకపోకలను రద్దు చేసింది. అంతేకాకుండా దేశంలో జరుగుతున్న ఫుట్ బాల్ మ్యాచ్‌లు సహా ఇతర ముఖ్య కార్యక్రమాలను సైతం నిలిపి వేసింది. డ్రాగన్‌దేశంలో శనివారం రోజు ఉదయం నుంచే బలమైన గాలులు వీస్తున్నాయి. దీనికి తోడు ఇసుక తుఫాను కూడా వస్తుండటంతో దేశం అంతా అల్లకల్లోలంగా మారిపోతోంది. దేశ రాజధాని బీజింగ్‌లో అయితే పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. భారీ గాలులకు అనేక చెట్లు నేలకొరిగాయి. ఎత్తైన స్తంభాలు సైతం పడిపోయాయి. మనుషులు సైతం గాలికి కొట్టుకు పోతుండడం, తీవ్రంగా ఇసుక గాల్లో కలిసి మనుషులపైకి దూసుకొస్తుం డడంతో అక్కడి సర్కారు అప్రమత్తమైంది. బీజింగ్, డాక్సింగ్‌లో మధ్యాహ్నం వరకే వందలాది విమాన, రైల్వే సర్వీలును రద్దు చేసింది. ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తంగా 693 విమాన సర్వీసులను రద్దు చేసింది. అలాగే స్థానికంగా ఉన్న పార్కులను తాత్కాలికంగా మూసేశారు. అంతేకాకుండా ఫుట్‌బాల్ మ్యాచ్‌లు , ఇతర ముఖ్యమైన కార్యక్రమాలను సైతం నిలిపి వేశారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ గాలులు, ఇసుక తుఫాను ప్రభావం కొనసాగుతుండగా 75ఏళ్లలో ఎన్నడూ ఇంత శక్తివంతంగా గాలులు వీచలేదని సర్కారు చెబుతోంది. ముఖ్యంగా చైనా ఉత్తర, తీర ప్రాంతాల్లో ప్రమాదకర వాతావరణం ఏర్పడే అవకాశం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రజలు ఎక్కడ ఉన్నవారక్కడే ఉండాలని, బయటకు రావద్దని అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది. ఎలాంటి అత్యవసరం ఎదు రయినా అధికారుల సాయం తీసుకోవాలని చెప్పారు.



## సుప్రీం తీర్పుపై కేరళ గవర్నర్ అసహనం

**తిరువనంతపురం, ఏప్రిల్ 12:** శాసనసభ ఆమోదించిన బిల్లులపై రాష్ట్రపతి నుంచి గవర్నర్ వరకు నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీనిని న్యాయవ్యవస్థ మితిమీరిన జోక్యంగా ఆయన అభివర్ణించారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన సభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించాలా?వద్దా? అనేది పూర్తిగా పార్లమెంట్ పరిధిలోని విషయమని, ఇది ఏ మాత్రం కోర్టుల పరిధిలోని అంశం కాదని ఆర్లేకర్ పేర్కొన్నారు."బిల్లులపై గవర్నర్ ఎంత కాలపరిమితిలోపు నిర్ణయం తీసుకోవాలి? అనేది రాజ్యాంగంలో లేదు. ఒక వేళ సుప్రీంకోర్టు ఈ కాలపరిమితిని నిర్దేశిస్తే, అది రాజ్యాంగ సవరణకు సమానం అవుతుంది. కానీ కోర్టు అలా చేయడానికి వీలులేదు. ఇది పార్లమెంట్‌కు మాత్రమే ఉన్న అధికారం.సుప్రీంకోర్టు ఆ అధికారం లేదు! సుప్రీంకోర్టు తమిళనాడు, కేరళ సమస్యలు భిన్నమైనవని ఆయన అన్నారు. ఏదేమైనా ఈ అంశాన్ని రాజ్యాంగ ధర్మాసనం పరిశీలనకు పంపించకపోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు."రాజ్యాంగ సవరణలు న్యాయవ్యవస్థ చేస్తుంటే, శాసన సభ, పార్లమెంట్‌లు ఎందుకు? ఇలాంటి అంశాల్లో సవరణలు చేయాలంటే పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉండాలి. అలాంటిది ఇద్దరు న్యాయమూర్తులకు రాజ్యాంగాన్ని మార్చేంత అధికారం ఉంటుందా? ఇది పూర్తిగా న్యాయపరమైన అతిక్రమణ. కోర్టు తీర్పుల్లో జాప్యం ఎందుకు? బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. కానీ అది కేవలం కార్యనిర్వహక వర్గానికి మాత్రమే పరిమితమైంది కాదు. హైకోర్టులు, సుప్రీంకోర్టులు ఏళ్ల తరబడి కేసులు పెండింగ్‌లో ఉంటున్నాయి. న్యాయమూర్తుల వద్ద ఈ జాప్యాలకు తగిన కారణాలు ఉన్నట్లే, గవర్నర్‌లకు కూడా తగిన కారణాలు ఉంటాయి. దానిని అందరూ అంగీకరించాల్సిందే అని అర్లేకర్ అన్నారు. గవర్నర్లు బిల్లులు ఆమోదించడానికి తగిన కాలపరిమితి ఉండాలని ప్రజలు భావిస్తే, దానిని పార్లమెంట్‌లో చర్చించి, తరువాత మాత్రమే అమలు చేయాలని ఆర్లేకర్ అన్నారు.ఇది చారిత్రాత్మకం. మరోవైపు రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు చర్య తీసుకోవడానికి గడువువిధిస్తూ సుప్రీంకోర్ట్ ఆదేశించడాన్ని రాజ్యసభ ఎంపీ కబిల్ సిబల్ సమర్థించారు. సుప్రీం తీర్పు సమాఖ్యవాదానికి ఎంతో మంచిదని, చరిత్రాత్మక తీర్పు అని కొనియాడారు. సుప్రీంకోర్ట్ తాజాతీర్పుతో, డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి అది పెద్దవిజయం లభించింది. దేశంలో మొదటిసారి గవర్నర్ ఆమోదం లేకుండానే 10 బిల్లులు చట్టంగా మారాయి.

# 21న భారత్‌కు అమెరికా ఉపాధ్యక్షుడు రాక

### ఆయనతోపాటే ఎన్ఎస్ఎ మైఖేల్ వాల్జ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు మైఖేల్ వాల్జ్ ఈనెల 21న భారత్‌కు రానున్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పలుదేశాలపై ప్రతీకార సుంకాలు విధించి, వాణిజ్య యుద్ధం ప్రారంభించిన నేపథ్యంలో, ఈ ఇరువురు నేతలు భారత్‌కు రానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాన్స్‌కు మోదీ విందు ఏర్పాటుచేస్తారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ ఇద్దరూ వేర్వేరుగా భారత్‌లో పర్యటించనున్నట్లు అమెరికా వర్గాలు చెబుతున్నాయి. వాన్స్ తన కుటుంబంతో కలిసి ప్రైవేట్‌గా భారత్‌లో పర్యటన చేయనున్నారు. వాన్స్ భార్య చిలుకూరి ఉష తెలుగు మూలాలున్న అమెరికన్. ఆమె ప్రస్తుతం అమెరికన్ సెకండ్ లేడీగా ఉన్నారు. వారు తమ పిల్లలతో కలిసి వేసవి కాలంలో సిమ్లా, హైదరాబాద్, జైపూర్, దిల్లీలో పర్యటించనున్నారని సమాచారం. అయితే వాన్స్‌ది ప్రైవేట్ పర్యటన అయినప్పటికీ భారత ప్రధాని నరేంద్ర మోదీ, వారిని విందుకు ఆహ్వానించే అవకాశం ఉందని సమాచారం. 21నుంచి 23 వరకూ వాల్జ్‌ది మాత్రం పూర్తిగా అధికారిక పర్యటన ఆయన ప్రధాని మోదీతో కలిసి ఇండో పసిఫిక్ భద్రతతో సహా పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. అలాగే హై టెక్నాలజీ, ఖనిజాలు, ఎగుమతులు మొదలైన రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. ఈనెల 22 నుంచి రెండు రోజుల పర్యటన కోసం వాన్స్, వాల్జ్ ఇద్దరూ సౌదీ అరేబియాకు వెళ్లనున్నారు. అయితే అంతకు ముందే వారిద్దరూ భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉంది. వాల్జ్ ఎన్ఎస్ఏ అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌లతోనూ చర్చలు జరిపే అవకాశం ఉంది. భారత్‌పై టారిఫ్‌ల భారం తగ్గిస్తారా?డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా మిగతా దేశాలన్నింటికీ 90 రోజుల పాటు టారిఫ్ రిలీఫ్ ప్రకటించారు. దీనితో అప్పటి వరకు భారీ నష్టాల్లో మునిగిపోయిన స్టాక్ మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. అయితే ఇదే సమయంలో చైనా, అగ్రరాజ్యం అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించి వాణిజ్య యుద్ధాన్ని మరింత ఉధృతం చేసింది. ఈ నేపథ్యంలో భారత్ పర్యటనకు వాన్స్, వాల్జ్‌లు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. బహుశా వాణిజ్య సుంకాల విషయంలో వీరు కీలక చర్చలు జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది.

## అణుఒప్పందంపై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, అమెరికా అడుగులు



**టెహ్రాన్, ఏప్రిల్ 12:** అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలకు తాను సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి ట్రంప్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో న్యూక్లియర్ డీల్‌పై పరోక్ష చర్చల దిశగా ఇరాన్, యుఎస్ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తన అణు కార్యక్రమంపై అమెరికాతో న్యాయమైన ఒప్పందం చేసుకోవడానికే ఎదురుచూస్తోందని.. ఖమేనీ సన్నిహితుడు అలీ షమ్ఖానీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. కెమెరాల ముందు మాట్లాడుతూ, అందరికీ ప్రదర్శనలు ఇవ్వడానికి బదులు టెహ్రాన్ నిజమైన, న్యాయమైన ఒప్పందాన్ని కోరుతోందని ఆయన అన్నారు. ఇందుకు ముఖ్యమైన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అమెరికాతో పరోక్ష చర్చల కోసం మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఇరాన్ తమ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిని ఒమన్‌కు పంపుతున్నట్లు షమ్ఖానీ వెల్లడించారు. ఈ విషయంలో వాషింగ్టన్ అసంబద్ధమైన డిమాండ్లను, సమస్యలు లేవనెత్త కుండా అనుకూలంగా వ్యవహరిస్తే.. అగ్ర రాజ్యంతో కొత్త అణు ఒప్పందాన్ని కుదు ర్చుకునే అవకాశం ఉందన్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం టెహ్రాన్ అణు కార్యక్ర మంపై ఒప్పందం కుదుర్చుకునే లక్ష్యంతో ఇరాన్, అమెరికా శనివారం ఒమన్‌లో దౌత్యపరమైన చర్చ లు జరపనున్నాయి. ఈ చర్చలకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి, అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ నాయకత్వం వహించను న్నారు. ఈ నేపథ్యంలో అలీ షమ్ఖానీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అణు ఒప్పందం విషయంలో ఇరాన్ తమతో ప్రత్యక్ష చర్చలకు రావాలని అమెరికా కోరుతుండగా.. పరోక్ష చర్చలైతేనే తాము ముందుకు వస్తామని ఖమేనీ స్పష్టం చేశారు. అయితే ఈ చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సైనిక చర్యలుతీసుకోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇక ఇరాన్‌తో గతంలో అణు ఒప్పందం చేసుకున్న అమెరికా2018లో ట్రంప్ హయాంలోనే దాని నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

## పపువా న్యూగినియాలో భూకంపం: రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.2

**పోర్ట్‌మోర్స్‌బే, ఏప్రిల్ 12:** పపువా న్యూగినియాలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.2గా నమోదైంది. శనివారం కోకోపో పట్టణానికి 115 కి.మీ. దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. దాదాపు ఒక నిమిషం పాటు భూమి కంపించిందని స్థానికంగా ఉన్న ఒక రిసార్ట్ నిర్వాహకుడు తెలిపారు. అయితే, తాజా భూకంపం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలుస్తోంది. పపువా న్యూ గినియాలో భూకంపాలు సర్వసాధారణమే. అయినప్పటికీ ఈ ప్రకృతి విపత్తు కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇక, ఇటీవల మయన్మార్, థాయ్‌లాండ్‌లలో 7.7 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన సంగతి తెలిసిందే. దీని కారణంగా ఒక్క మయన్మార్‌లోనే మూడువేల మందికిపైగా చనిపోయారు. వేల సంఖ్యలో గాయపడగా పలువురు గల్లంతయ్యారు.

## పాకిస్తాన్‌లో భూకంపం: జమ్ముకాశ్మీర్‌లోను ప్రకంపనలు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 12:** పొరుగుదేశం పాకిస్థాన్ లో భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. పాక్ రాజధాని ఇస్లామాబాద్ సమీపంలో శనివారం మధ్యాహ్నం 1 గంట స్థానిక కాలమానం ప్రకారం సమయంలో భూ ప్రకంపనలు నమోదైనట్లు తెలిపింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి జమ్ముకశ్మీర్‌లోనూ భూమి కంపించింది.



# ముగ్గురు మృతి, 110 మంది అరెస్టు



**కోల్‌కత్తా, ఏప్రిల్ 11:** వక్ఫ్ (సవరణ) చట్టంకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్‌లో మళ్లీ హింస చెలరేగింది. శుక్రవారం నుంచి కొనసాగుతున్న నిరసనలు మళ్లీ హింసాత్మకంగా మారాయి. శనివారం మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి రోడ్లను దిగ్బంధించారు. ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై నిరసనకారులు రాళ్లు రువ్వడంతో పరిస్థితి హింసాత్మకంగా మారింది. నిరసనలు ఉద్రిక్తతలకు దారితీసిన సంఘటనల్లో ఇప్పటివరకూ ముగ్గురు చనిపోయారని పోలీసులు ప్రకటించారు. ఘర్షణల్లో ఇద్దరు మృతిచెందగా కాల్పుల్లో మరొకరు మృతి చెందారని తెలిపారు. ఆందోళన కారులను అదుపు చేసేందుకు పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ హింసకు కారణమైన 110 మందికిపైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితి ఇప్పటికీ ఉద్రిక్తంగానే ఉందని, హింసాత్మక చర్యలు నెలకొంటున్న నేపథ్యంలో ముర్షిదాబాద్ జిల్లాలో పలు నిషేధాజ్ఞలు విధించామని, ఇంటర్నెట్ సేవలను నిలిపివేశామని అధికారులు తెలిపారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వ్యాప్తిచేస్తున్న వదంతులను పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఘర్షణల్లో గాయపడిన 10 మంది పోలీసులు ఓ యువకుడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిందని, ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని, అయితే పశ్చిమబెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇటీవల ప్రకటించారు. మైనారిటీలు, వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. ఒకప్పుడు బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం కలిసి ఉండేవని, తర్వాత విభజన జరిగిందని అన్నారు. ఇక్కడే ఉండిపోయిన మైనారిటీలకు రక్షణ కల్పించడం మన బాధ్యతని, తాను ఉన్నంతకాలం వారిని, వారి ఆస్తులను రక్షిస్తానని చెప్పారు. కాగా, తాజాగా చోటుచేసుకున్న నిరసనలపై బెంగాల్‌లోని ప్రతిపక్ష బీజేపీ స్పందించింది. పరిస్థితిని అదుపు చేయడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విమర్శలు గుప్పించింది. దీన్ని అదుపులోకి తీసుకురావడానికి అవసరమైతే కేంద్రం సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని, సమాజంలోని ఇతర వర్గాల్లో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి దుష్టశక్తులు చేస్తున్న ప్రయత్నమని మండిపడింది.

## చట్టంచేసిన కేంద్రాన్నే ప్రశ్నించండి

### వక్ఫ్‌చట్టం బెంగాల్‌లో అమలుచేయం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 12:** వక్ఫ్‌చట్టం అమలు పరంగా పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి తన వైఖరిని స్పష్టంచేసారు. బెంగాల్‌లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగిన నేపథ్యంలో ఈస్పందన వచ్చింది. వక్ఫ్‌చట్టం మంగళవారంనుంచి అమ లులోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర మైనార్టీ వ్యవహారాలశాఖ నోటిఫికేషన్‌జారీచేసింది. దీనితో శనివారం బెంగాల్‌లోని ముర్షిదాబాద్, మాల్డా, సౌత్ 24 పరగణాలు, హుగ్లీజిల్లాల్లో నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిరోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులుచేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీనితో 110 మందికిపైగా నిరసనకారులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇంటర్నెట్‌సేవలు నిలిపివేసారు. ఈక్రమంలో మమతా ఎక్స్‌వేదికగా స్పందించారు. ప్రతిజీవితంఎంతో విలువైందని రాజకీయాలకోసం అల్లర్లకు పాల్పడవద్దని అలాంటి వారు సమాజానికే ప్రమాదకారులని అన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధికోసం మతాన్ని దుర్వినియోగంచేసేప్రయత్నాలుచేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగిపోవద్దని పిలుపునిచ్చారు. మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్య అని శాంతిసామరాస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. మీరంతా వ్యతిరేకిస్తున్న చట్టం చేసింది మేం కాదని, కేంద్రం అని మీకు కావాల్సిన సమాధానాలు అడగాల్సింది కేంద్రాన్ని అని స్పష్టంచేసారు. ఆ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయబోం అని సీఎం స్పష్టంచేసారు.



## కథక్ కళాకారిణి కుముదిని కన్నుమూత

**అహ్మదాబాద్, ఏప్రిల్ 12:** ప్రముఖ కథక్ కళాకారిణి కుముదుని లఖియా 95వ ఏట కన్నుమూసారు. శనివారం ఉదయం అహ్మదాబాద్‌లో ఆమె తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుముదుని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో 1930లో జన్మించారు. ఈ నృత్యకళా రూపాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 1967లో అహ్మదాబాద్‌లో కదంబ సెంటర్‌ఫర్ డ్యాన్స్ సంస్థను స్థాపించారు. ఇందులో ఆమెచేసిన కృషికిగాను 2025లో భారత ప్రభుత్వం ఆమెకు పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించింది. అంతకుముందే పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డునుకూడా అందుకున్నారు.

## స్యూట్‌కేస్‌లో గర్ల్‌ఫ్రెండ్: జిందాల్ వర్సిటీ విద్యార్థి సాహసకృత్యం



**సోనిపట్(హర్యానా), ఏప్రిల్ 12:** ప్రేమించిన అమ్మాయిని కలవానుకున్న ఒక విద్యార్థి పెద్ద సాహసం చేసాడు. తన గర్ల్‌ఫ్రెండ్‌ను ఎవరికీ తెలియకుండా సూట్‌కేస్‌లో కూర్చోబెట్టి బాయ్స్ హాస్టల్‌కు తీసుకెళ్లడానికి ప్రయత్నించాడు. అయితే యాజమాన్యానికి అనుమానం వచ్చి సూట్‌కేస్ తెరవడంతో అసలు విషయం బయటపడింది. హర్యానాలోని సోనిపట్‌లో ఉన్న జిందాల్ యూని వర్సిటీకి చెందిన ఒక విద్యార్థి పెద్దసూట్‌కేస్‌తో హాస్టల్‌లోకి వచ్చాడు. అందులో ఏమున్నాయని సిబ్బంది అడిగితే దుస్తులు, వస్తువులు ఉన్నట్లు తెలిపాడు. ఆతడి తీరుపై అనుమానం వచ్చిన హాస్టల్ గార్డులు సూట్‌కేస్ తెరవాలనికోరగా నిరాకరించాడు. దీనితో వారు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి సూట్‌కేస్‌ను తెరిస్తే అందులోంచి ఒక అమ్మాయి బయటకు రావడంతో అవాక్కయ్యారు. ఈ సంఘటన మొత్తం మరో విద్యార్థి విడియోతీసి నెట్‌లో అప్‌లోడ్‌చేయడంతో వైరల్ అయింది. ఈ మధ్య సూట్‌కేసులు కూడా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయంటూ నెటిజన్లు ఛలోక్తులు విసురుతున్నారు.

NCHMCT
NATIONAL COUNCIL FOR HOTEL MANAGEMENT AND CATERING TECHNOLOGY
(MINISTRY OF TOURISM, GOVT. OF INDIA)
In collaboration with
JAWAHARLAL NEHRU UNIVERSITY, DELHI

Inviting online applications from Hospitality Graduates/Graduates in any stream from recognized Universities for admission to
2-Years (4 Semesters) M.Sc. Hospitality Administration (2025-27 Batch)
(Degree awarded by Jawaharlal Nehru University, Delhi)

M.Sc. (Hospitality Administration)
JEE 2025
(online entrance test) For Hospitality Graduates/Graduates in any stream from recognized Universities
LAST DATE FOR REGISTRATION: 16.05.2025
DATE OF EXAMINATION: 24.05.20255

M.Sc. (Hospitality Administration)
Direct Admission
(Relaxation from appearing in M.Sc. JEE)
For candidates having two-years or more work experience in hotels (3 star and above) and graduation in Hotel Management/Hotel Administration Hospitality Management/Hospitality Administration from recognized University
LAST DATE FOR REGISTRATION: 07.05.2025

- Offered at the following Central Institutes of Hotel Management affiliated with NCHMCT: (1) NCHM-IH, Noida; (2) Bengaluru; (3) Bhopal; (4) Bhubaneswar; (5) Chandigarh; (6) Chennai; (7) Delhi (Pusa); (8) Gandhinagar; (9) Guwahati; (10) Gwalior; (11) Hajipur; (12) Hyderabad; (13) Jaipur; (14) Kolkata; (15) Lucknow; (16) Mumbai; (17) Shimla & (18) Trivandrum.
- Full time, regular, job oriented program that equips candidates with knowledge, analytical ability, managerial capacity building and exposure of Hospitality Industry.
- Excellent placement record.
- There is no age bar for admission.
- IHMs under NCHMCT, Govt. of India ranked as the Best Hospitality and Hotel Management Schools in India and 12th in the world by CEO World, USA in 2004.
- For Information Brochure and Online Application, log in to https://nchm.gov.in/

B.Sc. HHA
Collaborative UG Degree Program offered jointly by NCHMCT & Jawaharlal Nehru University, Delhi
For filling up of residual vacancies in all IHMs, candidates may register at: https://nchm.gov.in/
Eligibility - 12th pass or its equivalent from a recognized Board/Institution with English as one of the subjects.
Contact: NCHMCT, A-34, Sector 62, Noida, e-mail: jeenchm@gmail.com Helpline: 18001803151

# గులాబి జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష

## 27న బిఆర్ఎస్ రజతోత్సవ సభ

## ఢిల్లీ పార్టీలు రెండు ఒక్కటే

## ఒక్కటి చెప్పులు మోసే పార్టీ.. మరొకటి సంచులు మోసేది

**కరీంనగర్, ప్రభాతవార్త:** ఢిల్లీ పార్టీలు రెండు ఒక్కటే, అందులో ఒకటి సంచులు మోసే పార్టీ మరొక్కటి చెప్పులు మోసే పార్టీ అని మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సంచలన వాఖ్యలు చేశారు. ఆ రెండు పార్టీల వల్ల తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందన్నారు.. శనివారం కరీంనగర్ లో ఆయన పర్యటించారు. మొదటగా కరీంనగర్ నగరంలోని బొమ్మకల్లో గల చల్మెడ ఆనందరావు ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్య క్రమంలో పాల్గొన్నారు. అనంతరం చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మిట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. గులాబి జెండనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.. అందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.. ఈ సభ తర్వాత అనేక కార్యక్రమాలు రాష్ట్రంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పార్టీ అద్యక్షుడినీ ఎన్నిక ఉంటుందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో ఉన్న అన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాల్లో ప్రతి నియోజక వర్గం నుంచి ఎంపిక చేసిన వంద మందికి శిక్షణ ఇస్తామన్నారు.. క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

సభ్యత్వాల నమోదు కార్యక్రమం డిజిటల్ పద్ధతిలో ఉంటుందన్నారు... విజయవంతంగా 24 సంవత్సరాలు నుంచి కొనసాగుతున్న పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు. ప్రాంతీయ పార్టీకి మంచి గుర్తింపు వచ్చింది..సభ పర్మిషన్ కోసం అప్లై చేశాము, తప్పకుండా పర్మిషన్ వస్తుందన్నారు. 60 లక్షల సభ్యత్వాలు కలిగి ఉన్న పార్టీ అని తెలిపారు. లక్షలాదిగా సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివస్తారనీ అందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు...

గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో హంగామా చేసిన ఢిల్లి పార్టీలు ఇప్పుడు జట్టు కట్టాయా అని ప్రశ్నించారు.. గతంలో ఉన్న దర్యాప్తు సంస్థలు ఏం అయ్యాయి అని అడిగారు..

ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్, సతీష్ బాబు, పుట్ట మధు, రసమయి బాలకిషన్, రవి శంకర్, జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ రావు, చల్మెడ కళాశాల చైర్మన్ లక్ష్మీ న్రనరసింహారావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు



విద్యార్థులకు అవార్డులను అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

# విద్యతో ఏదైనా సాధించవచ్చు

## కళాశాల స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**చౌటుప్పల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించినట్లైతే ఎంతటి అసాధ్యానైనా సుసాధ్యం చేసి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్టుదేవ్ వర్మ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని అశోకా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్నాతకోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీజీడీఎం విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఎ.హైందవి(2022), ఎస్.శివానీ(2023), పి.హైమావతి (2024), రికితా నితిస్కులకర్ణి(2024)లు ఎఐడిఎస్ విభాగాల్లో బంగారు పతకాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్నాతకోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. లీడర్ అనే పదంతో అబ్యాసం, నీతి, అనుకూలత, దృఢ సంకల్పం, సహానుభూతి, బాధ్యత అనే బావజాలంతో సుందర్ పిచ్చై, ఇంద్రానూయి, నారాయణమూర్తి లాంటి నాయకులను ఈ సందర్భంగా ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల కృషి, గురువుల మద్దతు, కుటుంబ సభ్యుల ప్రేమతో కలిసి సాధించిన విజయమని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యలో నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు తమ మేధస్సు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అశోక్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య అకాడమీ కొత్త టెస్ట్ ప్రిపరేషన్ సెంటర్ ప్రారంభం

## హైదరాబాద్ సుచిత్రలో ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద




**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** విద్యారంగంలో సంచలన విజయాలు అందుకుంటూ 40 సంవత్సరాలుగా ఎదురులేని విద్యాసంస్థగా ఎందరో ఇంజనీర్లను, డాక్టర్లను జాతికి అందించిన ఘనచరిత్రతో ఇప్పుడు ఐఐటి-జేఇఇ, నీట్ విజయాలే లక్ష్యంగా శ్రీచైతన్య అకాడమీ సరికొత్త ప్రణాళికలతో దూసుకుపోతోంది. అందులో భాగంగా శ్రీచైతన్య అకాడమీ కొత్త టెస్ట్ ప్రిపరేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లోని సుచిత్రలో ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ ప్రారంభించారు. ఈ కేంద్రం జేఇఇ మెయిన్, జేఇఇ అడ్వాన్స్డ్, నీట్ వంటి పోటీ పరీక్షలకు ఉన్నత నాణ్యతైన ప్రిపరేషన్‌ను అందించే లక్ష్యంతో ప్రారంభించబడింది. ఇది నగరంలో 7వ కేంద్రంగా, అభ్యాసకులకు ప్రపంచ స్థాయి మార్గదర్శకత్వం, వనరులు స్థానికంగా అందించడానికి మరో మైలురాయిగా నిలుస్తుంది. శ్రీచైతన్య విద్యాసంస్థల సిఈవో మరియు డైరక్టర్ సుష్మా బొప్పన మాట్లాడుతూ... శ్రీచైతన్య 40 సంవత్సరాలుగా ఆశావహుల విద్యా కలలను సాకారం చేసుకునే దిశగా కృషి చేస్తోంది. 2023లో జేఇఇ మెయిన్, జేఇఇ అడ్వాన్స్‌డ్ నీట్‌లలో ఏఐఆర్-1లను సాధించడం ద్వారా మేము చారిత్రాత్మక విజయాన్ని సాధించాము. మా శాశ్వత లక్ష్యానికి అనుగుణంగా ఐఐటి-జేఇఇ, నీట్ వంటి పరీక్షలలో రాణించడానికి మార్గదర్శకత్వం కోరుకునే ప్రతి అభ్యాసకుడికి వారి నేపథ్యంతో సంబంధం లేకుండా వారికి అవసరమైన మద్దతు లభించేలా చూసుకోవడానికి మేము హైదరాబాద్‌లో టెస్ట్ ప్రిపరేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నాము. అభ్యాసకులు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పుడు, సంక్లిష్ట భావనలను నేర్చుకోవడంలో వారు ఇబ్బందులను ఎదుర్కోరు. ఈ విస్తరణ డైనమిక్ అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం, అభ్యాసకుల విజయానికి మా నిబద్ధతను బలోపేతం చేయడం, హైదరాబాద్ విద్యా దృశ్యానికి ప్రగతిశీల భవిష్యత్తును రూపొందించడం అనే మా దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. ఇన్ఫినిటీ లెర్న్ వ్యవస్థాపక సిఈవో ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ.. తమ నిరూపిత బోధనా విధానం, అత్యాధునిక సాంకేతికతతో, ప్రతి అభ్యాసకుడి కలలను సాకారం చేసేందుకు సహాయం చేస్తుందన్నారు. తమ మిశ్రమ అభ్యాస పద్దతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో, అభ్యాసకులు ఉత్తమమైన ఫలితాలను సాధించగలుగుతారని చెప్పారు.

# జైలు నుంచి విడుదలైన హెచ్‌సియు విద్యార్థి నవీన్ ఎర్రం

## స్వాగతం పలికిన విద్యార్థులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కంచ గచ్చిబౌలిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకోవడంతో పాటు విద్యార్థులతో కలిసి ఉద్యమించిన కేసులో అరెస్టయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నవీన్ ఎర్రం శనివారం జైలు నుంచి విడుదలయ్యారు. గత 12 రోజుల పాటు జైలులో ఉన్న నవీన్‌కు ఏప్రిల్ 10వ తేదీన హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శనివారం ఉదయం నవీన్‌ను విడుదల చేశారు. ఈమేరకు జైలు నుంచి విడుదలైన నవీన్‌కు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు స్వాగతం పలికారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో నవీన్‌కు స్వాగతం పలికిన అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి యూనివర్సిటీకి వెళ్లిన విద్యార్థులు సాయంత్రం ర్యాలీ నిర్వహించేందుకు ప్రయత్నించారు. వర్సిటీ ప్రధాన గేటు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడిస్తామని విద్యార్థులు మొదట ప్రకటించినా, రాత్రి వరకు సమావేశం నిర్వహించలేదు. నవీన్ ఎర్రం విడుదలపై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు వర్సిటీ భూముల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని కంచె గచిబౌలి సర్వే నెంబరు 25లో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూముల వేలానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధం కావడం, ఇందులో భాగంగా జెసిబిలతో పనులు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఆందోళన చేపట్టిన విద్యార్థులు ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకున్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ చదువుతున్న నవీన్ ఎర్రం సైతం విద్యార్థుల ఆందోళనలో ముందుండి పాల్గొన్నారు. మార్చి 30వ తేదీన టిజిఐఐసి ఆధ్వర్యంలో కంచ గచ్చిబౌలి భూముల్లో చేపడుతున్న పనులను నవీన్ ఆధ్వర్యంలో అడ్డుకోవడంతో పాటు జెసిబి పనులకు అడ్డుతగిలారు.



వర్సిటీ విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నవీన్ ఎర్రం

ఈ విషయమై గచ్చిబౌలి పోలీసులు నవీన్‌తో పాటు పలువురు విద్యార్థుల మీద కేసు నమోదు చేయడంతో ఇద్దరు విద్యార్థులు జైలుకు వెళ్లారు. మిగిలిన విద్యార్థులు విడుదల కాగా, నవీన్ మాత్రం గత 12 రోజులుగా జైలులోనే ఉన్నాడు. కాగా హైకోర్టు నవీన్‌కు బెయిలు మంజూరు చేస్తూ ఏప్రిల్ 10వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ద్రవపత్రాల పరిశీలన అనంతరం శనివారం తెల్లవారు జామున నవీన్ జైలు నుంచి విడుదలయ్యాడు.

నవీన్ విడుదలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం హర్షం వ్యక్తం చేసింది. సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు తెలిపారు.

# ఎపి ఇంటర్ ఫలితాల్లో నారాయణ రికార్డ్!

## జూనియర్ ఎంపిసిలో స్టేట్‌ఫస్ట్ మార్క్ సాధించింది ఒక్కరే



**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్-2025 ఫలితాల్లో నారాయణ రికార్డుల మోత మోగిం చింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపుల్లో స్టేట్ టాప్ మార్కులతో అదరగొట్టింది. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకి గాను స్టేట్ ఫస్ట్ మార్క్ 468తో ఒకరు, 467 మార్కులు పైన 8 మంది, 466 మార్కుల పైన 55 మంది సాధించగా 465 మార్కులు ఆపైన 293 మంది, 460 మార్కులు ఆపైన 2761 మందితో ఏ ఇతర విద్యాసంస్థ సాధించలేని అత్యున్నత ఫలితాలు నారాయణ సొంతం చేసుకుంది. అలాగే జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకుగాను నలుగురు విద్యార్థులు 436 మార్కులు, 27 మంది 435 మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు గాను ముగ్గురు విద్యార్థులు 992 మార్కులు, 39 మంది 990 మార్కులు, 93 మంది 989 మార్కులు, 181 మంది 988 మార్కులు, 278 మంది 987 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో టాప్ మార్కు 992 కాగా అన్ని విభాగంలో అత్యధిక మార్కులలో 22 ఫలితాలు నారాయణ విద్యార్థులే సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూరనారాయణ, పి శరణి నారాయణ పేర్కొన్నారు. ఏ విధంగా చూసినా ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇటువంటి ఫలితాలు సాధించలేదని వారు పేర్కొన్నారు.




హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# మల్లికార్జునస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నంద

**కొమురవెల్లి, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని హై కోర్టు న్యాయమూర్తి సురేపల్లి నంద శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రంలో ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షులు శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్‌కు చివరి సిఎం రేవంత్‌రెడ్డియే

## తెలంగాణలో ప్రజాదరణ కోల్పోయిన సర్కారు

## చేసింది చెప్పేందుకే గావ్ చలో.. బస్తీ చలో : మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** పదేళ్లుగా కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించేందుకు గావ్ చలో..బస్తీ చలో..అనే కార్యక్రమం చేపట్టామని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 16,31,32వ వార్డులో శనివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతో పథకాలు అమలుచేస్తూ తామే చేస్తున్నట్లు రాష్ట్ర సర్కారు గొప్పలు చెప్పుకుంటుందన్నారు. పేదలకు అందించే రేషన్ బియ్యం, గ్యాస్‌సబ్సిడి, మం దులు ఇలా ప్రతి దాంట్లో కేంద్ర ప్రభుత్వ వాట ఉందన్నారు. దేశాన్ని ప్రపంచానికే ఆదర్శంగా నిలుపడానికి కృషిచేస్తున్న ప్రధాని మోడీకి అండగా నిలువాలన్నారు. రాష్ట్రంలో బిజెపికి 8 మంది ఎంపిలు, 8మంది ఎమ్మెల్యేలే, మరో ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు ప్రజాదరణ పూర్తి కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు చిట్టచివరి సిఎం రేవంత్‌రెడ్డియేనని తెలిపారు.

# ఎపి ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య స్టేట్ టాప్ మార్కులు



**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన ఇంటర్మీడి యేట్-2025 ఫలితాల్లో.... జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 467 మార్కులతో ఇద్దరికి స్టేట్ టాప్ మార్క్, బైపిసిలో 437 మార్కులతో స్టేట్ ఫస్ట్ మార్క్, సీనియర్ ఇంటర్ ఎంపిసిలో 992 మార్కులతో ముగ్గురికి స్టేట్ ఫస్ట్ మార్క్, బైపిసిలో 992 మార్కులతో స్టేట్ టాప్ మార్క్ శ్రీచైతన్య విద్యార్థులే. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకుగాను బుక్కె యశ్వంత్ నాయక్ 467 స్టేట్ టాప్ మార్క్, ముద్రు వినుత్న 467 స్టేట్ టాప్ మార్కుతో పాటు 466 మార్కులకు గాను చల్లా లేఖన 437 స్టేట్ ఫస్ట్ మార్క్‌తోపాటు 436 మార్కులు ఆపైన 16 మంది, 435 ఆపైన 109 మంది, 430 ఆపైన 834 మంది, శ్రీచైతన్య విద్యార్థులే. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకుగానూ ఎంపిసిలో కంచన మానస, గంగవరం లహరి, కురందాసు శ్రీజ 992 మార్కులతో ముగ్గురికి స్టేట్ ఫస్ట్ మార్క్ సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో షేక్ తబస్సుమ్ 992 మార్కులతో స్టేట్ టాప్ మార్క్ సాధించింది. సీనియర్ ఇంటర్‌లో 992 మార్కులు ఆపైన నలుగురు, 991 మార్కులు ఆపైన 17 మంది, 990 మార్కులు ఆపైన 45 మంది, 985 మార్కులు ఆపైన 625 మంది, 980 మార్కులు ఆపైన 1800 మంది, సీనియర్ ఇంటర్‌లో 900 మార్కులు ఆపైన 24331 మంది శ్రీచైతన్య విద్యార్థులు సాధించారు.

ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ మాట్లాడుతూ.. శ్రీచైతన్య సృష్టించిన పటిష్టమైన ప్రోగ్రాములు, సరైన ప్రణాళిక, అగ్రశ్రేణి ఆధ్యాపకుల శిక్షణతో, ఇంటర్మీడియేట్‌లో సబ్జెక్ట్స్‌పై మా విద్యార్థులకు కాన్సెప్ట్యువలా పట్టు సాధించడంతో రేపు రాబోయే జేఇఇ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్‌లలో అత్యధిక ర్యాంకులు మా విద్యార్థులు సాధిస్తారనే నమ్మకం ఏర్పడిందని అన్నారు. రాబోయే రిజల్ట్స్ అన్నీ శ్రీచైతన్యవే అనే నమ్మకం మాకుందని అన్నారు. అదేవిధంగా 2023వ సంవత్సరం ఐఐటి-జేఇఇ, నీట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నంబర్ వన్ హ్యాట్రిక్ ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్ బ్రేక్ చేసి తమ సత్తా చాటుకున్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, మా విద్యాసంస్థపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులను, దోహదపడిన ఆధ్యాపక. అద్యాపకేతర బృందాన్ని, శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మశ్రీ బొప్పన అభినందించారు.



శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో ప్రతిభావంతులకు ఉగాది అవార్డులు ప్రదానం చేస్తున్న మండలి బుద్ధప్రసాద్

# దేశ సేవలో త్యాగాలు చేసిన తెలుగువారికి తగిన గుర్తింపు రాలేదు

## ఎపి శాసనసభ సభ్యుడు మండలి బుద్దప్రసాద్

## వేడుకగా 53 మంది ప్రతిభావంతులకు ఉగాది అవార్డులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** దేశ సేవలో త్యాగాలు చేసిన తెలుగువారికి తగిన గుర్తింపు రాలేదని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు మండలి బుద్ధప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. వంశీ ఇంటర్నేషనల్ నిర్వాహణలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై భిన్న రంగాలకు చెందిన పన్నెండు దేశాలనుంచి హాజరైన భిన్న రంగాలకు చెందిన ప్రతిభావంతులకు ఉగాది అవార్డ్స్ ప్రదానోత్సవం గొప్ప వేడుక గా నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ రామరాజు నిర్వాహణలో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ సభ్యుడు మండలి బుధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారు తమ వారి గొప్పతనం గుర్తించరు అన్నారు స్వాతంత్ర్య ఉద్యమంలో త్యాగాలు చేసిన వారు ఎక్కువగా తెలుగువారే నని చెప్పారు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను స్మరించుకునే వారే నేడు లేరని అవేదన వ్యక్తం చేశారు వంశీ సంస్థ విదేశాలలో వున్న మహోన్నతులు ఇన వివిధ రంగాల ప్రముఖులు ఏభై మూడు మందినీ సత్కరించి తెలుగుజాతి ప్రతిష్ఠ చాటారుని పేర్కొన్నారు. విఖ్యాత వైద్యుడు డాక్టర్ కాకర్ల సుబ్బారావు పేరిట కిమ్స్ డైరెక్టర్ బొల్లినేని కృష్ణయ్య ఏర్పరచిన అవార్డు ను ప్రఖ్యాత న్యూరోలజిస్ట్ డాక్టర్ మోహన్ దాసు కు పింగళి వెంకయ్య అవార్డు ను పూర్వ ప్రధాని పి. వి సోదరుడు మనోహర రావు కు, నటుడు చంద్ర మోహన్ అవార్డు ను నటి కవిత తో పాటు ఇతర దేశాల తెలుగు ప్రముఖులకు బహుకరించారు. డాక్టర్ మోహన్ దాస్ తమ స్పందన తెలుపుతూ నిమ్స్ అభివృద్ధిలో కాకర్ల సుబ్బారావు విజన్ మరువలేమన్నారు. వైద్య రంగం లో అయన చేసిన కృషి విశేషం అని కొని యదారు అయన తనకు గురువు మార్గదర్శి అని అయన పేరిట అవార్డ్ అందుకోవటం గర్వంగావుందన్నారు. వేదికపై తెలుగువిశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య నిత్యానందరావు, దర్శకుడు రేలంగి నరసింహారావు. బొల్లినేని కృష్ణయ్య తదితరులు పాల్గొనగా వంశీరామరాజు కార్యక్రమం నిర్వహించారు.

# గుంట భూమి కబ్జాచేసినా గులాంగిరి చేస్తా.. లేకపోతే నువ్వుచేస్తావా!?



శనివారం జనగామలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఎమ్మెల్యే కడియం సవాల్

## అనుచిత పోస్టులు పెట్టేవారిని ఎవరినీ వదలను

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పదేపదే పార్టీ ఫిరాయింపులు, భూముల కబ్జాల విషయమై సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నాడని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపణలు, విమర్శలను ఈసందర్భంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అంటున్నాడని, ప్రస్తుతం పార్టీ ఫిరాయింపుల విషయం కోర్టులో ఉందని, సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బీఆర్ఎస్‌లో చేరారని ఈవిషయం పల్లాకు తెలియదా అని ప్రశ్నించారు. వేరేపార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అన్నారు. మీకు ఒకచట్టం వేరేవారికి మరొక చట్టమా, పార్టీ ఫిరాంపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి అసలు లేనేలేదన్నారు. కాగా, డాక్టర్ కడియం కావ్యకు బీ-ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారని, ఇది నిజమని నిరుపిస్తే తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా అని సవాల్‌చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎనిమిదివందల కోట్లు కాదు కదా ఎనిమిది పైసలు కూడా తేలేదు అంటున్నారని, మళ్లీ మరుసటి రోజే ఇవన్నీ మేము గతంలోనే తేవాలని అనుకున్నాం కానీ కడియం శ్రీహరే అడ్డుకున్నాడని అంటున్నారని ఇంతకన్నా సిగ్గుచేటు మాటలు ఇంకా ఏమైనా ఉంటాయా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎనిమిదివందలకోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచానని, ఆ పనులకు సంబంధించిన జీవోలు అవి ఎప్పుడు వచ్చాయో తేదీలతో సహా ముందున్నాయన్నారు. దేవునూరు అటవీశాఖ నోటిఫికేషన్‌లో లేని పట్టా భూములను రైతులకు చెందాలని కలెక్టర్‌ను కోరానని తెలిపారు. దీంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, కడియం శ్రీహరి అతడి కుటుంబ సభ్యులు దేవునూరు గుట్టలలో రెండువేల ఎకరాలను ఆక్రమించుకున్నాడని, మరొకరోజు బినామీ పేర్లతో యాభై ఎకరాలు పట్టా చేయించుకున్నాడని ఆరోపణలు చేయడం వారి సిగ్గుచేటు తనానికి నిదర్శనం అన్నారు. దీంతో దేవునూరు ఆటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జాచేసినా..“ నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామీ పేరుతో పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా..” లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాం గిరి చేయాలి” అంటూ సవాల్ చేశారు. ఈ సవాల్‌పై ఇంతవరకు కూడా స్పందించలేదని, తెలంగాణ చీము నెత్తురు ఉంటే నా సవాల్‌ను స్వీకరించాలని కడియం అన్నారు. అదీగాక బొచ్చు కుక్కను కాదు కాపలా కుక్కను అంటున్న పల్లా.. ఏదైనా కుక్క కుక్కే కదా అని విమర్శించారు. ఇప్పుడు ఈ బొచ్చు కుక్క కొన్ని పిచ్చికుక్కలను తయారు చేశాడని, ఆ పిచ్చికుక్కలతో సోషల్ మీడియాలో దుర్మార్గమైన పోస్టులు పెట్టిస్తున్నాడన్నారు. నా తల్లిపై పోస్టులు పెడుతున్నారని, మీకు తల్లి ఉంది కదా కన్నతల్లిపై కనీసం గౌరవం ఉండాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. తనపై అనుచిత పోస్టులు పెట్టేవారిని ఎవరినీ కూడా వదిలిపెట్టనన్నారు. నేను ఒక్క రూపాయి కాంట్రాక్టు కేసీఆర్ వద్ద తీసుకున్నట్లు నిరూపించాలని, పల్లా నువ్వు అధికారాన్ని అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించుకున్నావని, దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడుదామని, నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తానని, ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నేను నీలాగా హైదరాబాద్‌లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చిపోను అని, ఇప్పటికైనా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవని నిన్ను వదిలేస్తానని కడియం దుయ్యబట్టారు. సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



శనివారం 'ఫుడ్ ఏ ఫెయిర్' రెండో ఎడిషన్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

# మహిళల కోసం ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

**ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు.. గ్రామీణ మహిళలకు ప్రాధాన్యం : మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్ లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న 'ఫుడ్ ఏ ఫెయిర్' రెండో ఎడిషన్ బ్రోచర్‌ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటి, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 6800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, 'ఫుడ్ ఏ ఫెయిర్' నిర్వాహకులు శ్రీకాంత్, టిజి శ్రీకాంత్, విశాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు?

**శ్వేతపత్రం విడుదల చేయాలి: హరీశ్‌రావు డిమాండ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 11:** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా ? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**ఐసీఐసీఐ ప్రకటన ఇదీ..**

'మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొ రేషన్‌(టీఎస్ఐఐసీ) ఎటువంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చుకున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీఎస్ఐఐసీకి అకౌంటు బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.' అని స్పష్టం చేసింది.

# నష్టపోయిన పంటకు రూ.10 వేలు

**తెలంగాణ సర్కార్ నిర్ణయం**

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** తెలంగాణ ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం ఇవ్వనుంది. ఇందుకుగాను ఎకరానికి 10 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ విధంగా రాష్ట్రంలోని మొత్తం 20 వేల ఎకరాలకు 10 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం పంపిణీ చేయాల్సి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. దీని నిమిత్తం 20 కోట్ల నిధులు అవసరం అవుతాయని అంచనా వేసింది. కాగా ఈ యాసంగి సీజన్‌లో అకాల వర్షాలతో 8,408 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు రైతుల వారీగా నివేదిక అందింది. అయితే, ఈ నెల మూడో తేదీ నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వానలకు మరింత పంట నష్టం చోటుచేసుకుంది. దాదాపు 14,956 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం రాగా, రైతుల వారీగా సర్వే చేయాలని అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# మైనర్ బాలికపై వేధింపులు

**నిందితుడిపై పోక్సో కేసు నమోదు**

**వరంగల్ క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** వరంగల్ మిల్స్‌కాలనీ పరిధిలో ఓ మైనర్ బాలికను వేధించిన నేపథ్యంలో నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు. మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ జె. వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. శిరంగిరాజారాంతోటకు చెందిన కొండేటి ఆకాష్‌పై ఫోక్సో, నిందితునికి సహకరించిన తల్లిపై పలు సెక్షన్లతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. బాధితురాలు పాఠశాలకు వెళ్లే క్రమంలో, స్థానిక కాలనీలో అమ్మాయి ఒంటరిగా వెళ్లినప్పుడు వేధింపులకు గురిచేశారు. ఇటీవల అమ్మాయి ఎగ్జామ్స్‌కు వెళ్లే సమయంలో దాడి చేసినట్లు నిందితుని తల్లి సైతం కొడుకుతో కలిసి అమ్మాయిని ఇబ్బందులకు గురిచేసారు. పై అధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపి నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అనుమానాస్పదస్థితిలో తల్లి, కూతురు మృతి

**అపస్మారక స్థితిలో పెద్దకుమార్తె**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** అనుమానస్పద స్థితిలో లో తల్లి, చిన్న కూతురు మృతి చెందగా, పెద్ద కుమార్తె మత్తులో అపస్మారక స్థితిలో ఉన్న సంఘటన శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరానికి చెందిన గుర్రం సీతారాం రెడ్డి, రాజేశ్వరి(రాజీ)లు దంపతులు. సీతారాం రెడ్డి ఆగ్రో కెమికల్ జిల్లా సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తు కొంతకాలంగా మిర్యాలగూడలోని హౌసింగ్ బోర్డ్‌లో నివాసం ఉంటున్నారు. రెండు రోజులుగా భర్త సీతారాం రెడ్డి ఊరికి వెళ్లి శనివారం సాయంత్రం వచ్చాడు. ఇంట్లో కి వెళ్లే సరికి భార్య రాజేశ్వరి (37) ఒక గదిలో ఉరివేసుకొని మృతి చెంది ఉండగా, ఆమె చేతి మణికట్టు కోసి ఉన్నట్లు గుర్తించారు. మరొకదిలో చిన్న కుమార్తె వేదశ్రీ (13) గొంతు కోసిన గాయాలతో చనిపోయి ఉంది. మరో గదిలో 9వ తరగతి చదువుతున్న పెద్ద కుమార్తె మధు శ్రీ మత్తులో అపస్మారక స్థితిలో పడి ఉంది. గమనించిన సీతారాం రెడ్డి వెంటనే పోలీసులకు సమాచారం అందించగా మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతిపై దర్యాప్తు చేస్తున్నారు. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. తల్లీ ఇద్దరు కూతుళ్ళకు నిద్ర మాత్రలు ఇచ్చి దారుణానికి పాల్పడిన ట్లు అనుమానం వ్యక్తం అవుతుండగా, పోలీసులు చికిత్స నిమిత్తం బాలికను ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పేదలకు సన్నబియ్యం అందచేత ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి కొండా సురేఖ**

**లబ్ధిదారుని ఇంటికెళ్లి భోజనం చేసిన మంత్రి**

**వరంగల్‌బ్యూరో, ప్రభాతవార్త:** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలం దరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పునరుద్ఘటించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేటకు చెందిన పూర్ణచందర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో మంత్రి సన్నబియ్యంతో వండిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ తో కలిసి సహా పంక్తి భోజనం చేసిన మంత్రి, కుటుంబంలోని మహిళలకు చీరెలను బహుమతిగా అందించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్న బియ్యం అందించిన ఘనత కేవలం ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి గారి కళ అని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో సూచించిన విధం గా ఇచ్చిన మాటకు కట్టుబడి వరికి రూ .500 బోనస్ అందించడం జరిగిందని, ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన సన్న బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, అంతేకాకుండా ప్రతి కుటుంబంలోని ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం ఇవ్వాలని సంకల్పించి అన్ని నియోజకవర్గాలలో ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశం మేరకు సంబంధిత నియోజక వర్గాల్లో శాసనసభ్యులు మంత్రులు లబ్ధిదారుల గృహాల్లో వారితో కలసి సన్న బియ్యంతో భోజనం చేయడం జరుగుతుందని అన్నారు. దేశాయ్ పేటలో పూర్ణచందర్ గృహంలో వారి కుటుంబసభ్యులు చక్కని రుచికరమైన భోజనాన్ని ఆత్మీయం గా అందించారని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహా పంక్తి భోజనం చేయడం సంతోషం గా ఉందని వారు అందించిన ఆతిథ్యాన్ని మరచిపోలేనని మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. ప్రజలను ఆదుకుంటూ సన్న బియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ,500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నెలకు రూ.2,500 ఆదా జరుగుతుందని తెలిపారు.రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలురేషన్ డీలర్లు ఏలాంటి అక్రమాలకు పాల్పడినా బియ్యాన్ని కల్తీ చేసినా ప్రభుత్వం క్షమించదని, కలెక్టర్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి కార్పొరేటర్ లు కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి చింతాకుల అనిల్ కుమార్ ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# సొంతగడ్డపై పంజా విసిరిన సన్‌రైజర్స్

**ఆరు పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్ ఓటమి**

**హైదరాబాద్, ఏప్రిల్ 12:** ఐపిఎల్ 2025లో వరుసగా నాలుగు మ్యాచ్‌లో ఓడి డీలాపడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు పడిలేచిన కెరటం లా విజృంభించింది.శనివారంఉప్పల్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఘనవిజయం సాధించింది. పంజాబ్‌కింగ్స్ నిర్దేశించిన 246 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి ఔరా అనిపించింది. ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్‌శర్మ పెనువిధ్వంసం సృష్టించాడు. 40 బంతుల్లోనే సెంచరీచేసి జట్టు విజయానికి బాటలువేసాడు. భారీ సెంచరీతో జట్టుకు విజయం సమకూర్చాడు. టాస్ గెలిచిన పంజాబ్‌కింగ్స్ శ్రేయస్ అయ్యర్ ఫస్ట్ బ్యాటింగ్‌కు మొగ్గుచూపించాడు. ప్రియాన్ష్‌ఆర్య మరోసారి మెరుపుబ్యాటింగ్‌చేసాడు. 13 బంతుల్లో 36 పరుగులుచేసాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ అయ్యర్ 22 బంతుల్లోనే అర్ధసెంచరీచేసాడు. తర్వాత అదేజోరుకొనసాగించి 36 బంతుల్లో 82 పరుగులుచేసాడు.చివరిలో మార్కస్ స్టొయినిస్ 11 బంతుల్లో 34పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దీనితో పంజాబ్‌కింగ్స్ 245/6 స్కోరుతో ఆరెంజ్ ఆర్మీకి భారీ లక్ష్యం వచ్చింది.

ఆ తర్వాత భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఓపెనర్లుశుభారంభం అందించారు. కేవలం 74 బంతుల్లో 171 పరుగులుజోడించారు. ట్రావిస్ హెడ్ 37 బంతుల్లో 66 పరుగులుచేసి తొలివికెట్‌రూపంలో క్రీజును వీడాడు. అయితే గ్రౌండ్‌లోకి వచ్చినప్పటినుంచి ఎటాకింగ్‌గేమ్‌తో అదరగొట్టిన అభిషేక్‌శర్మ 19 బంతుల్లో అర్ధసెంచరీచేసాడు. 40 బంతుల్లోనే సెంచరీచేసాడు.ఓవరాల్‌గా 55 బంతుల్లో 14 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. చివరిలో హెన్రిచ్‌క్లాసెన్ 14 బంతుల్లో 21 పరుగులుచేస్తే ఇషాన్ కిషన్ ఆరు బంతుల్లో తొమ్మిది పరుగులుచేసి లాంఛనం పూర్తి చేసారు. దీనితో మరో 9బంతులు మిగిలి ఉండగానే సన్‌రైజర్స్ ఘనవిజయం సాధించింది. దీనితో ఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక విజయవంతమైన ఛేదనను పూర్తిచేసింది. ఈ జాబితాలో పంజాబ్‌కింగ్స్ అగ్రస్థానంలో ఉంది. గడచిన సీజన్‌లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ మ్యాచ్‌లో పంజాబ్ 262 పరుగులు ఛేజ్‌చేసింది. మూడో స్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఉంది.ఆ జట్టు పంజాబ్‌కింగ్స్‌పై ఓసారి కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై ఓసారి 224 పరుగులు ఛేదించింది.



# మాకినేని బసవపున్నయ్య గొప్ప సిద్ధాంత కర్త

**33వ వర్ధంతిలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య**

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఎంబిగా పిలుచుకునే మాకినేని బసవపున్నయ్య గొప్ప సిద్ధాంత కర్త అని సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. గత చరిత్ర చెప్తే ఉపయోగం లేదనీ, ప్రస్తుతం చేపట్టే ప్రజా ఉద్యమాలు, భవిష్యత్తులో విప్లవాన్ని నిర్మించడమే కర్తవ్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎంబీ 33వ వర్ధంతి కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాకినేని బసవపున్నయ్య చిత్రపటానికి వీరయ్య సహా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు టి జ్యోతి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, టి సాగర్, బండారు రవికుమార్, సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు, పి ఆశయ్య, జె బాబురావు, బి ప్రసాద్, ఉడుత రవి పాల్గొన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్ర వారసులుగా ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లాలని ఎంబి సూచించారని వీరయ్య గుర్తు చేశారు. ప్రజలతో మమేకం కావాలనీ, ఎలాంటి త్యాగాలకైనా, పోరాటాలకైనా సిద్ధం కావాలన్నారని చెప్పారు. గతంలో ఏం చేశామనేది కాకుండా ఇప్పుడు ఏం చేస్తున్నాం, భవిష్యత్తులో ఏం చేస్తామనేది కీలకమన్నారు. పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది ప్రజాపోరాటాలేనని... ప్రజా ఉద్యమ నిర్మాతల్లో పుచ్చలపల్లి సుందరయ్య, ఏకే గోపాలన్ అగ్రగణ్యులని అన్నారు. సంస్కరణవాదం పార్టీని ఆవహించిందని.. పార్లమెంటరీతత్వం పెరిగిపోయిందన్నారు. వాటినుంచి ఎలా బయటపడాలనే దానిపై సైద్ధాంతిక మథనం సాగుతుందన్నారు. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు అమల్లోకి వచ్చాక కమ్యూనిస్టు ఉద్యమం వెనుకబాటు పట్టిందన్నారు. లాటిన్ అమెరికాలో ఆ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగుతున్నాయని.. అమెరికా సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తున్నాయని చెప్పారు. దేశంలో కుల సమస్య ఉందన్నారు. కుల సమస్యను విస్మరించి విప్లవం గురించి మాట్లాడే పరిస్థితి లేదన్నారు.

# కొండంతా కాషాయ వర్ణమే

**కొండగట్టులో ఘనంగా హనుమాన్ చిన్నజయంతి**

**భక్తులతో పోటెత్తిన అంజన్న ఆలయం.. వేలాది భక్తుల మాల విరమణ**



**మల్యాల, ప్రభాతవార్త:** కొలిచే భక్తుల కొంగు బంగారం కొండగట్టు అంజన్న సన్నిధి శ్రీ స్వామివారి చిన్న జయంతి సందర్భంగా శనివారం భక్తుల రద్దీతో పోటెత్తింది, మూడు రోజులపాటు జరిగే జయంతోత్సవాల్లో భాగంగా దీక్షలు స్వీకరించిన భక్తులు తమ మాల విరమణకు వేల సంఖ్యలో కొండగట్టుకు తరలివస్తున్నారు, దీంతో కొండగట్టు ఆలయ పరిసరాన్ని కాషాయవర్ణమ య్యాయి. కాగా రెండవరోజు చైత్ర పౌర్ణమి శనివారం కావడంతో శ్రీస్వామివారి జయంతి పురస్కరించుకొని శ్రీ స్వామివారికి ఆలయం తరఫున పట్టు వస్త్రాల అలంకరణ చేపట్టి,ప్రత్యేక అభిషేకాలు, సహస్ర పుష్పాలంకరణ, పంచామృత అభిషేకాలు, స్వామి వారికి ప్రీతికరమైన 1105 అరటి పండ్లు సమర్పించి రజక పూజ నిర్వ హించారు, అంతే కాకుండా, అమ్మవారికి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారలకు ప్రత్యేక అలంకరణ జరిపి పూజలు నిర్వహించారు, శ్రీ స్వామివారి వెనకాల వెలిసిన క్షేత్ర పాలకుడు శ్రీ బేతాళ స్వామి వారి సన్నిధిలో కూడా అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, జయంతి వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి అంజన్న దీక్షలు చేపట్టిన భక్తులు వేలాదిగా తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో నిలబడ్డారు, ఒకవైపు దీక్ష పరులు మరోవైపు సాధారణ భక్తులతో ఆలయ క్యూ లైన్ లన్నీ నిండిపోయి శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటలు సమయం పట్టింది, ఇదిలా ఉండగా దీక్షపరులు తమ మాల విరమణకు క్యూ లైన్ లలో నిలబడి విరమణ అనంతరం పుణ్యస్నానాలు చేసి శ్రీ స్వామివారి దర్శనానికి బారులు తీరారు, దిగువ స్టేజి నుండి కొండపైకి ఉచిత ఆర్టీసీ బస్సులను భక్తులు వినియోగిం చుకున్నారు, జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారి ఇరువైపులా దీక్ష స్వాముల వాహనాలు పాదయాత్రలతో రద్దీ మయమయ్యాయి, అంతేకాకుండా కొండగట్టు జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణ లతో మారు మోగింది, ఇదిలా ఉండగా, కొండపైన వసతుల లేని మూలంగా, అనేకమంది భక్తులు కొండపైన ఆగకుండానే ఎప్పటికప్పుడు దీక్షలు విరమించుకుని వెళ్లిపోవడంతో పాటు,, అనేక ప్రాంతాల దీక్ష పరులు జయంతి రోజు శ్రీ స్వామివారిని దర్శించుకోవడం ఆనందగా వచ్చి వెళ్లడం వల్ల కొండ పైన పొద్దంతా మామూలుగానే రద్దీ కొనసాగింది, అయితే సోదర ప్రాంతాల నుండి కాలినడకన బయలుదేరిన దీక్ష స్వాములు మాత్రం మూడు నాలుగు రోజుల నుండి పాదయాత్రలు చేసి కొండపైకి చేరుకొని దీక్ష మీరు మనకు వేచి ఉండడంతో రాత్రిళ్ళు కూడా భక్తుల రద్దీ పోటెత్తింది, జయంతి ఉత్సవాలు ఆదివారం ముగుస్తున్నందున శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు కూడా నిరంతరం భక్తుల రద్దీ కొనసాగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

**జయంతి ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే**

హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అని అన్నావ్ శ్రీ సాయినాథకి ప్రత్యేక పూజలు జరుగుతున్న అనంతరం తీర్థప్రసాదాలు అందించారు, అనంతరం అధికారులతో కలిసి ఆలయంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు,

# ఆంజనేయస్వామి అనుగ్రహంతో తెలంగాణలో కాషాయ జెండా ఎగరాలి

**మాజీ ఎంపి రామ్‌విలాస్ వేదాంతి**

**హైదరాబాద్ (బేగంబజార్), ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** హన్‌మాన్ జయంతి శోభయాత్రకు భాగ్యనగర్‌కు విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు రామ్ విలాస్ వేదాంతి అన్నారు.ఈమేరకు గౌలిగూడలోని రామ మందిరంలో హన్‌మాన్‌కు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా మారిస్తేనే హిందువులకు ఉజ్వల భవిష్యత్తు రోజు రోజుకు బలపడుతున్న హిందు సంఘటనపై ఆనందం వ్యక్తం చేశారు. అయోధ్య ఉద్యమంలో తాను 25సార్లు జైల్ జీవితం అనుభవించినట్లు చెప్పారు. అందుకు గర్వకారణం అని చెప్పారు. రామ మందిరం నిర్మాణం ఇంకొంచెం మిగిలి ఉందని అది పూర్తిగానే ఇంకా చేయాల్సి న పనులు చాలా ఉన్నాయని గుర్తు చేశారు.మధుర శ్రీకృష్ణ మందిరం,కాశీ విశ్వనాథ మందిరం నిర్మించాలని పరోక్షంగా గుర్తు చేశారు.తర్వాత ఈ దేశం సుబిక్షంగా ఉండాలంటే రామరాజ్యం సాధించాలని అందుకు అంజనేయస్వామి ఆశీస్సులు తప్పక అవసరమన్నారు. అంజనేయస్వామి ఆశీస్సులు పుష్కలంగా ఉండటంతో దేశమంతా కాషాయ జెండా రెపరెపలాడు తుందన్నారు. అసాధ్యం అనుకున్న కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకున్నామన్నారు. నేడు కాశ్మీర్‌తోపాటు త్రిపుర, ఒడిశా, అసోం, మేఘాలయతో పాటు అనేక హిందూ వ్యతిరేక ప్రాంతాలల్లో కూడా ఈరోజు ఆంజనేయ స్వామి దయవల్ల కాషాయం జెండా ఎగురతోందన్నారు. అంజనేయ అనుగ్రహం వల్ల తెలంగాణలో కూడా కాషాయ జెండాను ఎగరాలని స్వామిజీ ఆకాంక్షించారు.హిందు సంక్షేమం కోసం తాను 125 కోట్ల సార్లు హన్‌మాన్ చాలీసా పారాయణం చేశానని చెప్పారు.అంజనేయ స్వామి అనుగ్రహంతోనే కేంద్రంలో కూడా మూడుసార్లు కాషాయ జెండాను రెపరెపలాడు తుందన్నారు. ఉత్తర్ భారతదేశంలో పోల్చుకుంటే భాగ్య నగరంలో భక్తి ఎక్కువగా ఉందన్నారు. హిందువుల అయోధ్య నిర్మాణంతో సంకల్పం నెరవేరిందన్నారు. ఈకార్యక్రమంలో భజరంగ్‌దళ్,విశ్వహిందు పరిషత్ ప్రతినిధులు విహెచ్‌పి రాష్ట్ర అధ్యక్షులు శివ రాములు,విహెచ్‌పి అధికార ప్రతినిధి రవినూతల శశిధర్, భజరంగ్‌దళ్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.3.63 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం



పట్టుబడిన గంజాయితో పోలీసులు

**కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేసగిరి నగర్ వద్ద నిర్వహించిన వాహన తన్ఖీల్లో యూపీ 82 ఏ టీ 9894 నంబర్ గల లారీని ఆపి పరిశీలించగా అందులో 727.360 కిలోల నిషేదిత గంజాయి ఉన్నట్లు గుర్తించారు. సుమారు రూ.3.63 కోట్ల విలువైన గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రా జిల్లాకు చెందిన శివమ్ గుప్తా, అదే ప్రాంతానికి చెందిన డ్రైవర్ బూరీసింగ్‌లతో పాటు రవికుమార్ పట్టుకున్నారు. ఈ నెల 8వ తేదీన నగదును ఇచ్చి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక మండలంలోని అటవీ ప్రాంతంలో గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపాడు.

10వ తేదీన వీరు ఇరువురు తులసిపాక చేరుకొని అక్కడ ఏడుగురి వద్ద 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్‌కు, ట్రక్‌కు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక చాంబర్ లాగా తయారు చేసి అందులో అమర్చుకొని తిరిగి భద్రాచలం, ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేదిత గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం అందింది.

దీంతో పోలీసులు వాహన తనిఖీల్లో పట్టుకున్నారు. చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై విజయ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

**51 కేజీల గంజాయి పట్టువేత**

**పాల్వంచ క్రైం, ఏప్రిల్ 12:** ఒడిశా రాష్ట్రం మల్కాన్ గిరి నుండి మహారాష్ట్ర పూణేకు మహేంద్ర కారులో అక్రమంగా తరలిస్తున్న 51 కేజీల గంజాయిని పాల్వంచలో ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద 28 లక్షల విలువ గల 51 కేజీల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, మహేంద్ర కారును స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు విచారణ ముమ్మరం చేశారు.

# విద్యుత్ సమస్యలకు చెక్

**పునరుత్పాదకత, స్వయం సమృద్ధే లక్ష్యం**

**పవర్ సామర్థ్యం పెంపునకు కృషి**

**ఖర్చుల తగ్గింపు, అవసరాల దిశగా కేంద్రం చర్యలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** విద్యుత్ సమస్యలను ధీటుగా ఎదుర్కొనే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ సామర్థ్యం పెంపు, ఉత్పత్తి, సరఫరా తదితర నిర్వహణ ఖర్చుల తగ్గింపు, అవసరాలకు తగినట్లుగా చర్యలు తీసుకునేందుకు ప్రణాళికా బద్ధంగా అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక ఉన్నత స్థాయి బృందం తాజాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు పలు సిఫార్సులతో కూడిన నివేదికను సమర్పించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం స్వీయ, షెడ్యూలింగ్‌పై తక్కువ ఆధారపడటం ద్వారా దుబారా, దుర్వినియోగాన్ని తగ్గించడం, మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో పునరుత్పాదకత వాటాను పెంచడం, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తుల కోసం మార్కెట్ భాగస్వామ్యాన్ని ప్రోత్స హించడం, అభివృద్ధి చెందిన అనుబంధ సేవల మార్కెట్ ద్వారా సేకరణలో ఎదురయ్యే సమస్యలను కూడా పరిష్కారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసింది. విద్యుత్ పరివర్తన, గ్రిడ్‌లో పునరుత్పాదక శక్తికి సంబంధించి ఏకీకరణను ప్రారంభిం చేందుకు సమర్థవంతమైన, అనుకూలమైన, నమ్మదగిన మార్కెట్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడాన్ని లక్ష్యంగా కలిగి ఉండాలని తేల్చిచెప్పింది. దేశంలో విద్యుత్ మార్కెట్లు పునరుత్పాదక ఇంధనం వైపు మళ్లడంలో గణనీయమైన మార్పులకు లోనవుతాయని పేర్కొంది. పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతిపాదిత సంస్కరణలు కీలకమని, పునరుత్పాదక ఇంధనంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కూడా సృష్టిస్తాయని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలియచేశారు. విద్యుత్ సామర్థ్య ఒప్పందాల రూపకల్పనలో అత్యంత సమర్థవంతమైన మరియు 12 నుండి 15 సంవత్సరాల వ్యవధిలో దీర్ఘకాలిక విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు (పిపిఎ) కలిగి ఉండాలనే సిఫార్సులు చేసింది. పోటీ, పారదర్శకతను నిర్ధారించేందుకు కాంట్రాక్ట్ ఫర్ డిఫరెన్స్ (సిఎఫ్‌డి) మెథడాలజీ ఆధారంగా కొత్త పునరుత్పాదక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.

# 'డియర్ ఉమ' ట్రైలర్ లాంచ్

18న రాబోతోన్న డియర్ ఉమ చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి.. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్, నిర్మాత, రచయిత సుమయ రెడ్డి.. తెలుగమ్మాయి అయిన సుమయ రెడ్డి హీరోయిన్‌గా, నిర్మాతగా, రచయితగా డియర్ ఉమ అనే చిత్రం ఏప్రిల్ 18న రాబోతోంది. ఈ చిత్రంలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి లైన్ ప్రొడ్యూసర్‌గా నగేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా నితిన్ రెడ్డి వ్యవహరించారు. ఇక ఈ సినిమాకు సాయి రాజేష్ మహాదేవ్ స్క్రీన్ ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఇక ఎన్నో చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన రాజ్‌తోట కెమెరామెన్‌గా, బ్లాక్ బస్టర్ చిత్రాలకు మ్యూజిక్ అందించిన రదన్ సంగీత దర్శకుడిగా పని చేశారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. డియర్ ఉమ ట్రైలర్‌ను గమనిస్తే, సింగర్ అవ్వాలని ప్రయత్నించే హీరో.. డాక్టర్ అవ్వాలని హీరోయిన్.. రెండు వేర్వేరు లక్ష్యాలతో ఉన్న ఆ ఇద్దరూ కలవడం, ఆ తరువాత ప్రమాదం జరగడం, వైద్య రంగంలోని లోపాల్ని చూపుతూ సాగిన సీన్లు ఆద్యంతం ఆసక్తికరంగా ఉన్నాయి. ఇక హీరో హీరోయిన్ల మధ్య సన్నివేశాలు, హీరో యాక్షన్ సీక్వెన్స్‌లు, చివర్లోకార్పోరేట్ కబంద హస్తాల్లోంచి వైద్యరంగాన్ని బయటకు తీసుకురండి అంటూ హీరో చెప్పిన డైలాగ్‌ను చూస్తే మంచి సందేశాన్ని ఇవ్వబోతోన్నట్టుగా అర్థమవుతోంది. ట్రైలర్ లాంచ్ అనంతరం, సుమయ రెడ్డి మాట్లాడుతూ, ఓ మంచి కంటెంట్‌ను ఆడియెన్స్‌కు అందించాలని అనుకున్నాను. కథ రాస్తూ ఉండగా ఎంతో కంటెంట్ వచ్చేది. రాజేష్‌తో నాకు ఎన్నో ఏళ్ల నుంచి పరిచయం ఉంది. ఆయన తన కథలన్నీ పక్కన పెట్టి నా కథ మీద దృష్టి పెట్టారు. అయితే నన్ను నమ్మి డబ్బులు పెట్టేందుకు ఏ నిర్మాత ముందుకు వస్తారా అని అనుకున్నాను. అప్పుడు మా అమ్మ నన్ను సపోర్ట్ చేశారు. నాకు సంగీతం చాలాఇష్టం. రధన్‌చేసిన అందాల రాక్షసి పాటలు చాలా ఇష్టం. అసలు రధన్ గారు మా సినిమాని ఒప్పుకుంటారా? లేదా? అని అనుకున్నాను. కథ చెప్పిన వెంటనే ఆయన ఒకే అన్నారు.



# 'విశ్వంభర' ఫస్ట్ సింగిల్

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఇప్పటికే పోస్టర్లు, టీజర్ భారీ అంచనాలను నెల కొల్పాయి. ప్రతి ష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. హనుమాన్ జయంతి శుభ సందర్భంగా, మేకర్స్ ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ రామ రామను రిలీజ్ చేశారు. ఇది హనుమంతునికి శ్రీరాముడి పట్ల ఉన్న అచంచలమైన ప్రేమ, భక్తిని అందంగా చూపించే ఘన నివాళి. ఈ పాట సోల్ ఫుల్ ఫీమేల్ వాయిస్‌తో ప్రారంభమవుతుంది. మెగాస్టార్ చిరంజీవి పవర్ ఫుల్ వాయిస్ "జై శ్రీ రామ్" అనే నినాదాన్ని ప్రతిధ్వనిస్తుంది.



శ్రీరాముడు, సీతా కళ్యాణం వేడుకల నేపథ్యంలో సాంగ్ విజువల్ ఫీస్ట్ లా వుంది. హృదయాన్ని హత్తుకునే క్షణంలో హీరో పవిత్ర ఉత్సవానికి శ్రీ హనుమంతునిని ఆహ్వానిస్తాడు. ఈ పాటలో భావోద్వేగం, భక్తిశ్రద్ధను మరింతగా పెంచుతుంది. మొత్తం పాట ఓ గ్రాండ్ సెటప్‌లో చిత్రీకరించారు. ఇది ఆధ్యాత్మిక సంప్రదాయాల సారాన్ని అద్భుతంగా చూపించింది. మ్యూజికల్ జీనియస్ ఎం.ఎం. కీరవాణి, ఆధ్యాత్మిక, దైవిక శక్తితో నిండిన అద్భుతమైన సాంగ్ కంపోజ్ చేశారు. లెజెండరీ సింగర్ శంకర్ మహాదేవన్, సింగర్ లిప్సిక ఈ ట్రాక్‌కు తమ ఎనర్జిటిక్ వోకల్స్ అందించారు. చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్‌తో అదరగొట్టారు. గ్రేస్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అలరించారు. హనుమంతుడిగా అలంకరించబడిన పిల్లల ప్రజెన్స్ భక్తిని జోడిస్తుంది. హనుమాన్ జయంతికి ఇది పర్ఫెక్ట్ సాంగ్. తన బ్లాక్‌బస్టర్ ఫస్ట్‌మూవీ బింబిసారతో చెరగని ముద్ర వేసిన దర్శకుడు వశిష్ట, విశ్వంభరని అత్యద్భుతంగా చిత్రీకరిస్తున్నారు. దీనిని ఆయన తన అత్యంత ప్రతిష్టాత్మకమైన డ్రీం ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో త్రిషకృష్ణన్, ఆశికారంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్, కునాల్ కపూర్, రచన, దర్శకత్వం: వశిష్ట. నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్.


# 'పురుష' టైటిల్ పోస్టర్

కామెడీ ప్రధానంగా వచ్చే చిత్రాలకు ప్రస్తుతం ఆదరణ ఎక్కువగా ఉంటోంది. లాజిక్స్ లేకపోయినా కామెడీ వర్కౌట్ అయితే చాలు బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు నమోదు చేస్తున్నాయి. ఇక ఇలాంటి పూర్తి అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా పురుష అనే చిత్రం రాబోతోంది. బ్రహ్మచారి భర్త కావాలని నిర్ణయించుకున్న తరువాత జీవితం యుద్ధభూమిగా మారుతుంది అనే లైన్స్‌తో సినిమాపై ఆసక్తి పెంచేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం.1గా బత్తుల కోటేశ్వరరావు నిర్మాతగా పవన్ కళ్యాణ్ తెరంగేట్రం చేస్తున్నారు. విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ మూవీని శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్ర ప్రారంభ ముహుర్తానికి వద్దవల్లి వెంకటేశ్వర రావు(బుల్లబ్బాయ్) క్లాప్ కొట్టగా, బేబీ ఏముల ధరణి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. మళ్లీ రావా, జెర్సీ, మసుధ చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేసిన వీరు ఉలవలను ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. తన శిష్యుడి కోసం సెన్సిబుల్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ లోగో, పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు.



ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్ సతీష్ ముత్యాల, సంగీత దర్శకుడు శ్రవణ్ భరద్వాజ్, ఎడిటర్ కోటి. ఈ సినిమాలో వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్‌లు కథానాయికలుగా నటిస్తుండగా.. వెన్నెల కోషోర్, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్, వి.టి.వి.గణేష్ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. నటీనటులు: పవన్ కళ్యాణ్, వైష్ణవి కొక్కుర, విషిక, హాసిని సుధీర్.

మెహ్రీన్ పిర్జాదా నయా లుక్



# అరవింద్ శ్రీనివాస్‌ను కలిసిన కమల్ హాసన్

ప్రఖ్యాత నటుడు, నిర్మాత, దర్శకుడు కమల్‌హాసన్ ప్రస్తుతం సిలికాన్‌లోని ఎఐ ఆధారిత రీసెర్చ్ సెంటర్ అయిన పెర్ప్లెక్సిటీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా సీఈఓ అరవింద్ శ్రీనివాస్‌ను కలిశారు. భారతీయ సినిమా పరిశ్రమలో గత కొన్ని దశాబ్దాలుగా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ, సినీ పరిశ్రమ ఎదుగుదలకు కృషి చేస్తున్న కమల్ హాసన్ ఇలా భవిష్యత్తుని శాసించబోతోన్న ఏఐ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించడంతో మరిన్ని విప్లవాత్మక మార్పుల్ని తీసుకు రాబోతోన్నారు. ఈ సందర్శన తర్వాత కమల్ హాసన్ సోషల్ మీడియాలో సినిమా నుండి సిలికాన్ వరకు ప్రతీ ఒక్కటీ నిత్యం అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. ఎంత కనిపెట్టినా, ఏం చేసినా కూడా ఇంకా ఏదో చేయాలని, కనిపెట్టాలనే ఆ కూతుహాలం, ఆ దాహం ఇంకా మనలో ఉంటూనే ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కోలోని పెర్ప్లెక్సిటీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంతో నాలో ఇంకా కొత్త ఆలోచనలకు ప్రేరణ లభించినట్టు అనిపిస్తుంది. అరవింద్ శ్రీనివాస్, అతని బృందం కలిసి భవిష్యత్తును నిర్మించడంలో మన భారతీయ చాతుర్యం ప్రకాశిస్తుంది అని అన్నారు. ఈ భేటీపై అరవింద్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్ప్లెక్సిటీ కార్యాలయంలో కమల్ హాసన్ గారిని కలవడం, ఆయనకు ఆతిథ్యం ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. చిత్రనిర్మాణంలో అత్యాధునిక సాంకేతికతను నేర్చుకోవాలనే మీ ఆలోచనలు, సినిమా పట్ల మీకున్న ప్యాషన్ స్ఫూర్తిదాయకం. థగ్ లైఫ్‌తో పాటుగా మీరు పనిచేస్తున్న భవిష్యత్ ప్రాజెక్టులకు శుభాకాంక్షలు అని అన్నారు. అర వింద్ శ్రీనివాస్ ఒక భారతీయ అమెరికన్ కంప్యూటర్ శాస్త్రవేత్త మరియు వ్యవస్థాపకుడు. అతను ఐఐటీ మద్రాస్ నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీలు, యూసీ బర్కిలీలో కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ పొందారు. శ్రీనివాస్ 2022లో పెర్ప్లెక్సిటీ ఏఐని సహస్థాపించే ముందు ఓపెన్‌ఏఐ, డీప్‌మైండ్, గూగుల్ వంటి ప్రముఖ ఎఐ సంస్థల్లో పనిచేశారు. పర్‌ప్లెక్సిటీ అనేది జ్ఞానకేంద్రీకృత వేదికను సృష్టించడంలో దృష్టి సారించిన ఏఐ స్టార్టప్. ఈ కంపెనీకి జెఫ్ బెజోస్, యాన్ లెకున్ వంటి ప్రముఖ వ్యక్తులు మద్దతు ఇస్తున్నారు.



కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ విడుదలకు సిద్ధం అవుతోంది.

# 'సారంగపాణి జాతకం' విడుదలకు రెడీ

హీరో ప్రియదర్శి, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ చాలా ఇష్టపడి చేసిన సినిమా సారంగపాణి జాతకర. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది. యూత్‌ను ఆకట్టుకునే క్రైమ్ కామెడీ అంశాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నెల 25న సమ్మర్ కూల్ స్పెషల్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, మా శ్రీదేవి మూవీస్ పేరు ప్రఖ్యాతులు నిలబెట్టే సినిమా అవుతుంది. కంప్లీట్ ఎంటర్ టైనర్ తీయాలనే నా కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఫస్ట్ కాపీతో సహా సినిమా రెడీ అయ్యింది. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి అయ్యాయి. ఈ నెల 25న మీకు రెట్టింపు ఆనందాన్ని కలిగించే విధంగా మా సారంగ పాణి జాతకర థియేటర్లలో విడుదల కానుంది. నిజానికి 18న విడుదల చేద్దామనుకున్నాం. అయితే బయ్యర్ల సూచన మేరకు, మరిన్ని మంచి థియేటర్ల సౌలభ్యత కోసం 25న వస్తున్నాం. బలగం, 35, కోర్టు సినిమాలతో ప్రియదర్శి రేంజ్ పెరిగింది. మిమ్మల్ని ఈ సినిమాతో 100 శాతం ఎంటర్టైన్ చేస్తారాయన. నా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది ఇంద్రగంటి మోహనకృష్ణ మూవీ నాని జెంటిల్‌మన్. ఆ తర్వాత చక్కని ప్రేమకథతో, సుధీర్‌బాబుతో సమ్మోహనం. ఈ రెండూ కూడా మంచి పేరు, సక్సెస్ తెచ్చాయి. ఇప్పుడు ఆ విజయాలను సారంగపాణి జాతకం కొనసాగిస్తుంది. ఇలాంటి సినిమా చేసినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. అని తెలిపారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, ఐమ్యాక్స్ వెంకట్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి మేకప్ చీఫ్: ఆర్.కె వ్యామజాల, కాస్ట్యూమ్ చీఫ్: ఎన్.మనోజ్ కుమార్, కాస్ట్యూమ్ డిజైనర్స్: రాజేష్ కామర్సు అశ్విన్, మార్కెటింగ్:



టాక్ స్కూప్, పీఆర్వో: పులగం చిన్నారాయణ, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్: కె. రామాంజనేయులు (అంజి బాబు) పి రషీద్ అహ్మద్ ఖాన్, కో డైరెక్టర్: కోట సురేష్ కుమార్, పాటలు: రామ జోగయ్య శాస్త్రి.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' బ్లాక్ బస్టర్ లాఫ్టర్ మీట్

హీరో ప్రదీప్ మాచిరాజు లేటెస్ట్ లాఫ్టర్ బ్లాక్ బస్టర్ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటించింది. వేసవిలో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకి ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. అన్నివర్గాల ప్రేక్షకులు అలరించి సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ లాఫ్టర్ మీట్ లో హీరో ప్రదీప్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఏప్రిల్ 11 మా జీవితంలో మర్చిపోలేని రోజు. మా చిత్రం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రేక్షకులు చూసిన రోజిది. ఫస్ట్ ఫ్రైమ్ నుంచి లాస్ట్ ఫ్రేం వరకు ప్రేక్షకుల పెదవులపై నవ్వు ఉంటుందని ప్రామిస్ చేశాను. ఆ ప్రామిస్‌ని నిలబెట్టుకున్నాం. మీరు ఈ సినిమా చూస్తామని ప్రామిస్ చేశారు. మీ ప్రామిస్ నిలబెట్టుకుంటున్నందుకు థాంక్యూ సో మచ్. మైత్రి శశి మా టీంకి బిగ్గెస్ట్ స్ట్రెంత్. మా బ్యానర్‌లో ఫస్ట్ సినిమా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రిలీజ్ కావడం మాకు చాలా ఆనందంగా ఉంది అన్నారు. డైరెక్టర్ భరత్ మాట్లాడుతూ, ఆడియన్స్‌తో కలిసి సినిమా చూసాం. వాళ్ళు నవ్వుతుంటే అసలైన కిక్ వచ్చింది. ఈ సినిమా ఏడాదిన్నర పాటు కష్టపడడం. ఆ కష్టానికి ఫలితం నిన్న చూసుకున్నాం.డే వన్ నుంచి క్లీన్ కామెడీతో ఫ్యామిలీస్ అందరినీ నవ్విస్తామని చెప్పాం. అది చేశాను. థాంక్యూ అన్నారు. డైరెక్టర్ నితిన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. మా కంఫర్ట్ జోన్‌ని వదులుకొని చేసిన ప్రయత్నం ఇది. ఈ ప్రయత్నానికి మీరు ఇంత అద్భుతమైన రెస్పాన్స్ ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. సినిమాకి చాలా అద్భుతంగా రెస్పాన్స్ వచ్చింది. చూసిన ప్రతి ఒక్కరూ స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు నవ్వుకుంటున్నామని చెప్పారు. ఈ అవకాశం ఇచ్చిన ప్రదీప్ అన్నకి థాంక్యూ. ఆయన సపోర్ట్ లేకపోతే ఇక్కడ వరకు వచ్చేవాళ్ళం కాదు. అందరం కలిసి చాలా మంచి సినిమా చేశాం. అందరూ థియేటర్స్‌కి వచ్చి హ్యాపీగా ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ దీపికా మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మా సినిమాకి ఇంత మంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూసాం.



# '23' మూవీ నుంచి సాంగ్ రిలీజ్


మల్లేశం, 8 ఎ.ఎం. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ 23తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదల టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తాజాగా హీరోయిన్ అనన్య నాగళ్ల ఈ సినిమా నుంచి కోసీ కోయ్యంగానే సాంగ్ లాంచ్ చేశారు. మార్క్ కె రాబిన్ ఈ




పాటని రా అండ్ రస్టిక్ ఎనర్జీ వున్న పవర్ ఫుల్ నంబర్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్‌కి వరంగల్ శంకర్ రాసిన సాహిత్యం ఉర్రూతలూగించేలా వుంది. రేలా జాన్ సాంగ్ హై ఎనర్జీతో పాడటం మరింత ఆలరించింది. ఈ సాంగ్‌లో లీడ్ యాక్టర్స్ రస్టిక్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సన్నీ కూరపాటి అద్భుతమైన సినిమాటోగ్రఫీ. అనిల్ ఆలయం ఎడిటర్, లక్ష్మణ్ ఏలే ఆర్ట్ డైరెక్టర్. తారాగణం: తేజ, తన్మయి, ఝాన్సీ, పావోన్ రమేష్, తాగుబోతు రమేష్, ప్రణీత్, సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: రాజ్ ఆర్, బ్యానర్: స్టూడియో 99 విడుదల: రానా స్పిరిట్ మీడియా, సినిమా టోగ్రఫీ: సన్నీ కూరపాటి, సంగీతం: మార్క్ కె రాబిన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వెంకట్ సిద్దారెడ్డి ప్రొడక్షన్ డిజైన్: లక్ష్మణ్ ఏలే, ఆర్ట్ డైరెక్షన్: విష్ణు వర్ధన్ పుల్లా, కాస్టింగ్ డైరెక్షన్: మహేష్ గంగిమల్ల, డైలాగ్స్: ఇండస్ మార్టిన్ ఎడిటింగ్: అనిల్ ఆలయం కాస్ట్యూమ్ డిజైన్: శ్రీపాల్ మాచర్ల సాహిత్యం: చంద్రబోస్, రెహమాన్, సింధు మార్టిన్.

# ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ బృందంతో దిల్‌రాజు, హార్షిత్ రెడ్డి భేటీ

ప్రముఖ నిర్మాత, టిఎస్ ఎఫ్‌డిసి ఛైర్మన్ శ్రీ దిల్ రాజు, నిర్మాత హర్షిత్ రెడ్డి కలిసి ఇటీవల హైదరాబాద్‌లో ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ ప్రతినిధి బృందంతో భేటీ అయ్యారు. ఈ బృందంలో డిప్యూటీ కాన్సుల్ జనరల్ స్టీవెన్ కానోలీ, వైస్ కాన్సుల్ హారియట్ వైట్, స్టెఫీ చెరియన్ ఉన్నారు. భారత్–ఆస్ట్రేలియా మధ్య, ముఖ్యంగా సినిమా, సాంస్కృతిక రంగాల్లో సంబంధాలను ఎలా మరింత పటిష్టం చేసుకోవాలనే దానిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఇరు దేశాల మధ్య సినిమా సహ నిర్మాణాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల మారకము వంటిపలు కీలక అంశాలపై మాట్లాడుకున్నారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగరంపైనా, తెలుగు సినిమాపైనా ఆస్ట్రేలియా ప్రతినిధులు ఎంతో ఆసక్తి, ఉత్సాహం చూపించారు. ఈ చర్చల ద్వారా ఇరు దేశాల సృజనాత్మక రంగాల మధ్య బంధం మరింత బలపడుతుందని, ఆస్ట్రేలియాలో తెలుగు సినిమాకు మరిన్ని మంచి అవకాశాలు వస్తాయని ఇరుపక్షాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.



# వీడని బంధం స్నేహం

కష్టాల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అను బంధం విడిపోవడా నికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నా యంటున్నారు నిపుణులు.

అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆఫీలింగ్ మొదలైందంటే.. వాళ్లు చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టదిది.



ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటిరు పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుం పట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు. స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువమంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరక పోవచ్చు. ఇలాంట ప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయే వారూ లేకపోలేదు. స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే! ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకు ముందు లాగా సమయం గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు. చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి వారి గురించి మీకు చెడగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు. నమ్మకం లేని చోట ప్రేమే కాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచేఇద్దరి మధ్యదూరం పెరగడం మొదలవుతుందంటున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయచ్చంటున్నారు.

## వెంటనే క్షమాపణ వేడుకో..

'నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు అంతర్యమున నాకు జ్ఞానము తెలియజేయుదువు, నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము. హిమముకంటెను నేను తెల్లగా నుండునట్లు నీవు నన్ను కడుగుము' (కీర్తన 51:6,7). ఈ కీర్తన దావీదు మహారాజు బత్షెబ అనే మహిళతో పాపం చేసినప్పుడు,



దేవుడు నాతాను అనే ప్రవక్తను పంపి, దావీదు పాపం గురించి చెప్పినప్పుడు రాసాడు. తన పాపం ఎవరికీ తెలియదని, తన పాపాన్ని కప్పిపుచ్చేందుకు దావీదు, ఏకంగా బత్షెబ భర్త అయిన ఊరియాను హతమారుస్తాడు. చివరికి ఆమెను పెళ్లి చేసుకుంటాడు. అయితే దేవుడు ఆ పాపానికి తగిన శిక్షను విధించినప్పుడు దావీదు ఈ కీర్తనను రాసాడు. దావీదు తన పాపాన్ని కప్పిపుచ్చాడు. అయితే దేవుడు తనను శిక్షించినప్పుడు అమితంగా పశ్చాత్తాపం పడ్డాడు. కన్నీటితో దేవుడిని వేడుకున్నాడు. క్షమించమని కాదు, హిస్సోపుతో కడిగి, పాపం నుంచి విడిపించమని విలపించాడు. ఈ కీర్తనే నేటి క్రైస్తవులకు గొప్ప ఆదర్శం. మనం కూడా ఎన్నో తప్పులను, పాపాలను చేస్తుంటాం. కానీ ఏదో క్షమించమని వేడుకోవడం కాదుకానీ, చేసిన తప్పుకు హృదయపూర్వకంగా దేవుడిని క్షమాపణలు వేడుకోవాలి. తిరిగి అలాంటి తప్పులు చేయకుండా జాగ్రత్త పడాలి. దేవుడి మనసును మనం దుఃఖపరచకూడదు. అలాగని మనం పైనుండి ఊడిపడలేదు కదా! పాపపులోకంలో జీవిస్తున్న మనలోనూ అనేక బలహీనతలు ఉంటాయి. అతిక్రమములు చేసినప్పుడు ఆ తప్పులను కప్పిపుచ్చేందుకుగానీ లేదా ఆ తప్పును సమర్థించుకునేందుకు ప్రయత్నం చేసినప్పుడు, దానికి రెండింతలుగా దేవుడి శిక్షకు మనం పాత్రులం అవుతాం. కాబట్టి నిజయమైన పశ్చాత్తాపంతో, హృదయంలో గుచ్చబడే అనుభవంతో దేవుడిని క్షమించమని వేడుకున్నప్పుడు తప్పకుండా దేవుడి దయ, క్షమాపణలను పొందగలం. అంతేకాదు, తప్పు చేసినప్పుడు ఆలస్యం చేయకుండా, వెంటనే దేవుడిని క్షమించమని వేడుకోవాలి. జాగు చేస్తే, మనకు నష్టం.

- పి.వాణిపుష్ప

అంత ర్వాణి

## కళ్ల జబ్బులు

కన్ను అన్ని ఇంద్రియాలలో ముఖ్యమైనది. కనుక కన్నుకు ఏదైనా సమస్య వస్తే వెంటనే డాక్టరు దగ్గరకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలి. కళ్లకు సంబంధించిన సమస్యల్లో మనకు ఎక్కువగా కని పించేవి కండ్ల దురద, నొప్పి, కండ్లకలక, కంటిలో పువ్వు లాంటి అనేక సమ స్యలు ముందుగా కని పిస్తాయి. కంటికి జబ్బు చేసిందంటే మనకు ముందుగా కళ్లల్లో మంట, కంటివెంట నీరు కారడం, కళ్లు అంటుకుపోవడం, వాపు రావడం, కళ్లు ఎర్రబడటం, పుసులు కట్టడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా కంటిలో ఎరుపు, దురద, వాపులాంటి ఎలర్జీ లక్షణాలకు మూలికా చిట్కాలతో సరిపెట్టుకోవచ్చు. లేదా పైన చెప్పిన విధంగా ఉంటే వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది.

## బాదం మంచి స్నాక్

డ్రైఫ్రూట్స్ విషయంలో చాలామందికి అపోహలుం టాయి. ఇవి తింటే శరీరంలో కొవ్వు పెరిగి లావవుతామని, ఫలితంగా లేనిపోని ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లవుతుందని కొంతమంది భావిస్తారు. అయితే ప్రత్యేకించి బాదం విషయంలో ఈ అపోహలన్నీ సరికాదం టున్నారు నిపుణులు. అంతేకాదు.. వీటినితీసుకోవడం వల్ల బరువు పెరగకుండానే, శరీరానికి ఉపయోగపడే విటమిన్ 'ఇ', పీచు.. వంటి ఎన్నో పోషకాలతో మిళితమైన బాదం పప్పు బరువు తగ్గించడంలో ఎలా ఉపయోగపుతుందో తెలుసుకుందాం..

మంచి స్నాక్ .. ఇంట్లోనైనా, ఆఫీసులోనైనా లేదంటే బయటికి వెళ్లినప్పుడైనా సాయంత్రం పూట స్నాక్స్ తినందే కొందరు ఉండలేరు. అందుకే ఈ సమయంలో వారికి నచ్చినవేవో చేసుకొని లేదా బయటికి వెళ్లే కొనుక్కొని ఆరగిస్తుంటారు. అయితే ఇవి అంత ఆరోగ్యకరం కాకపోవచ్చు. కాబట్ట వీటనిననంటికి బదులు ఓ గుప్పెడు బాదం పప్పులినన తీసుకోవడం మంచిదని సూచిస్తు న్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులో క్యాలరీలు తక్కువగా ఉండడం వల్ల బరువు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే ఇందులో అధిక మొత్తంలో ఉండే పీచు పదార్థాం కడుపునిండుగా ఉండేలా చేసి ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేస్తుందా తద్వారా ఇతర ఆహార పదార్థాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తపడచ్చు.

కడుపు నిండుగా.. ఉప్మా, ఓట్‌మీల్, కిచిడీ, నూడుల్స్, వంటి బ్రేక్‌ఫాస్ట్‌లో బాదం పప్పును వేయడం లేదంటే బ్రేక్‌ఫాస్ట్ పూర్తయిన తర్వాత కొన్ని బాదం పప్పుల్ని తినడం వల్ల కడుపు నిండుగా అనిపించి చాలా సేపటి వరకు ఆకలేయకుండా ఉంటుంది. తద్వారా ఏది పడితే అది తినకుండా ఉండి.. బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు.



పొట్ట తగ్గాలంటే.. పొట్ట తగ్గించుకునే క్రమంలో వివిధ వ్యాయామాలు చేయడం మామూలే దాంతో పాటు రోజూ బాదం పప్పుల్ని కూడా తినడం అలవాటు చేసుకుంటే పొట్ట భాగంలో పెరిగిపోయినకొవ్వుల్ని తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇవి కూడా.. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎకునకవగా తినాలన్న కోరిక తగ్గుతుంది. శరీరంలోని చెడు కొవ్వుల్ని తగ్గంచి, మంచి కొవ్వుల్ని పెంచే శక్తి బాదం పప్పుకి ఉంది. తద్వారా బరువు అవుపులో ఉండడంతో పాటు గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. రాత్రంతా నానబెట్టిన బాదం పుప్పుల్ని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. బాదం నానబెట్టడం వల్ల లైపేజ్ అనే ఎంజైమ్ ఉత్పత్తవుతుంది. ఇది మన ఆహారం ద్వారా తీసుకున్న కొవ్వులు కరిగేందుకు దోహదపడుతుంది.

## పైనాపిల్ సబ్జా షర్బత్

శరీర ఉష్ణోగ్రతలను చల్లపర్చటంలో సబ్జా గింజల ఆధారిత షర్బత్‌లను తాగితే ఎన్నో రకాల ఉపయోగాలు ఉంటాయి. పైనాఫిల్, సబ్జా గింజలతో కలిసి షర్బత్ ఎలా చేయవచ్చో తెలుసుకుందా.

తయారీవిధానం :



. పైనా పిల్ పైన తొక్క తీసి చిన్న ముక్క లుగా చే యాలి. ఈ ముక్కలను కుక్కర్ లో వేసి రెండు కూ తలు వచ్చే దాకా ఉడికించాలి. ఇలా ఉడికించటం వల్ల పైనాపిల్ మరింత రుచికరంగా తయారవుతుంది.

. రెండు స్పూనుల సబ్జాగింజలను ఒక గిన్నెలో నీళ్లు పోసి నానబెట్టాలి.

. ఉడికి ముక్కలను మిక్సీలో వేసి ముద్దగా చేయాలి. ఈ ముద్ద నుంచి రసం పిండాలి.

. ఈ రసంలో కొద్దిగా తెనే, మిరియాలపొడి, నిమ్మరసం వేసి కలపాలి. ఆతర్వాత నానబెట్టిన సబ్జాగింజలను రసంలో వేసుకోవాలి.

## క్యాబేజీ దాల్ పరాఠా

కావాల్సిన పదార్థాలు : గోధుమ పిండి- ఒక కప్పు క్యాబేజీ తురుము - ఒక కప్పు, పెసరుపప్పు- మూడు స్పూనులు, సోంపు- ఒక టేబుల్ స్పూను, సన్నటి ఉల్లిపాయ ముక్కలు- అరకప్పు, తరిగిన పచ్చిమిర్చి ముక్కలు. ఒక టేబుల్ స్పూను, సన్నగా తరిగిన పుదీనా- రెండు స్పూనులు, పసుపు- పావు స్పూను, నూనె - తగినంత, నీళ్లు- తగినన్ని.

తయారీ విధానం:

పరోటా కోసం.. గోధుమ పిండిలో ఒక స్పూను నూనె, కొద్దిగా ఉప్పు వేసి నీళ్లు పో కలపాలి. ఈ పిండి పలుచగా ఉండకూడదు. అలాగని పూరీల పిండిలా బాగా గట్టిగా కూడా కూడా ఉండకూడదు. దీనికి ఒక బేసిన్‌లో పెట్టి తడిగుడ్డ కప్పి 15 నిమిషాలు ఉంచాలి.



స్టఫింగ్ కోసం..

. ఒక మూకుడులో నూనె వేసి సోంపు, ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత దానిలో పచ్చిమిర్చి ముక్కలు, క్యాబేజీ వేసి మూత పెట్టి మగ్గ నివ్వాలి.

. ఆ తర్వాత పెసరుపప్పు, పుదీనా, పసుపు కూడా వేసి మగ్గనివ్వాలి. మధ్యలో కొద్దిగా నీళ్లు చల్లాలి. బాగా మగ్గిన తర్వాత చల్లార్చాలి.

చివరగా..

. గోధుమ పిండిని గుండ్రంగా ఒత్తాలి. దాని మధ్యలో స్టఫింగ్ పెట్టి- గుండ్రంగా ఉండలా చేయాలి.

. ఈ ఉండను చేతితో కానీ అప్పడాల కర్రతో కానీ ఒత్తుకోవాలి. దాని పెనంపై కొద్దిగా నూనె రాసి కాల్చాలి.

జాగ్రత్తలు :- . స్టఫింగ్ బాగా ముద్దగా ఉండకూడదు. పొడిగా ఉంటేనే పరాటా బావుంటుంది. స్టఫింగ్ పెట్టిన తర్వాత పరాటాను గట్టిగా ఒత్తకూడదు. ఒత్తితే స్టఫింగ్ బయటకు వచ్చేస్తుంది.

# బిజెపి మత ప్రాతిపదికన విభజన రాజకీయాలకు పాల్పడుతోంది

**మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలకు సిద్ధం కావాలి**

**బిఆర్‌ఎస్‌తో కలిసి పనిచేయబోం**

**సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**హైదరాబాద్,ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పరిపాలనను గాలికి వదిలేసి.. మత ప్రాదిపదికన విభజన రాజకీయాలతో పాటు రాష్ట్రాల మధ్య వైషమ్యాలకు పాల్పడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశానికే బిజెపి ప్రమాదకరంగా మారిందని, ప్రజలంతా ఏకమై రాజకీయంగా ఆ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం అసన్నమైందన్నారు. హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి మాట్లాడారు. దేశంలో వేల సంవత్సరాలుగా చరిత్రలో విభిన్నమైన సంప్రాదాయాలు, సంస్క ృతులు ఉన్నాయని.. వాటి మధ్య చిచ్చు పెడుతూ బిజెపి మతాన్ని రెచ్చగొట్టి ఓట్ల ద్వారా గద్దెనెక్కుతోందని కూనంనేని విమర్శించారు. మతోన్మాద బిజెపి ఆధికారాన్ని అడ్డం పెట్టుకుని వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించడం సరైంది కాదన్నారు. మతాల ఆధారంగా ఎవరి ధార్మిక సంస్థలు వారికి ఉన్నాయని, వాటిలో ప్రభుత్వం కలుగజేసుకోవడం ఎంతమాత్రం సరికాదన్నారు. వక్ఫ్ బోర్డులో, భూములలో అక్రమాలు చోటుచేసుకుంటే వాటిని ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారమే సరిదిద్దవచ్చున్నారు. చట్ట సవరణ పేరుతో వక్ఫ్ బోర్డులో ఇతర సామాజికవర్గాల వారిని సభ్యులుగా చేర్చడం వెనక కుట్ర దాగుందని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని సాంబశివరావు అన్నారు. రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి సుప్రీంకోర్డు అభ్యంతరాలు ఉన్న నేపథ్యంలో బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసి ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. తద్వారా తరతరాలుగా వెనకబాటుకు గురైన బిసి వర్గాలకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ఇందుకు సిద్ధంగా లేనట్లుగా వ్యవహారిస్తోందని కూనంనేని సాంబశివరావు అగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలకు మనుషులను చంపే అధికారం లేదని, ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం మాత్రమే శిక్షించాలన్నారు. కేంద్ర బలగాల ద్వారా మావోయిస్టులను వెంటాడి చంపడం సరైందికాదన్నారు. మావోస్టులతో చర్చలకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన వాతావరణ కల్పించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయి కోలుకోలేని పరిస్థితి ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇచ్చి ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం అన్నట్లుగా వ్యవహారిస్తోందన్నారు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌తో కలిసి పనిచేసే అలోచన లేదని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత బిసి రిజర్వేషన్లపై బిజెపిపై యుద్ధం చేయాలని సూచించారు. సెంట్రల్ యూనివర్శిటీ భూములపై ప్రభుత్వం చర్చలు జరపడాన్ని స్వాగతిస్తున్నామని.. సెంట్రల్ యూనివర్శిటీ భూముల విక్రయం వ్యవహారంలో బిజెపి ఎంపి ఎవరు ఉన్నారో మాజీ మంత్రి కెటిఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కూనంనేని సాంబశివరావు కోరారు.

# ఇంటర్ లో ఎంజెపి ప్రభంజనం న- సెకండ్ ఇయర్ లో 98 శాతం ఉత్తీర్ణత :మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్ లో ఎంజేపీ ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ లో 98 శాతం, ఫస్ట్ ఇయర్ లో 92.40 శాతం మేర ఫలితాలు సాధించారు. రాష్ట్రంలో మిగిలిన ప్రభుత్వ జూనియర్, ఇతర రెసిడెన్షియల్ కళాశాలల కంటే ఎంజేపీ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో ముందంజలో నిలిచారు. రాష్ట్ర ఫలితాల కంటే ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను ఒకేసారి విడుదల చేసిన చేసిన ఫలితాల్లో ఎంజేపీ బీసీ కళాశాలలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ రిజల్ట్స్ సాధించాయి. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 18 ఎంజేపీ కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 1,608 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 1,578 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది మాత్రమే ఫెయిలయ్యారు. ఇంటర్ సెకండియర్ లో ఉత్తీర్ణత శాతం 98 శాతంగా నమోదయ్యింది.



సెకండ్ ఇయర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను బి. దివాకర్ అనే విద్యార్థి 984 మార్కులు, బైపీసీలో కె.కవితాభాయి 982 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర పరీక్షలకు 1,925 మంది హాజరుకాగా, వారిలో 1,779 మంది ఉత్తీర్ణులయ్యారు. 146 మంది ఫెయిల్ కాగా, మొదటి సంవత్సర పరీక్షల్లో 92.40 శాతం మేర ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ ఎం.మనోజ్ కు 463 మార్కులు రాగా, బైపీసీలో 440 మార్కులకు జి.మేఘన, జి.దస్తగిరి, సీహెచ్ రాణి 435 మార్కులు సాధించారు. 2 కళాశాలల్లో 100 శాతం రిజల్ట్‌ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి రెండు ఎంజేపీ బీసీ జూనియర్ కళాశాలు వంద శాతం ఫలితాలు రాబట్టాయి.

# చింతూరు మన్యంలో పట్టుకు ప్రాణంపోస్తున్న ఐటిడిఎ

## పైడిగూడెం కేంద్రంగా పట్టుచీరల తయారీకి శ్రీకారం

## వన్ ధన్ యోజన ద్వారా గిరిజనులకు లబ్ధి

## యంయఫ్‌పిల ద్వారా జీవనోపాధి కల్పనే లక్ష్యం

**(యస్.కె.యం.జాని చింతూరు ఎయస్ఆర్ జిల్లా )**

**చింతూరు ఎప్రిల్ 12 ప్రభాతవార్త** చింతూరు మన్యంలోని ఆదివాసిల ద్వారా పట్టు చీరల తయారి, ఉత్పత్తికి చింతూరు ఐటిడిఎ శ్రీకారం చుడుతుంది. పైడిగూడెం కేంద్రంగా యూనిట్‌ను నెలకొల్పి పట్టుకు ప్రాణం పోస్తుంది. తద్వారా గిరిజన గ్రామాల్లో పట్టుగూళ్ళ పెంపకం చేపట్టె రైతులకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు ఇక్కడ పండించిన పట్టు కాయల ద్వారా, ఇక్కడే దారాన్ని తీసి ఇక్కడే పట్టు ఉత్పత్తుల తయారికి ఐటిడిఎ శ్రీకారం చుడుతుంది. చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్ పైడిగూడెం ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టిసారించి శనివారం ట్రైల్‌రన్‌కు శ్రీకారం చుట్టారు. పైడిగూడెం తాస్సార్ సిల్క్ సమీప భవిష్యత్తులో వేలమది యువతి, యువకులకు జీవినోపాధి కల్పింటచంతో పాటు వారి కాళ్ళపై వారు నిలబడేలా చేసి ఆర్ధికంగా వారిని అభివృద్ధి చేయాలన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కలను సాకారం చేయనుంది. చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు, కూనవరం,, వి.ఆర్.పురం మండలాల్లో అన్ని గిరిజన గ్రామాలు దట్టమైన అడవులను ఆనుకోని ఉన్నాయి. ఎపిలో సెరికల్చర్‌లో భాగంగా అడవుల్లోని పట్టు పురుగుల పెంపకానికి చింతూరు ఏజెన్సీ అనువైనదిగా ఇప్పటికే ఎపి ప్రభుత్వం గుర్తించింది. మద్దిచెట్ల మీద పట్టుపురుగులను పెంచి పట్టుకాయాలను తయారు చేయటానికి చింతూరు ఐటిడిఎ పరిధిలోని చింతూరు ,కూనవరం, వి.ఆర్.పురం మండలాలు అనువైనవిగా ఉన్నాయి. దాంతో ఈ మూడు మండలాల్లోని దాదాపు 32 గ్రామాల్లో పట్టుపురుగుల పెంపకంపై దృష్టిసారించి సుమారు 1600 మంది గిరిజన రైతులు పైసా పెట్టుబడి లేకుండా ఒక్కో సీజన్‌లో ఒక్కో రైతు సుమారు రూ॥30వేల నుంచి రూ॥80వేల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తున్నాడు. ఇప్పటికే దాదాపు 10 గ్రామాల్లో ఐటిడిఎ ద్వారా పట్టుదారాన్ని తీసే యంత్రాలను అందజే యటంతో పాటు పట్టుదారాన్ని తీసే విధానంపై అనేక మందికి శిక్షణ ఇవ్వటంతో ఈ ప్రాంతంలో ఇప్పటికే పట్టుగూళ్ళు(కాయలతో)తో పట్టు దారాన్ని తయారు చేస్తున్నారు. దీని కోసం సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా ప్రతి ఏడాది జూన్ నుంచి డిశంబర్ వరకు మూడు సీజ న్‌లు కావటంతో 1600 మంది రైతులకు ఒక్కో రైతుకు 100 గుడ్ల చోప్పున అందజేస్తు న్నారు. వీటి ధర ఒక్కో రైతుకు సుమారు రూ॥1600 ఖర్చు అవుతున్నా, దానిని ప్రభుత్వమే భరించి పూర్తి ఉచితంగా ఇక్కడి రైతులకు పట్టు గుడ్లను అందజేస్తున్నారు. ఈ గుడ్ల ద్వారా ఒక్కో గుడ్డు నుండి సుమారు 150 నుండి 180 వరకు పట్టు పురుగులు జన్మి స్తాయి. వీటిని పుట్టినప్పుడు కాస్త జాగ్రత్త వహించి వాటిని మద్ది చెట్లపై వదులుతారు. అవి మద్ది ఆకులను తిని అదే చెట్లకు కాయల రూపంలో గూళ్ళ కట్టుకుంటాయి. వీటిని గిరిజన రైతులు సేకరించి చింతూరు కేంద్రంగా ఉన్న సెరికల్చర్ యూనిట్‌కు తరలిస్తారు. ఇక్కడ ఉన్న యూనిట్‌లో హాట్ చాంబర్‌లో వేడిచేసి గ్రేడింగ్ చేసి రైతుల వారిగా కాయల నాణ్యతను బట్టి పేర్లు నమోదు చేస్తారు. ఇలా వచ్చిన కాయలను ఆరబోసి, లెక్కించి బ్యాగుల్లో నింపి ఆక్షన్ ద్వారా అమ్మకాలు జరుపుతన్నారు. ఇది ఇప్పటివరకు జరుగుతున్న ప్రక్రియ. సుమారు ఒక్కో కాయకు రూ॥4రూపాయల వరకు ధర పలుకుతుంది. ఇలా గిరిజన రైతులు రూపాయి పెట్టుబడి లేకుండా శారీరక శ్రమే పెట్టుబడిగా ఇక్కడ పట్టుగూళ్ళ ఉత్పత్తికి ఐటిడిఎ శ్రీకారం చుట్టింది. ఇది ఒక భాగం అయితె ఇక్కడ ఉత్పత్తి అవుతున్న పట్టుగూళ్ళ నుండి ఇక్కడే దారం తీసి ఇక్కడే పట్టు వస్త్రాల తయారికి శ్రీకారం చుట్టి పైడిగూడెం కేంద్రంగా యూనిట్‌ను నెలకొల్పింది చింతూరు ఐటిడిఎ. ఈ యూనిట్ ద్వారా వస్త్రాల తయారికి అవసరమైన 15 యంత్రాలను కొనుగోలు చేసి ఇప్పటికే బిగించారు. ఛత్తీస్‌ఘడ్ లోని బిలాస్‌పూర్‌కు చెందిన అస్థిత్వ మహిళా సమితి వారితో చింతూరు ఐటిడిఎ యంవోయును చేసుకుంది. సుమారు 11 మంది సభ్యులతో కూడి ఈ బృదం నాలుగు మండలాలకు చెందిన 50 మంది గిరిజన యువతి, యువకులకు పట్టు వస్త్రాల తయారిపై శిక్షణా కార్యక్రమాన్ని ఆరునెలల పాటు నిర్వహించనుంది. వస్త్రాలు తయారి, మార్కెట్ చేయటం వంటి అంశాలపై వారికి శిక్షణ ఇచ్చి ఆర్ధికంగా వారి కాళ్ళపై వాళ్ళే నిలబడేలా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే విడివికె(వన్ ధన్ వికాస్ కేంద్ర) కార్యక్రమం ద్వారా యంయఫ్‌పి(మైనర్ ఫారెస్టు ప్రొడక్ట్) తో వన్ ధన్ యోజన కార్యక్రమము ద్వారా ఆయా గ్రామాల్లో ఉండే గిరిజనులకు జీవనోపాది కల్పించి వారిని వ్యాపార సాంరాజ్యంలో మెళకువలు నేర్పి వారిని వ్యాపారులుగా తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేస్తున్నాయి .దీనికోసం గిరిజన మంత్రిత్వశాఖ ద్వారా అటవి సంరక్షణతో పాటు యంయఫ్‌పిల ద్వారా ఆదాయాన్ని అర్జించటమే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గిరిజనుల అభ్యున్నతికి కృషిచేయటమే దీని లక్ష్యం. ఇక్కడి గిరిజన రైతులు వ్యవసాయంతో పాటు పట్టుపురుగుల పెంకం ద్వారా పట్టుగూళ్ళను తయారుచేసి చింతూరు కేంద్రంగా ఉన్న సెరికల్చర్ యూనిట్ ద్వారా అమ్మకాలు జరిపి లాభాలు అర్జిస్తున్నారు. పట్టుగూళ్ళ పెంపకానికి అనువైన అవకాశం ఉన్న ఈ ప్రాంతంలో పండించిన పట్టుగూళ్ళ, ఎక్కడికో తరలిపోయి దారాన్ని తీసి పట్టు వస్త్రాలుగా మారుతున్నాయి. ఇక్కడ పండించిన పట్టు గూళ్ళ ద్వారా ఇక్కడే దారాన్ని తీసి ఇక్కడే పట్టు వస్త్రాలను తయారుచేయనున్నారు.



మద్ది చెట్లపై పట్టుగూళ్ళను పరిశీలిస్తున్న చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భరత్

# ముగిసిన భారత్ పోరు

## బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో ధ్రువ్-తనీషా జోడీ పరాజయం




**న్యూఢిల్లీ:** ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత్ పోరాటం ముగిసింది. మిక్స్డ్ డబుల్స్ విభాగంలో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట పరాజయం పాలవడంతో భారత్ ప్రయాణానికి తెరపడింది. దీంతో భారత టైటిల్ ఆశలు మోస్తున్న ఈ మిక్స్‌డ్ డబుల్స్ ద్వయం పోరాటం క్వార్టర్స్‌లోనే పతకం లేకుండానే భారత షట్లర్లు ఇంటిదారిపట్టారు. చైనాలో జరిగిన క్వార్టర్స్ పోరులో కపిల క్రాస్టో జోడీ 20-22, 13-21తో ఐదో సీడ్, హాంకాంగ్‌కు చెందిన టాంగ్ చున్ మన్-సె యింగ్ సుయెట్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది. తొలి గేమ్‌లో పోరాడి ఓడిన భారత జంట, రెండో గేమ్‌లో చేతులెత్తేసి ప్రత్యర్థులకు పోటీ కూడా ఇవ్వలేక మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఇక పీవీ సింధు, లక్ష్య సేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ వంటి స్టార్ ప్లేయర్లు ఓటమి పాలై ఇప్పటికే ఇంటిదారిపట్టారు. ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్ తరపున 2023లో చివరిసారిగా రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి మెన్స్ డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది. కాగా, ఈ టోర్నీ చరిత్రలో భారత్ రెండు స్వర్ణాలు సహా 16 కాంస్య పతకాలతో మొత్తం 18 మెడల్స్ సాధించింది.

# దుమ్మురేపిన అల్కరాజ్

## మాంటే కార్లో మాస్టర్స్ సెమీస్ బెర్తు ఖరారు

**న్యూఢిల్లీ:** మాంటే కార్లో మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లో కార్లోస్ అల్కరాజ్ దుమ్మురేపుతున్నాడు. టాప్ గేర్‌లో ఆడుతున్న ఈ యువకెరటం అలవోకగా పురుషుల సింగిల్స్ సెమీస్ ఫైనల్లో అడుగుపెట్టాడు. మొనాకో వేదికగా క్లే కోర్టులో జరిగిన క్వార్టర్స్‌లో అల్కరాజ్ ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ ఫిల్స్‌ను చిత్తుగా ఓడించాడు. తొలి సెట్ కోల్పోయినా ఆ తర్వాత పుంజుకొన్న ఈ టాప్ సీడ్ ప్లేయర్ 46, 75, 63తో ప్రత్యర్థిని మట్టికరిపించాడు. ఆరంభంలో వెనకబడినా.. ఆత్మవిశ్వాంసతో ఆడి మ్యాచ్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉందని చెప్పాడీ స్పెయిన్ కుర్రాడు. సెమీస్‌లో తమ దేశానికే చెందిన అతడు అలెజండ్రో దేవిడొవిచ్‌తో తలపడనున్నాడు. 'నేను ఆత్మవిశ్వాసంతో ఉండాలని అనుకున్నా. ప్రత్యర్థి దూకుడుగా ఆడుతుండగా నా వంతు కోసం వేచి చూశాను. ఫిల్స్ కొన్ని తప్పిదాలు చేయడం నాకు కలిసొచ్చింది. వాటిని నేను వీలైనన్ని పాయింట్లుగా మలచుకోవాలనున్నాను. సెకండ్ సెట్‌లో బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నా. మూడో సెట్‌లోనూన అదే జోరు కొనసాగించి సెమీస్ బెర్తు ఖాయం చేసుకున్నాను' అని మ్యాచ్ అనంతరం కార్లోస్ తెలిపాడు.




### మహిళల వన్డే వరల్డ్‌కప్ క్వాలిఫయింగ్‌లో..

# అదరగొట్టిన వెస్టిండీస్

## ఐర్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నీలో వెస్టిండీస్ తొలి విజయం నమోదు చేసింది. లాహోర్‌లో జరిగిన ఈ పోరులో విండీస్ 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తు చేసింది. మొదటి మ్యాచ్‌లో స్కాట్లాండ్ చేతిలో ఓడిన వెస్టిండీస్ రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై గెలుపు సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 33 ఓవర్లకు కుదించగా, మొదట బ్యాటింగ్ చేసిన కరిబియన్ జట్టు 6 వికెట్లు నష్టానికి 181 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ హేలీ మాథ్యూస్ 18 బంతుల్లో 23 పరుగులు, 5 ఫోర్లు చేసి జట్టుకు మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, చినెల్లి హెన్రీ 36 బంతుల్లో 46 పరుగులు, 2 ఫోర్లు ఒక సిక్స్, స్టెఫానీ టేలర్ 56 బంతుల్లో 46 పరుగులు, 5 ఫోర్లు, జైదా జేమ్స్ 36 పరుగులతో రాణించారు. ఐర్లాండ్ బౌలర్లట జేన్ మాగుర్ 3 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 32.2 ఓవర్లలో 175 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ అమీ హంటర్ 46బంతుల్లో 48 పరుగులు, 8 ఫోర్లుతో ధాటిగా ఆడగా, మిగిలిన వాళ్లు పెద్దగా రన్స్ చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో వీరోచిత శతకంతో పాటు, బౌలింగ్‌లో 4 వికెట్లుతో విజృంభించినా జట్టును గెలిపించుకోలేకపోయిన హేలీ మాథ్యూస్, తాజా పోరులోనూ 4 వికెట్లతో సత్తా చాటింది. ఇతర విండీస్ బౌలర్లలో ఆలియా, కరిష్మా చెరో 2 వికెట్లు తీశారు. తదుపరి మ్యాచ్‌లో వెస్టిండీస్ ఈ నెల 14న ఆతిథ్య పాకిస్థాన్‌తో పోటీ తలపడనుంది.



### ప్రపంచకప్ ఆర్చరీలో..

### జ్యోతి-రిషబ్ జోడీ

# ఫైనల్‌కు..

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్1లో భారత ఆర్చర్లు సత్తా చాటుతున్నారు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన మహిళల కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో వెన్నం జ్యోతి సురేఖ, రిషభ్ యాదవ్ జోడీ 159-155తో ఎల్లిసన్, జెవ్స్నిక్ (స్లోవేనియా)ను ఓడించి ఫైనల్ చేరింది. తొలి రౌండ్‌లో స్పెయిన్‌ను క్వార్టర్స్‌లో డెన్మార్క్‌ను చిత్తుచేసి ఫైనల్ చేరిన భారత జట్టు, టైటిల్ పోరులో చైనీస్ తైపీతో తలపడనుంది. కానీ రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ క్వార్టర్స్‌లో అన్షిక ధీరజ్ ద్వయం 26తో ఎలియాపాబ్లో (స్పెయిన్) చేతిలో ఓడింది. ఇక పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో బొమ్మదేవర ధీరజ్‌తో కూడిన భారత్ జట్టు స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది. పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్ సెమీ ఫైనల్లో ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, అతాను దాస్‌లతో కూడిన భారత్ జట్టు 6-2 (54-54, 55-54,56-56, 56-53) సెట్ పాయింట్ల తేడాతే పాబ్లో అచా, ఆండ్రెస్ టెమినో, జేవియర్ మెరీడాలతో కూడిన స్పెయిన్ జట్టును ఓడించింది. ఈ నెల 13న జరిగే ఫైనల్లో చైనా జట్టుతో భారత్ తలపడనుంది.

### టీమిండియాలో ప్లేస్ కోసం..

# అన్‌క్యాప్డ్ ప్లేయర్ల బిగ్‌ఫైట్




## ఖర్చీఫ్ వేసిన ఐదుగురు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025 ప్రస్తుతం ఉత్కంఠగా సాగుతోంది. ఇప్పటి వరకు 27 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. కొన్ని జట్లు ప్లే ఆఫ్స్ కోసం తమ సత్తా చాటుతున్నాయి. మరికొన్ని జట్లు చెత్త ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో చివర్లో నిలిచాయి. ఈ ఐపీఎల్‌లో కొంతమంది యువ ఆటగాళ్లు అద్భుతమైన ఆటతో సత్తా చాటుతున్నారు. మరోపక్క ఈ ఐపీఎల్ తర్వాత, టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. అదే సమయంలో, సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీ20 టీం ఇండియా దృష్టి 2026లో జరగనున్న టీ20 ప్రపంచ కప్‌పై ఉండనుంది. దీని కోసం సెలెక్టర్లు చాలా మంది ఆటగాళ్లకు అవకాశం ఇచ్చే అవకాశం ఉంది. దీంతో ప్రస్తుత ఐపీఎల్‌లో ఆడుతున్న పలువురు ప్లేయర్లు భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చేందుకు పోటీపడుతున్నారు. ఈ లిస్టులో టాప్ 5 ప్లేయర్ల మధ్య పోటీ నెలకొంది. ఈ జాబితాలో కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడే ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా పేరు కూడా ఉంది. వైభవ్ ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో ఆరు వికెట్లు పడగొట్టగా, గత సీజన్‌లో అతను 10 మ్యాచ్‌ల్లో 11 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో అరోరా పేరు కూడా ముందుంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడే విప్రజ్ నిగమ్ తన బౌలింగ్, బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. తన ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లోనే విప్రజ్ లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 39 పరుగుల ఇన్నింగ్స్‌తో విజయం సాధించాడు. ఒక వికెట్ కూడా తీసుకున్నాడు.

ఆ తర్వాత మూడవ మ్యాచ్‌లో కూడా అతను రెండు వికెట్లు పడగొట్టాడు. లెగ్ బ్రేక్ బౌలర్ మాత్రమే కాదండోయ్. తుఫాన్ బ్యాటింగ్ చేసే సత్తా విప్రరాజ్‌కు ఉంది. దీంతో భవిష్యత్తులో టీం ఇండియాలో కూడా స్థానం సంపాదించుకోవడంపై దృష్టిసారించాడు. ఇక ముంబై ఇండియన్స్ తరపున తన ఐపీఎల్ అరంగేట్ర మ్యాచ్‌లో ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్ నాలుగు వికెట్లు పడగొట్టి అద్భుతాలు చేశాడు.

అశ్విని ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో ఐదు వికెట్లు పడగొట్టాడు. అతను కూడా ఈ సీజన్‌లో సందడి చేయడం ద్వారా టీమ్ ఇండియాలో తనదైన ముద్ర వేయగలడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు నుంచి ఆడుతున్న మిస్టరీ స్పిన్నర్ దిగ్వేష్ రాఠి తన బౌలింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. దిగ్వి ఐదు మ్యాచ్‌ల్లో ఏడు వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కూడా ఎనిమిది కంటే తక్కువగా ఉంది. ఇక టీమ్ ఇండియాలో చోటు సంపాదించడానికి, పంజాబ్ కింగ్స్ తరపున ఆడే తుఫాను ఓపెనర్ ప్రియాంష్ ఆర్య పేరు కూడా చర్చలోకి వచ్చింది. చెన్నైపై ప్రియాంష్ 39 బంతుల్లో సెంచరీ సాధించాడు. 42 బంతుల్లో ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో 103 పరుగులు చేశాడు. దీనివల్ల ఈ ఆటగాడిని భవిష్యత్తులో టీం ఇండియాలో ప్లేస్ కోసం పోటీపడుతున్నాడు.

# వాణిజ్యం

# భారీగా పెరిగిన ఇళ్ల సేల్స్

**ముంబై, ఏప్రిల్ 12:** గతంలో ఇల్లు కొనాలంటే బడ్జెట్‌ను ప్రధానంగా పరిగణలోకి తీసుకునే వారు. కానీ ఇప్పుడు ఎంత ఖరీదైన ఇళ్లయితే అంత గొప్ప. కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగానే డెవలపర్లు కూడా ప్రీమియం, అల్ట్రా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నారు. ఏటేటా అందుబాటు గృహాల విక్రయాలు తగ్గుతే, అల్ట్రా లగ్జరీ ఇళ్ల అమ్మకాలు పెరుగుతుండడమే ఇందుకు ఉదాహరణ. ఏటేటా రూ.50 లక్షలలోపు ధర ఉండే అఫర్డబుల్ గృహాల విక్రయాలు తగ్గుతున్నాయి. వీటి స్థానంలో రూ.50 కోట్ల కంటే ఎక్కువ ధర ఉండే అల్ట్రా లగ్జరీ యూనిట్ల అమ్మకాలు శరవేగంగా పెరుగుతున్నాయి. 2025 జనవరి-మార్చి తొలి త్రైమాసికంలో అమ్ముడైన ఇళ్లలో అందుబాటు గృహాలు 21,010గా ఉన్నాయి కానీ, గతేడాది తొలి త్రైమాసికంతో పోలిస్తే ఈ విభాగంలో సేల్స్ 9శాతం మేర తగ్గాయి. అదే 2025 మొదటి త్రైమాసికంలో 169 అల్ట్రా లగ్జరీ యూనిట్లు అమ్ముడుపోగా, గతేడాది గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే ఏకంగా 483 శాతం వృద్ధి నమోదైంది. అలాగే రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర ఉండే ఇళ్లు 26,832 సేల్ కాగా, 2024 తొలి త్రైమాసికంతో పోలిస్తే 6శాతం తక్కువ. ఇక రూ.కోటి నుంచి రూ.2 కోట్ల ధర ఉండే యూనిట్లు 2శాతం వృద్ధిరేటుతో 22,230 అమ్ముడు పోయాయి. రూ.2-5 కోట్ల ధర ఉండే ఇళ్లు 28శాతం వృద్ధితో 13,735 సేల్ అయ్యాయి. అలాగే రూ.5-10 కోట్లు ధర ఉండే గృహాలు 82శాతం పెరుగుదలతో 3,448 సేల్ అయ్యాయి.



రూ.10-20 కోట్లు ఖరీదు చేసే యూనిట్లు 114 శాతం వృద్ధి రేటుతో 658 అమ్ముడయ్యాయి. అలాగే రూ.20-50 కోట్ల ధర ఉండే ప్రీమియం ఇళ్లు 124 శాతం వృద్ధితో 92 యూనిట్లు అమ్ముడు పోయాయి.

# 'జిఎం' నుంచి 200 మందికి ఉద్వాసన

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** ఈ సంవత్సరంలో కూడా ఉద్యోగులను బయటకు పంపడం సర్వ సాధారణం అయిపోయింది. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలు కూడా లెక్కలకు మించిన ఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు ఈ జాబితాలోకి అమెరికన్ ఆటోమొబైల్ కంపెనీ జనరల్ మోటార్స్ (జిఎం) చేరింది. జనరల్ మోటార్స్ కంపెనీ ఆల్ ఎలక్ట్రిక్ ఫ్యాక్టరీ జీరో ప్లాంట్ నుంచి 200 మంది ఉద్యోగులను తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే వీరిని మళ్లీ ఎప్పుడు ఉద్యోగాల్లోకి తీసుకుంటారు అనే విషయాన్ని సంస్థ వెల్లడించలేదు. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తి సర్దుబాటులో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఉద్యోగుల తొలగింపుకు, టారిఫ్‌ల ప్రభావం కాదని సంస్థ స్పష్టం చేసింది. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, ఫ్యాక్టరీ జీరోలో దాదాపు 4,500 మంది ఉద్యోగులు ఉన్నాయి. ఈ యూనిట్‌లో సంస్థ హై ప్రొఫైల్ ఎలక్ట్రిక్ వాహనాల మోడళ్లను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో చేవ్రొలెట్ సిల్వరాడో, జిఎంసి సియెర్రా ఎలక్ట్రిక్ వాహనాలు, హమ్మర్ ఎలక్ట్రిక్ వాహనాలు పికప్ వంటి వాటితో పాటురాబోయేకాడిలాక్ ఎస్కలేడ్ఐక్యూ ఉన్నాయి.




# బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ కన్నుమూత

**ముంబై, ఏప్రిల్ 12:** బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ మాధుర్ బజాజ్ (73)మృతి చెందారు. వృద్ధాప్య కారణాల వల్ల అస్వస్థతతో ఇటీవల దక్షిణ ముంబైలో ఉన్న బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేరారు. చికిత్స పొందుతుండగానే శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కారణంగా గతేడాది జనవరిలో బజాజ్ ఆటో వైస్ చైర్మన్ పదవికి మాధుర్ రాజీనామా చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు జమ్నాలాల్ బజాజ్ మనవడు మాధుర్ బజాజ్. విదేశాల్లోనవిద్యనభ్యసిం చిన ఆయన గ్రూప్‌లోని పలు కంపెనీలకు డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్‌తో పాటు సిఐఐ, ఇతర పారిశ్రామిక సంస్థలకు అధ్యక్షుడిగా పనిచేశారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తంచేశారు. సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంతో పాటు భారత వృద్ధిలో భాగస్వామ్యం అయ్యారంటూ బజాజ్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ స్నేహితుడు కన్నుమూశారని విచారం వ్యక్తం చేస్తూ భారత్ ఫోర్జ్ సిఎండి బాబా కళ్యాణి సంతాపం తెలిపారు. కాన్ఫెడ రేషన్ ఆఫన ఇండియన్ ఇండస్ట్రీ చైర్మన్‌గా, చాంబర్ ఆఫ్ మరాఠ్వాడా ఇండస్ట్రీస్ అండ్ అగ్రికల్చర్ అధ్యక్షుడిగా, సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్‌నసతో భాగస్వామిగా ఆయన ఎంతో సేవలందించారని బాబా కళ్యాణి తెలిపారు.



# ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్ల ఆదాయాలు భేష్

**ముంబై, ఏప్రిల్ 12:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానాశ్రయాల ఆపరేటర్ల ఆదాయాలు 18-20 శాతం మేర వృద్ధి చెందనున్నాయి. ప్యాసింజర్ల ట్రాఫిక్ పెరుగుతుండడం, టారిఫ్‌ల పెంపుతో పాటు ఏరోనాటికల్‌యేతర ఆదాయాలు మెరుగుపడుతుండడం తదితర అంశాలు ఇందుకు దోహదపడనున్నాయి. రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీనిప్రకారం, గత ఆర్థిక సంవత్సరం నమోదైన 10శాతం వృద్ధిని బట్టి చూస్తే, ఈ ఆర్థిక సంవత్సరంలో ప్యాసింజర్ల ట్రాఫిక్ సుమారు 7-9 శాతం పెరిగి 44కోట్లకు చేరనుంది. గత ఆర్థిక సంవత్సరం ఈ సంఖ్య 41.2-41.5 కోట్ల స్థాయిలో నమోదైంది. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) నిర్వహణలో ఉన్నవి, అలాగే పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) మోడల్ కింద నిర్వహించే ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు సహా వివిధ విమానాశ్రయాల శాంపిల్ సెట్ ఆధారంగా ఇంద్రా ఈ నివేదికను రూపొందించింది. కొత్తగా భోగాపురం, పరందూర్, నవీ ముంబై, జేవర్ వంటి విమానాశ్రయాలు వస్తుండడంతో రాబోయే 4-5 యేళ్లలో రూ.లక్ష కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొత్త ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడడం, అంతర్జా తీయంగా టూరిజం పుంజుకోవడం లాంటి అంశాల దన్నుతో దేశీయ రూట్లలో ప్రయాణించే ప్యాసింజర్ల రద్దీని మించి ఇంటర్నేషనల్ ట్రాఫిక్ ఉంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఇదే ధోరణి కొనసాగవచ్చు. అంతర్జాతీయ ట్రాఫిక్ 7-11శాతం, దేశీయ ట్రాఫిక్ 6-8శాతం పెరగొచ్చని కూడా ఇక్రా తెలిపింది.



# ఎలక్ట్రిక్ స్కూటర్ ఏథర్‌లో సాంకేతిక లోపాలు..

**ముంబై, ఏప్రిల్ 12:** ఏథర్ ఎనర్జీ ఈవీ కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఫ్యామిలీ ఎలక్ట్రిక్ స్కూటర్ ఏథర్ రిజ్టా. ఈ స్కూటర్ విలక్షణమైన డిజైన్ పట్టణ వినియోగదారులను ఆకర్షించడంతో అమ్మకాల్లో సంచలనం సృష్టించింది. అయితే ఈ స్కూటర్‌ను వాడిన వినియోగదారులు పనితీరు, నిర్మాణ నాణ్యతకు సంబంధించిన అనేక లోపాలను వెల్లడిస్తున్నారు. ఈ స్కూటర్ నిజంగా బ్రాండ్ నిర్దేశించిన అంచనాలను అందుకుంటుందా? అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ స్కూటర్ 2.9 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ఓసారి ఛార్జీ చేస్తే దాదాపు 90కి.మీ మైలేజ్ అందిస్తుందని ఏథర్ చెబుతున్నప్పటికీ చాలా మంది వినియోగదారులు రోజువారీ వినియోగంలో 60కి.మీ.లు మాత్రమే పొందుతున్నట్లు నివేదిస్తున్నారు. అలాగే ఈ స్కూటర్‌లో ప్రధాన సమస్య బెల్ట్ డ్రైవ్ శబ్దం. దాదాపు నిశ్శబ్దంగా పనిచేసే ఇతర ఎలక్ట్రిక్ స్కూటర్ల మాదిరిగా కాకుండా రిజ్టాకు సంబంధించిన బెల్ట్ డ్రివెన్ మెకానిజం ముఖ్యంగా అధిక వేగంతో గుర్తించదగిన హమ్‌ను విడుదల చేస్తుంది. అలాగే ఏథర్ రిజ్టా స్కూటర్ రైడ్ కంఫర్ట్, సస్పెన్షన్‌విమర్శలను కూడా ఎదుర్కొంటుంది. రిజ్టా సాఫీగా ఉన్న రోడ్లపై తగినంతగా పని చేస్తుండగా, గుంతలు, స్పీడ్ బ్రేకర్ల సస్పెన్షన్ ఇబ్బంది పడుతుందని రైడర్లు చెబుతున్నారు. డిజైన్ పరంగా ఈ స్కూటర్ హెడ్‌లైట్ పొజిషనింగ్‌పై ప్రతికూల అభిప్రాయాన్ని తెలుపుతున్నారు. హెడ్‌ల్యాంప్ హ్యాండిల్‌బార్‌పై కాకుండా బాడీపై అమర్చబడినందున రాత్రి సమయంలో మలుపుల సమయంలో రైడర్లకు అసౌకర్యంగా ఉంటుందని పేర్కొంటున్నారు. అదనపు ఫిర్యాదుల కోసం హ్యాండిల్ బార్ దృఢత్వం, ఎర్గోనామిక్స్ ఉన్నాయి. కొంతమంది వినియోగదారులు పొడిగించిన రైడ్‌ల సమయంలో భుజం అసౌకర్యాన్ని నివేదిస్తున్నారు. కొంతమంది రైడర్లు డాష్‌బోర్డ్ స్క్రీన్ ఫ్రీజింగ్ లేదా రైడ్ మధ్యలో పునఃప్రారంభించడం వంటి సాఫ్ట్‌వేర్ లోపాలను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు ఉన్నప్పటికీ ఏథర్ రిజ్టాను స్మార్ట్ ఫీచర్లు, విశాలమైన సీటింగ్‌తో నిండిన కుటుంబస్నేహపూర్వక 'ఇవి'గా మార్కెట్ చేస్తూనే ఉంది. అయితే ఈ నివేదికలు సత్వర అప్‌డేట్‌లు ఇస్తే అమ్మకాల్లో రికార్డు సృష్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు.



# యుపిఐ సేవల్లో అంతరాయం

**ముంబై, ఏప్రిల్ 12:** డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐలో మరోసారి అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా ఈ సేవలకు ఆటంకం ఏర్పడింది. ఎవరికైనా చెల్లింపులు చేస్తుంటే జరగడం లేదంటూ సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది పోస్టులు పెడుతున్నారు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి దాదాపు వెయ్యి మందికి పైగా యూపీఐ సేవల్లో అంతరాయం గురించి ఫిర్యాదు చేశారు. శనివారం ఒక్కరోజే కాదు.. యూపీఐ సేవల్లో ఇటీవల తరచూ ఈ అవాంతరం ఎదురవుతోంది. దీనికి కారణమేంటన్నది తెలియరాలేదు. మార్చి 26న ఇదే పరిస్థితి నెలకొనగా, సాంకేతిక కారణంతో ఈ పరిస్థితి తలెత్తిందని ఎన్‌పీసీఐ అప్పట్లో వివరణ ఇచ్చింది. ఏప్రిల్ 2న కూడా యూపీఐ చెల్లింపులు కొంతసేపు నిలిచిపోయాయి. రోజుల వ్యవధిలో తాజాగా మరోసారి ఈ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సేవల్లో ఆటంకం ఏర్పడింది. దీనిపై ఎన్‌పీసీఐ అధికారికంగా స్పందించలేదు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.